www.andhrajyothy.com srikakulam

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



16 శ్రీకాకుళం

బుధవారం 23 ఆగస్టు 2017



నేడే.. బుజ్జాయిల చేతుల్లో బొజ్జ గణపయ్య

- 'ఆంధ్రజ్యోతి లిటిల్స్', ఎస్ఆర్ షాపింగ్‌మాల్ సంయుక్తంగా నిర్వహణ

(శ్రీకాకుళం, ఆంధ్రజ్యోతి)

వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని.. పర్యావరణానికి ప్రాధాన్యమిస్తూ, చిన్నారులను ప్రోత్సహించేందుకు.. 'ఆంధ్రజ్యోతి లిటిల్స్, ఎస్ఆర్ షాపింగ్‌మాల్' సంయుక్తంగా సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయి. శ్రీకాకుళంలోని వైఎస్సార్ కల్యాణ మండపం వేదికగా నేడు ఉదయం 9.30 నుంచి 11.30 గంటల వరకు 'బుజ్జాయిల చేతుల్లో బొజ్జగణపయ్య' కార్యక్రమాన్ని నిర్వహించనున్నాయి. 6 నుంచి పదోతరగతి చదువుతున్న విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని.. మట్టి వినాయక ప్రతిమలను తయారు చేయవచ్చు. బహుమతులు అందుకోవచ్చు. చిన్నారులు తమతోపాటు పాత వాటర్ బాటిల్‌ను, పాత వస్త్రాన్ని తీసుకురావాలి. ఇప్పటికే కొందరు చిన్నారులు పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. కలెక్టర్ ధనంజయరెడ్డి, డీఈవో ప్రభాకర్‌రావు ముఖ్యఅతిథులుగా హాజరుకానున్న ఈ కార్యక్రమానికి వసతి సౌకర్యాన్ని శ్రీసాయి డిగ్రీ కళాశాల చైర్మన్ కలిశెట్టి అప్పలనాయుడు సమకూరుస్తున్నారు. మరిన్ని వివరాల కోసం 99854 11066 నంబర్‌కు సంప్రదించాలి.



ఆకాశవాణి.. పాఠశాల కేంద్రం

రేడియో... నిన్నటితరానికి ఈ సమాచార సాధనంతో విడదీయలేని బంధం. వార్తలు... వినోద కార్యక్రమాలు... వ్యవసాయ సమాచారం... ఇలా అన్నిటినీ అందించే సాధనమిది. ప్రధాన పట్టణాల్లో ఎఫ్ఎమ్ రేడియోలు వచ్చాక యువతరానికీ పరిచయమైంది. కానీ కొత్త తరానికి దీని వైభవం గురించి తెలిసింది స్వల్పమే. మళ్లీ ఇప్పుడు పాఠశాలల్లో దర్శనమిస్తోంది. రేడియో పాఠాలతో చిన్నారులు మళ్లీ ఈ సమాచార సాధనంతో 'కనెక్ట్' అవుతున్నారు. - మధ్యపేజీల్లో..



భూములతో భలే బేరం



- తాళ్లవలస భూ కుంభకోణం వెనుక భారీగా అమ్యామ్యాలు
- డీఆర్వోకు రూ.15లక్షల వరకు ముట్టినట్లు ఆరోపణలు
- లావేరు తహసీల్దారు కార్యాలయ కీలక ఉద్యోగికి భారీ నజరానా
- ఎన్‌వోసీ భూటకంపై జేసీ దర్యాప్తు పూర్తి
- కలెక్టర్‌కు నివేదిక.. త్వరలో చర్యలకు సన్నద్ధం
- దరఖాస్తుదారు కొండలరావుపై విచారణ!

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, శ్రీకాకుళం)

లావేరు మండలం తాళ్లవలసలో 4.28ఎకరాల డీపట్టా భూములకు ఎన్‌వోసీ జారీచేసిన ఘటన వెనుక భారీగానే నగదు చేతులు మారింది. రూ.12కోట్ల విలువైన భూమి చేతికి వస్తుందనే ధీమాతో సదరు దరఖాస్తు దారుడు పెద్దఎత్తున - మిగతా 14లో



మృతురాలు అగదల పార్వతి (ఫైల్)

విద్యార్థిని ఆత్మ'హత్య'!

రోజూలానే ఆ విద్యార్థిని ఈ నెల 18న కళాశాలకు వెళ్లింది. ఇంతవరకూ ఇంటికి తిరిగి రాలేదు. నాలుగు రోజులుగా ఆమె కోసం తల్లిదండ్రులు వెతకని చోటు లేదు. తిరగని ప్రదేశం లేదు. తమ కుమార్తె ఏమైందో అంటూ భయాందోళన చెందుతూ.. కుటుంబసభ్యులను, బంధువులను వాకబు చేసినా.. ఆమె ఆచూకీ లభ్యం కాలేదు. చివరకు మంగళవారం ఓ మామిడితోటలో ఎత్తైన చెట్టుకు విగతజీవిగా వేలాడుతూ.. కనిపించిన ఆమె మృతదేహాన్ని చూసి తల్లిదండ్రులు హతాశులయ్యారు. తమ కుమార్తె ఆత్మహత్య చేసుకునేంత పిరికిది కాదని.. ఎవరో హత్య చేసి ఉంటారని ఆరోపిస్తున్నారు. పోలీసులు దర్యాప్తు చేపట్టి.. న్యాయం చేయాలని కోరుతున్నారు. పాతపట్నం మండలం సింగుపురం-లాబర గ్రామాల మధ్య వెలుగుచూసిన.. ఈ సంఘటన వివరాలు -3లో

దమ్మారే దమ్!



పలాసలో గంజాయి నిల్వలను పరిశీలిస్తున్న ఎస్పీ త్రివిక్రమ వర్మ

- పలాస కేంద్రంగా గంజాయి అక్రమ రవాణా
- మద్యంతో సమానంగా తరలింపు
- పట్టుబడుతున్న అక్రమార్కులు
- వెలుగు చూస్తున్న వాస్తవాలు

(పలాస)

పలాస కేంద్రంగా గంజాయి రవాణా యథేచ్ఛగా సాగుతోంది. ఇటీవల ఈ ప్రాంతంలో మద్యంతో సమానంగా భారీస్థాయిలో గంజాయి నిల్వలు పట్టుబడుతుండడం - మిగతా 14లో

గంజాయి స్మగ్లర్లపై ఉక్కుపాదం

- నలుగుర్ని అదుపులోకి తీసుకున్నాం
- ఎస్పీ త్రివిక్రమవర్మ

3లో

బీఈడీలకు క్యూసీఐ!



- ఆందోళనలో కళాశాలల యాజమాన్యాలు
- ఎన్‌సీటీఈ నిర్ణయం ఉపసంహరించుకోవాలని డిమాండ్
- ఢిల్లీకి పయనమైన ప్రతినిధులు

ఎచ్చెర్ల : అసలే అడ్మిషన్లు లేవని గోల చేస్తున్న బీఈడీ కళాశాలల యాజమాన్యాలకు క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(క్యూసీఐ) రూపంలో మరో చిక్కువచ్చి పడింది. నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ (ఎన్‌సీటీఈ - న్యూ ఢిల్లీ) బీఈడీ కళాశాలలపై ఒక్కసారిగా పిడుగు పడేసింది. వీటికి ఇక క్యూసీఐ గుర్తింపు తప్పనిసరి చేయాలని నిర్ణయించింది. దీంతో డిగ్రీ, ఇంజినీరింగ్ కళాశాలలు నాక్ గుర్తింపు పొందేందుకు పడిన పాట్లు.. ఇక బీఈడీ కళాశాలలకు తప్పేలా లేవు. ఎన్‌సీటీఈ నిర్ణయంపై సంబంధిత యాజమాన్యాల్లో వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ మేరకు కోర్టులో కేసు వేసేందుకు జిల్లా నుంచి వివిధ కళాశాలల యాజమాన్య ప్రతినిధులు ఇప్పటికే ఢిల్లీ పయనమయ్యారు.

ఆంధ్రా ఐఏఎస్‌గా పేరొందిన బీఈడీకి కష్టాలు తప్పడం లేదు. బీఈడీ కోర్సు కాలపరిమితి రెండేళ్లకు పెంచడం, దీనిని పూర్తిచేసిన అభ్యర్థులు సెకండరీ టీచర్ పోస్టులకు అర్హత లేకపోవడంతోనే దీనికి పూర్తిగా డిమాండ్ తగ్గింది. రేషనలైజేషన్ పేరిట ప్రభుత్వ పాఠశాలలు మూతపడడం, టీచర్ల నియామకం రెగ్యులర్‌గా జరగకపోవడం తదితర కారణాలతో బీఈడీ కోర్సు ఉనికిని కోల్పోతోంది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ పరిధిలో 20 బీఈడీ కళాశాలలు ఉండగా.. ఇందులో సెంట్‌మార్క్(మందస), సాయిశిరీష (వజ్రపుకొత్తూరు), మిత్ర ఉమెన్స్ బీఈడీ కళాశాలలు(శ్రీకాకుళం) ఈ ఏడాది అడ్మిషన్లకు దూరంగా ఉన్నాయి. ప్రస్తుతం జిల్లాలో ఉన్న బీఈడీ కళాశాలల్లో సుమారు 1700 సీట్ల వరకు ఉండగా, ఇటీవల నిర్వహించిన ఎడ్‌సెట్‌కు ఈ జిల్లా నుంచి 170 మంది అభ్యర్థులు మాత్రమే హాజరయ్యారు. ఈ లెక్కన ఏ మేరకు సీట్లు భర్తీ అవుతాయో ఊహించుకోవచ్చు. ఈ సమయంలో నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్... బీఈడీ కళాశాలలకు ఇకపై క్యూసీఐ గుర్తింపు తప్పనిసరి చేయాలని నిర్ణయించడాన్ని యాజమాన్యాలు తప్పుబడుతున్నాయి. ఎన్ఎస్‌టీఈ నిబంధన ప్రకారం.. క్యూసీఐ బృందం ఒక కళాశాలను సందర్శించాలంటే రూ.1.5 లక్షలు డీడీని ఎన్‌సీటీఈకి ముందుగా చెల్లించాలి. కళాశాలల పనితీరు ఆధారంగా ఏ,బీ,సీ,డీ కేటగిరీలుగా విభజిస్తారు. ఏ, బీ గ్రేడ్‌లు కళాశాలలకు వస్తే ఫరవాలేదు. సీ,డీ గ్రేడులు వచ్చిందంటే రూ.5లక్షలు జరీమానా చెల్లించాల్సి ఉంటుంది. క్యూసీఐ ఏ-గ్రేడ్ పొందాలంటే.. జాతీయస్థాయిలో విద్యాప్రమాణాలు పాటించాలని ఎన్‌సీటీఈ షరతు విధించింది. జాతీయస్థాయిలో వరుసగా 100 బీఈడీ కళాశాలలకు ర్యాంకింగ్ ఇస్తారు. సీ, డీ గ్రేడ్‌లు వస్తే.. ఆ తర్వాత సంవత్సరం రూ.1.5లక్షలు చెల్లించి క్యూసీఐకి వెళ్లాల్సిఉంటుంది. ఎన్‌సీటీఈ బృందం క్షుణ్నంగా పరిశీలించి గ్రేడింగ్ ఇస్తుంది. ఒకసారి ఏ గ్రేడ్ వచ్చిందంటే ఆ కళాశాల ఐదేళ్ల వరకు క్యూసీఐకి వెళ్లాల్సిన అవసరంలేదు. అకడమిక్, వసతులు, ప్లేస్‌మెంట్లు, జాబ్స్, శిక్షణ, ఫేకల్టీ తదితర వాటికి 100 మార్కులు కేటాయించారు. రిలీవ్ అయిన బ్యాచ్‌లో 65శాతం మందికి ఉద్యోగాలను కల్పించాల్సిన బాధ్యతను ఆయా కళాశాలల యాజమాన్యాలు చూడాల్సిన పరిస్థితి ఉంది. బీఈడీ కళాశాలలు స్థానికంగా ఉండే ఇనిస్టిట్యూషన్స్‌గా పరిగణించాలే తప్ప.. జాతీయస్థాయి సంస్థలుగా చూడటం సరికాదని కళాశాలల యాజమాన్యాలు అభిప్రాయపడుతున్నాయి. ఈ మేరకు కోర్టులో కేసు వేసేందుకు సిద్ధమవుతున్నాయి. ఎన్‌సీటీఈకి తమ మొర వినిపించేందుకు ఢిల్లీకి పయనమయ్యాయి.

ఎడ్‌సెట్ కౌన్సెలింగ్ వాయిదా

బీఈడీ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే ఎడ్‌సెట్ కౌన్సెలింగ్ వాయిదా పడుతూ వస్తోంది. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలకు సంబంధించి విశాఖపట్నంలోనే ఎడ్‌సెట్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. తొలుత ఈ నెల 19, 20 తేదీల్లో కౌన్సెలింగ్ నిర్వహిస్తామని ప్రకటించారు. ఆ తర్వాత ఈ నెల 28, 29 తేదీల్లో కౌన్సెలింగ్ ఉంటుందన్నారు. తాజాగా వచ్చే నెల 4,5 తేదీల్లో కౌన్సెలింగ్ నిర్వహిస్తారని చెబుతున్నారు. కౌన్సెలింగ్‌పై స్పష్టమైన ప్రకటన వెలువడకపోవడంతో ఇటు ఎడ్‌సెట్ రాసిన అభ్యర్థులు అటు బీఈడీ కళాశాలల యాజమాన్యాలు అసంతృప్తి వ్యక్తంచేస్తున్నాయి.

క్యూసీఐ పరిశీలన సరికాదు



బీఈడీ కళాశాలలు స్థానిక ఇనిస్టిట్యూట్‌లుగా భావించాలి. జాతీయ స్థాయి సంస్థలుగా పరిగణించి క్యూసీఐ పరిశీలన చేయాలన్న నిర్ణయం సరికాదు. ఇప్పటికే బీఈడీ కళాశాలల నిర్వహణ ఇబ్బందిగా తయారైంది. ఈ నేపథ్యంలో ఎన్‌సీటీఈ పునరాలోచన చేయాలి.

- డాక్టర్ రంగారావు, ప్రిన్సిపాల్, గురజాడ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, మునసబుపేట

క్యూసీఐ అవసరంలేదు



యూజీసీతో సహా ఎన్‌సీటీఈ, బార్ కౌన్సిల్ తదితర వాటిని రద్దు చేసి కొత్త విధానాన్ని ఏర్పాటు చేయాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉంది. ఈ నేపథ్యంలో ఎన్‌సీటీఈ క్యూసీఐని ఏర్పాటు మంచిది కాదు.

- డాక్టర్ హనుమంతు సుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ ప్రొఫెసర్, అంబేద్కర్ యూనివర్సిటీ

కదంతొక్కిన బ్యాంకు ఉద్యోగులు

- విధుల బహిష్కరణ... భారీ ర్యాలీ
- నిలిచిపోయిన కోట్లాది రూపాయల లావాదేవీలు

శ్రీకాకుళం సిటీ : తమ కోర్కెల సాధన కోసం జిల్లా వ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగులు, అధికారులు మంగళవారం సమ్మె చేశారు. విధులు బహిష్కరించి తమ నిరసనను తెలియజేశారు. జిల్లా కేంద్రంలో వివిధ బ్యాంకు ఉద్యోగ సంఘాల నాయకుల నేతృత్వంలో మహిళాడిగ్రీ కళాశాల నుంచి సూర్యమహల్ జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా యునైటెడ్ ఫోరం ఫర్ బ్యాంకింగ్ యూనియన్ కన్వీనర్ వెంకటరమణ మాట్లాడుతూ బ్యాంకింగ్ సంస్కరణల ముసుగులో జరుగుతున్న దాడి నుంచి ప్రభుత్వరంగ బ్యాంకులను కాపాడుకుందామని పిలుపునిచ్చారు. బ్యాంకు విలీన ప్రయత్నాలు, ప్రభుత్వ రంగ బ్యాంకులను ప్రైవేటీకరణను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. బ్యాంకు రుణాల ఎగవేతను క్రిమినల్ నేరాలుగా పరిగణించాలన్నారు. జీఎస్టీ పేరిట సర్వీస్‌చార్జీలు పెంచవద్దని, పెద్దనోట్ల రద్దు, ప్రభుత్వ పథకాల అమలు ఖర్చులను ప్రభుత్వం బ్యాంకులకు చెల్లించాలని కోరారు. అనంతరం స్టేట్‌బ్యాంక్ ప్రధాన కార్యాలయం వద్ద ప్లకార్డులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సమ్మెతో జిల్లా వ్యాప్తంగా శాఖలన్నీ మూతపడ్డాయి. రూ. కోట్లాది ఆర్థిక లావాదేవీలు నిలిచిపోయాయి. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఉద్యోగుల సంఘ నాయకులు ఎం.శ్రీనివాసరావు, పీవీఎస్ రామారావు, బి.శ్రీనివాసులు, పి.రాజేష్‌బాబు, వీఎస్ఆర్ సౌమ్య, ప్రసాద్, వేణుగోపాల్, చంద్రమౌళి, రాజేష్, రమేష్, శ్రీనివాసరావు, పెద్ద సంఖ్యలో బ్యాంక్ ఉద్యోగులు పాల్గొన్నారు.



సూర్యమహల్ జంక్షన్ వద్ద మానవహారం చేస్తున్న దృశ్యం



స్టేట్ బ్యాంక్ ప్రధాన కార్యాలయం వద్ద ఉద్యోగుల ధర్నా



నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న బ్యాంకు ఉద్యోగులు

ఘనంగా భారతమాత ఆలయ వార్షికోత్సవం

- దేశభక్తిని చాటుకుంటున్న మత్స్యకారులు

సిహెచ్‌కపాసుకుద్ధి (కవిటిరూరల్): మండలం సీహెచ్ కాపాసుకుద్ధిలో దేశంలోనే ఎక్కడా లేనివిధంగా భారతమాత ఆలయం నిర్మించి నిత్యం పూజలు చేస్తున్నారు. ఏటా వార్షికోత్సవం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే మంగళవారం భారతమాత ఆలయ 12వ వార్షికోత్సవాన్ని భారతమాత యువజన సంఘం ఆధ్వర్యంలలో ఘనంగా నిర్వహించారు. అర్చకులు నిరంజన్ రౌళ్లో నేతృత్వంలో ప్రత్యేక పూజలు చేవారు. సామూహిక కుంకుమ పూజలో 108 మంది దంపతులు పాల్గొన్నారు. అనంతరం పూజా సామగ్రిని ఊరేగింపుగా తీసుకెళ్లి సముద్రంలో కలిపారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత నలభై ఏళ్లుగా భారతమాతను గ్రామదేవతగా ఆరాధిస్తున్నామన్నారు. నిత్యం పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వేటకైనా, ఇతర పనులపై బయటకు వెళ్లినా దేవతను దర్శించుకుంటే పనులు విజయవంతం అవుతాయని వారు చెబుతున్నారు.



భారతమాతకు పూజలు చేస్తున్న దృశ్యం



కుంకుమ పూజల అనంతరం పూజ సామగ్రితో ఊరేగింపుగా వెళ్తున్న దృశ్యం



విద్యార్థిని ఆత్మ'హత్య'?

● నాలుగు రోజుల కిందట అదృశ్యం ● తమ కుమార్తెది హత్యేనంటున్న తల్లిదండ్రులు

పాతపట్నం: నాలుగు రోజుల కిందట అదృశ్యమైన విద్యార్థిని శవమై కనిపించింది. ఈ సంఘటన మండలంలో సంచలనం సృష్టించింది. వివరాల్లోకి వెళ్తే... మండలంలోని లాబర గ్రామం ఎస్టీ కాలనీకి చెందిన అగదాల పార్వతి (18) కళాశాలకు వెళ్లి వస్తానని చెప్పి బయలుదేరి ఆ తరువాత తిరిగి ఇంటికి చేరుకోలేదు. కాగా ముందురోజే తమ చిన్నాన్న ఇంటికి సోంపేట వెళ్తానని చెప్పడంతో అక్కడికి వెళ్లి ఉంటుందని అంతా భావించారు. గతంలోనూ ఇలానే వెళ్తుండేదని వారంతా నిబ్బరంగా ఉన్నారు. అయితే నాలుగు రోజులు గడుస్తున్నా రాకపోవడంతో వెతుకులాట ప్రారంభించారు. కాగా లాబర సింగుపురం గ్రామాల మధ్య గల ఓ మామిడితోటలో చెట్టుకు చున్నీతో వేలాడబడి దుర్గంధంతో కూడిన ఓ మృతదేహాన్ని మంగళవారం సమీప రైతులు చూశారు. ఈ విషయం ఆనోటా.. ఈ నోటా... ప్రచారం జరగడంతో దగ్గరలోనేగల పెద్దలోగిడి ఎస్టీ కాలనీ వాసులు మృతదేహాన్ని పరిశీలించారు. అగదాల తాతయ్య, చిన్నమ్మిలు అక్కడకు చేరి తమ కుమార్తె అగదాల పార్వతి(18)గా గుర్తించారు. వీరికి ఒక కుమారుడు జగదీశ్వరరావు ఉన్నాడు. అతడు మెళియాపుట్టి మండలం పెద్దమడిలో చదువుతుండగా కుమార్తె పార్వతి టెక్కలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. గ్రామస్థులు ఇచ్చిన సమాచారం మేరకు వీఆర్వో దేవీప్రసాద్ జెన్నా పోలీసులకు సమాచారం అందజేశారు. దీంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు నిర్వహిస్తున్నారు.


పార్వతి మృతదేహం రోదిస్తున్న తల్లిదండ్రులు

అసలేం జరిగిందో...

కుటుంబీకుల కథనం మేరకు మృతురాలు అగదాల పార్వతి(18) టెక్కలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయసంవత్సరం చదువుతోంది. రోజూలానే ఈనెల 18న శనివారం ఉదయం కాలేజీకని బయలుదేరి తిరిగి రాలేదు. అయితే కాలేజీకు బయలుదేరినప్పుడు కాలేజీ నుంచి సోంపేటలో గల తమ చిన్నాన్న రామారావు ఇంటికి వెళతానని తల్లిదండ్రులకు చెప్పింది. గతంలో కూడా ఇలాగే సోంపేటలో గల చిన్నాన్న ఇంటికి గాని లేదా తెంబూరులో గల పిన్నిగారింటికిగాని వెళ్లం జరిగేదని వారు తెలిపారు. నాలుగురోజులు గడుస్తున్నా ఇంటికి రాకపోటంపై కుటుంబీకులకు కూడా ఆందోళనచెందుతూ సమీపబంధువుల ఇంట సమాచార సేకరణ చేస్తున్నారు. ఈలోగానే మంగళవారం సాయంత్రం తమ బిడ్డ ఇలా శవమై కనిపించటంతో కుటుంబీకులు కన్నీరు మున్నీరవుతున్నారు.

అనుమానాస్పదస్థితిలో మృతదేహం

లాబరగ్రామం సింగుపురం జంక్షన్‌కు మధ్యలోగల మామిడితోటలో ఎత్తైనచెట్టుకు చున్నీతో శవం వేలాడదీయబడి ఉంది. టెక్కలి పాతపట్నం బీటిరోడ్‌కు అనుకొనిఉన్న ఈతోటలో బీటీరోడ్‌కు సుమారు అరకిలోమీటరు దూరంలో సంఘటన చోటుచేసుకోటంపై అనుమానాలు తలెత్తుతున్నాయి. అంత ఎత్తుగలచెట్టుకు ఉరివేసుకోటం ఎలా సాధ్యమని పలువురు అంటున్నారు. వీఆర్వో ఇచ్చిన సమాచారం మేరకు హెడ్ కానిస్టేబుళ్లు రామకృష్ణ, సుగ్రీవులు, కానిస్టేబుల్ పి.దాలినాయుడు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఈమె మృతి అనుమానస్పదంగా ఉందన్నారు. ఆమె వద్ద ఓ సెల్‌ఫోన్ ఉన్నట్లు సమాచారం. నాలుగురోజులుగా వినియోగం లేకపోటంతో ఛార్జింగ్ అయిపోయి ఉంటుందని భావిస్తున్నారు. మృతదేహాన్ని సీహెచ్‌సీకి తరలించారు. హెచ్‌సీ బి.రామకృష్ణ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

కచ్చితంగా హత్యే

తమ కుమార్తె ఏరోజూ అనుమానాస్పదంగా వ్యవహరించలేదని, ఎవరో హత్య చేసి ఉంటారని మృతురాలి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

గంజాయి స్మగ్లర్లపై ఉక్కుపాదం

● అసలు నిందితుల కోసం వేట సాగుతోంది
● నలుగుర్ని అదుపులోకి తీసుకున్నాం ● ఎస్పీ త్రివిక్రమవర్మ

పలాస: గంజాయి స్మగ్లింగ్ అసలు నిందితుల కోసం గాలింపు మొదలు పెట్టామని, వారి కోసం భువనేశ్వర్‌కు ఇచ్ఛాపురం సీఐ, పోలీసుబృందాన్ని పంపించామని ఎస్పీ త్రివిక్రమవర్మ తెలిపారు. ఈ కేసులో నలుగురు నిందితులను అరెస్టు చేసి వారిని మంగళవారం విలేకరుల ఎదుట ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం తుని నుంచి భువనేశ్వర్ వెళ్తున్న ఉల్లిపాయలు, బంగాళాదుంపల వ్యాన్‌లో గంజాయి వెళ్తున్నట్లు తమకు సమాచారం రావడంతో కాశీబుగ్గ డీఎస్పీ సీహెచ్ వివేకానంద, సీఐ అశోక్‌కుమార్‌ను అప్రమత్తం చేశామన్నారు. వారు లక్ష్మీపురం టోల్‌గేట్ వద్ద తనిఖీ చేస్తూ వ్యాన్ పట్టుకున్నారన్నారు. గంజాయి నిల్వలు బయటపడ్డాయన్నారు. వ్యాన్ నిలిచిపోయిందని సమాచారం ఇవ్వడంతో రాజ్‌కిషోర్‌బెహరా, అబ్దుల్‌అహ్మద్‌ఖాన్‌లను వెనక్కి వచ్చారని, వారిని అరెస్టు చేశామన్నారు. దీని వెనక పెద్ద ముఠా ఉందని, ఇచ్ఛాపురం వద్ద గంజాయిని ఒడిశా బోర్డరు దాటించడానికి ఒడిశాకు చెందిన బొడ్డు జానకిరావునుబుల్లెట్ వాహనంతో సహా పట్టుకొని అరెస్టు చేశామన్నారు.


నిందితులను విలేఖరుల ఎదుట ప్రవేశపెట్టిన ఎస్పీ

గొలుసుకట్టుగా రవాణా....

వ్యాన్‌లోని గంజాయిని పెట్టి నిర్మల్ కుమార్ బెహరాను డ్రైవర్‌గా పురమాయించారని, ఇతడిది కటక్ అని ఎస్పీ తెలిపారు. రూ.20వేలు వేతనం ఇస్తామనడంతో జానకిరావుకు సరుకును అప్పగించేందుకు అంగీకరించాడన్నారు. అనంతరం ఒడిశా బోర్డరు నుంచి భువనేశ్వర్ వరకూ వ్యాన్‌కు రక్షణగా ఉండేందుకు స్కార్పియో వాహనంలో రాజ్‌కిషోర్‌బెహరా, అబ్దుల్ అహ్మద్‌ఖాన్ సిద్ధంగా ఉన్నారని, మొత్తమంతా గొలుసుకట్టుగా రవాణా చేస్తూ భువనేశ్వర్‌లో గంజాయి స్మగ్లర్‌కు అందజేయడంతో వీరి పని పూర్తవుతుందని, ఇందుకు గాను రూ.లక్షల్లో వీరికి ముట్టజెబుతుంటారని తెలిపారు. మొత్తం వ్యవహారాన్నంతా పరిశీలించి అసలు నిందితులను గుర్తించామన్నారు. తునిలో సరుకు రవాణా చేసే వారిపై కూడా కఠినంగా చర్యలు తీసుకుంటామన్నారు. గంజాయికి సంబంధించి నలుగురు నిందితులతో పాటు వ్యాన్, స్కార్పియో, బుల్లెట్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు. స్మగ్లర్లను క్షమించేదిలేదని, వారిపై నిరంతరం నిఘా పెట్టడంతో పాటు అరెస్టు చేస్తామన్నారు. పలాస కేంద్రంగా గంజాయి రవాణా తమ దృష్టికి వచ్చిందని, దీనిపై దృష్టిసారించామన్నారు. చాకచక్యంగా గంజాయి లారీతో పాటు నిందితులను పట్టుకోవడంలో సహకరించిన పోలీసులను ఆయన అభినందించారు. డీఎస్పీ వివేకానంద, సీఐ అశోక్‌కుమార్, పోలీసులు పాల్గొన్నారు.

రేఖా.నెం. 2256/2016 పి1 తే.22.08.2017దీ.

జిల్లా పంచాయితీ అధికారి వారి కార్యాలయము, శ్రీకాకుళం

టెండరు ప్రకటన

విజయనగరం పార్లమెంటు నియోజక పరిధిలో గల రాజాం మరియు ఎచ్చెర్ల నియోజక వర్గపు పరిధిలో 79 గ్రామ పంచాయితీలకు 5033 (24వాట్స్) ఎల్.ఇ.డి.లైట్లుతో క్లాంపు సెట్లు (**all accessories**) సరఫరా చేయటకు గానూ మరియు సదరు లైట్లు రేట్లును "జిల్లా స్థాయి కమిటీ" ఆమోదం పొందవలసియున్నది. కనుక సదరు 24వాట్స్ ఎల్.ఇ.డి.లైట్లు రేట్లును జిల్లా స్థాయి కమిటీచే సమీక్షించి ఆమోదించుట కొరకు అధీకృత కంపెనీలనుండి ఐ.ఎస్.ఐ.మార్కు గల రేటు కాంట్రాక్టు ఆథరైజుడు పర్మల నుండి ఎస్.ఎస్.ఎ.యూనిట్ల నుండి సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి. డీలర్లు వేసిన టెండర్లు స్వీకరించబడవు. కంపెనీల మాత్రమే టెండర్లు వేసి పాల్గొనవలెను. ఇందు విషయమై జిల్లా పంచాయితీ అధికారి వారి కార్యాలయము నందు ఏర్పాటు చేసిన టెండరుబాక్సులో స్వయంగా తే 30.08.2017దీ మధ్యాహ్నం 12 గంటల లోగా టెండర్లు వేయవలెను. తే 30.08.2017దీ మధ్యాహ్నం 03.00 గంటలకు జిల్లా కలక్టరు వారి కార్యాలయపు సమావేశపు మందిరము నందు శ్రీయుత జిల్లా కలక్టరు, శ్రీకాకుళం వారి అధ్యక్షతన జిల్లా కమిటీ సభ్యులతో హాజరై, టెండరుదారుల సమక్షములో సీల్డు టెండర్లు తెరచే, నేగోషియేషన్ చేసి, 24 వాట్స్ ఎల్.ఇ.డి.లైట్లుతో క్లాంపు సెట్టు యొక్క రేటు కాంట్రాక్టు నిర్ణయించబడును. టెండరు షెడ్యూలుతో జత చేసిన షరతులకు లోబడి మరియు శ్రీకాకుళం జిల్లా పంచాయితీ అధికారి వారి పేరున ఇ.ఎం.డి. రూ.25,000/-లు డి.డి.రూపేన జతచేసి టెండర్లుదాఖలు చేయవలెను. టెండరు షెడ్యూల్ జిల్లా పంచాయతీ అధికారి వారి కార్యాలయము నుండి తే 23.08.2017దీ నుండి తే 30.08.2017దీ వరకు ఉదయం 11.00 నుండి కార్యాలయం పని చేయు వేళలలో పొందవలెను.

సం/- **కె.ధనుంజయరెడ్డి,**
కలక్టరు పం.వి., శ్రీకాకుళం.



కొళాయి పైపులైన్ పరిశీలన

మందస:మందస పంచాయతీ పరిధిలో మాదిగవీధిలో రక్షిత నీటి పథకం కొళాయిల పైపులైన్లు పాడవడంతో మంగళవారం ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ రాజేష్, పంచాయతీ విస్తరణాధికారి బి.రాజేశ్వరరావు పరిశీలించారు. వారంరోజుల్లో మరమ్మతులు చేయించి నీరు సరఫరా అయ్యే విధంగా చర్యలు చేపడతామని హామీనిచ్చారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు రేగు కృపారావు, మందస పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ డొంకూరు తిరుపతి పాల్గొన్నారు.


కొళాయిలను పరిశీలిస్తున్న అధికారులు


బురదమయమైన మందస పంచాయతీ కార్యాలయ రోడ్డు

అమ్మో.. పంచాయతీకార్యాలయ రోడ్డు

మందస: మందస బస్టాండు నుంచి పంచాయతీ కార్యాలయం వరకూ ఉన్న సిమెంట్‌రోడ్డు పాడై గోతులమయమైంది. 15 ఏళ్ల కిందట నిర్మించిన ఈ రోడ్డు మరమ్మతులు లేక చిన్నపాటి కురిస్తే బురదమయమై వాహనచోదకులు, పాదచారులు వెళ్లేందుకు అవస్థలు తప్పడంలేదు.ఈ రోడ్డు మీదుగా పంచాయతీకార్యాలయం నుంచి కిల్లంవీధి, సాహుబ్రాహ్మణవీధి, బొట్టేశ్వరవీధి, కాపువీధి, పొందర వీధి, అగ్రహారంవీధి, జిల్లుండ, డిమిరియా గ్రామస్థులు వెళ్తుంటారు. అలాగే పంచాయతీకార్యాలయం నుంచి గ్రామీణబ్యాంకు మీదుగా కూరగాయల మార్కెట్‌కు వెళ్లే రహదారి కూడా బురదమయంకావడంతో స్థానికులు ఇబ్బందిపడుతున్నారు. రోడ్డుపైనే బురద, మురుగునీరు నిల్వ ఉండడంతో దుర్గంధపూరితవాతావరణం నెలకొంది. తక్షణమే రోడ్డు మరమ్మతులుచేయాలని పలువురు కోరుతున్నారు.

వీఆర్‌వోలుగా పదోన్నతులు కల్పించండి


మాట్లాడుతున్న గణపతి

మందస:వీఆర్‌ఏలను వీఆర్‌వోలుగా పదోన్నతులు కల్పించాలని వీఆర్‌ఏల అధ్యక్ష, కార్యదర్శులు జి.మదన్ మోహన్, బి.గణపతి డిమాండ్ చేశారు. మంగళవారం జరిగిన వీఆర్‌ఏలతో సమావేశంలో వారు మాట్లాడుతూ గురువారం నుంచి జరిగే రిలే నిరాహరదీక్ష, ధర్నాలో పాల్గొనాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న విధంగా రూ. 10,700జీతాలు చెల్లించాలని, రెగ్యూలర్ చేయాలని, వీఆర్‌ఏలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, పదో పీఆర్‌సీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు పి.శ్రీనివాసరావు, కోశాధికారి హరిబాబు, ఇ.సరస్వతి, డి.రాజేశ్వరి, పితాంబరం పాల్గొన్నారు.

ఉద్యానవన పంటల సాగుతో భరోసా


రైతులకు పనిముట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే శివాజీ

కొండలోగాం(హరిపురం):ఉద్యానవన పంటలు సాగుచేస్తే రైతులకు ఆర్థిక భరోసా లభిస్తుందని పలాస ఎమ్మెల్యే గౌతు శివాజీ తెలిపారు. మందస మండలంలోని కొండలోగాంలో మంగళవారం ఉద్యానవన శాఖ ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పండ్లు, పూల సాగుతో రైతులకు లాభాలు వస్తున్నాయని, దీనికి ప్రభుత్వం సైతం సబ్సిడీపై విత్తనాలు, మొక్కలు, పనిముట్లు అందజేస్తోందని తెలిపారు. రైతు నామమాత్రపు పెట్టుబడితో ప్రభుత్వ చేయూతతో సాగుచేయాలని కోరారు. మందస మండలంలోని ఏజెన్సీ పరిధిలో వివిధ గ్రామాలకు చెందిన 35 రైతులకు సబ్సిడీ పనిముట్లను అందజేశారు. కార్యక్రమంలో ఐటీడీఏ ఉద్యానవన శాఖ ఏపీడీ రమేష్‌బాబు, వ్యవసాయాధికారి కిల్లి పోలారావు, హెచ్‌వో ఉమాభరణి, జడ్పీటీసీసభ్యురాలు సవర కుమారి లఖ్యా, టీడీపీ మండలాధ్యక్ష, కార్యదర్శులు దాసరి తాతారావు, రట్టి లింగరాజు, ఏఈవో ఉదయ్‌కుమార్, ఎంపీహెచ్‌ఈవో శంకరరావు, సాలిన భీమారావు, సార దూర్వాసులు పాల్గొన్నారు.

ఘనంగా ఫ్రెషర్స్ డే

సాయికాలనీ(పలాస):స్థానిక విద్యావాహిని జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ పి.తిరుమలరావు అధ్యక్షతన ఫ్రెషర్స్ డే మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డాక్టర్ హెచ్.రాజ్‌కుమార్, బీఈటీ స్కూల్ కరస్పాండెంట్ ఎస్.ప్రసాదరావు, హెచ్‌ఎం డి.రామారావు,ఎ.గిరిబాబు, పి.మన్మథరావు పాల్గొన్నారు.

అగ్నిమాపక కేంద్రానికి సమస్యల సెగ

- బిక్కుబిక్కుమని విధులు నిర్వహిస్తున్న సిబ్బంది

హరిపురం: మందసలో పదేళ్ల కిందట ఏర్పాటు చేస్డిన అగ్నిమాపకశాఖ కార్యాలయానికి వసతులు వెక్కిరిస్తున్నాయి.సొంతగూడు లేకపోవడంతో శిథిలావస్థకు చేరిన మండలపరిషత్ కార్యాలయ సిబ్బంది క్వార్టర్లలోనే ఏర్పాటుచేసి బిక్కుబిక్కుమని సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. వాహనానికి వసతిలేక చెట్లకింద ఉంచాల్సివస్తోంది. దీంతో ఏ సమయంలో ఎటువంటి ప్రమాదం ముంచుకువస్తోందోనని సిబ్బంది ఆందోళన చెందుతున్నారు.తుఫాన్లు అనంతరం సంభవించిన భారీ వర్షాలు సమయంలో ఈశాఖ సిబ్బంది సేవలు అందజే స్తున్నారు. వసతి విషయమై పలు సార్లు ఉన్నతాధికారులకు వేడుకున్నా నిధులు మంజూరయ్యాయి. దీంతో నిర్మిస్తామని చెబుతున్నారే తప్ప ఆ దిశగా చర్యలు చేపట్టడంలేదు.దీంతో ప్రజలు, ఆస్తులను రక్షించే తమకే రక్షణ కరువైందని సిబ్బంది వాపోతున్నారు. సొంతభవనం నిర్మిస్తే సేవలు విస్తృతంచేసి, విధి నిర్వహణలో లోటుపాట్లు లేకుండా ఫోన్ చేసిన వెంటనే సంఘటనా స్థలానికి చేరు కుంటామని మందస అగ్ని మాపక సూపర్‌వైజర్ బాడ వల్లభరావు చెబుతున్నారు.



శిథిలావస్థకు చేరిన భవనంలో అగ్నిమాపక కార్యాలయం, చెట్టు నీడలో ఉన్న వాహనం

ఆర్టీఐపై అవగాహన తప్పనిసరి

విశ్రాంత ఎస్టీవో సత్యకేశవరావు

కుంటికోట(హరిపురం):ప్రతి ఉద్యోగికి సమాచార హక్కు చట్టంపై(ఆర్టీఐ) పూర్తిస్థాయిలో అవగాహన ఉండాలని విశ్రాంత ఎస్టీవో ఎస్. సత్యకేశవరావు తెలిపారు. మందస మండలంలోని కుంటికోట వైటీసీలో మంగళవారం వివిధ శాఖల జూనియర్, సీనియర్ అసిస్టెంట్లు, సూపరింటెండెంట్లకు శిక్షణ ప్రారంభించారు. ఈసందర్భంగా సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించారు. యార్డ్ ఎన్‌జీవో కార్యదర్శి కేవిన్ స్వామి సమాచారహక్కు చట్టంలో వివిధ న్యాయ పరమైన అంశాలు వివరించారు. కార్యక్రమంలో జిల్లా హెచ్‌ఆర్‌డీ మేనేజర్ మోహనరావు, వైటీసీ మేనేజర్ రామినాయుడు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సత్యకేశవరావు

మూతపడిన ఎస్‌బీఐ

మందస:ప్రభుత్వ బ్యాంకుల ప్రైవేటీకరణ, సంస్కరణలకు నిరసనగా ఉద్యోగులు సమ్మెలో పాల్గొనడంతో మందస ఎస్‌బీఐ బ్రాంచ్ మంగళవారం మూతపడింది. దీంతో ఖాతాదారులు తిరుగుముఖం పట్టాయి. ఏటీఎంలు పని చేయకపోవడంతో ఇబ్బందులకు గురయ్యారు.


మూతబడిన ఎస్‌బీఐ బ్రాంచ్

వీజీపురం రోడ్డుకు మరమ్మతులు

వీజీపురం(హరిపురం): మందస మండలంలోని మందస-హరిపురం రోడ్డు నుంచి పిడిమందస రోడ్డు వరకు రోడ్డు అధ్వానం ఉండడంతో మరమ్మతు చేశారు. వందలాది వాహనాల రాకపోకలతో నిత్యం రద్దీ ఉండే వీజీపురం వద్ద సుమారు నాలుగు వందల మీటర్లు మేర పూర్తిగా గోతులమయమై బురదమయంగా మారింది. దీంతో సర్పంచ్ కర్రిగోపాలకృష్ణతోపాటు పంచాయతీ పాలక సభ్యులు మంగళవారం గ్రామం ప్రొక్లెయిన్లతో గోతులు పూడ్చారు. కార్యక్రమంలో కె.సంతోష్, చిన్నా, రమష్, ఎస్.నరసింహా, తేజ, వల్లభరావు, రామారావు, దేవానందం, మధు, పురుషోత్తం పాల్గొన్నారు.


ప్రొక్లెయిన్‌తో రోడ్డు మరమ్మతులు చేస్తున్న దృశ్యం

తుఫాన్ షెల్టర్‌లో పంచాయతీ కార్యాలయం

అర్ధంతరంగా నిలిచిన భవన నిర్మాణం

పూండి:వజ్రపుకొత్తూరు మండలంలోని గోవిందపురం పంచాయతీ కార్యాలయానికి సొంత భవనం లేకపోవడంతో తుఫాన్ షెల్టర్‌లో నిర్వహించాల్సివస్తోంది. సొంత భవనం అర్ధంతరంగా నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో ఐదేళ్ల నుంచి తుఫాన్ భవనంలోనే పంచాయతీ కార్యాలయంనిర్వహిస్తున్నారు. ఈ తుఫాన్ భవనంలో ఒక పక్క పంచాయతీ భవనం, మరో పక్క గ్రామైక్య సంఘాల వ్యవహారాలు కొనసాగుతున్నాయి. కాగా ఈ పంచాయతీ భవనం కూడా గ్రామానికి దూరంగా ఉండడంతోపాటు భవనం తలుపులు, కిటికీలు ఊడిపోయేస్థితిలో ఉండడంతో ఇబ్బంది ఆందోళన చెందుతున్నారు. అర్ధాంతరంగా నిలిచిపోయిన భవనాన్ని త్వరితగతిన పూర్తి చేయడంతోపాటు, తుఫాన్ రక్షిత భవనానికి మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.


గోవిందపురం తుఫాన్ భవనంలో పంచాయతీ భవనం నిర్వహిస్తున్న దృశ్యం

అధికారుల ఫోన్‌నెంబర్లు

తహసీల్దార్
పీవీ శ్యామసుందరరావు 9441051797
ఎంపీడీవో
పి.చంద్రకుమారి 8790007167
సబ్‌ఇన్‌స్పెక్టర్
వై.రవికిరణ్ 9440795839
వ్యవసాయాధికారి
కిల్లి పోలారావు 8886612656
ఎంఈవో
సీహెచ్.శ్రీనివాసరావు 9959792873
పీఆర్ ఏఈ
బీవీ.రమణమూర్తి 9493085772
ఎలక్ట్రికల్ ఏఈ
ఎం.సూర్యారావు 9440812435
ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీవో
పి.శ్రీనివాసరావు 7995579707
వెలుగు ఏపీఎం
ఎ.లలిత 8008803950
ఈవోపీఆర్‌డీ
బి.రాజేశ్వరరావు 9948524249
ఐసీడీఎస్ పీవో
పి.రంగలక్ష్మి 9441178864
ఏపీఎస్‌డబ్ల్యూఆర్ ప్రిన్సిపాల్
వై.యశోదలక్ష్మి 9704550012

- మందస

ఆంధ్రజ్యోతి 5 పలాస
బుధవారం 23 ఆగస్టు 2017
। పలాస । పలాస రూరల్ । కాశీబుగ్గ

మట్టిగణపతులపై అవగాహన

పలాస: స్థానిక భాష్యం స్కూల్ విద్యార్థులు మట్టి గణపతులనే వినియోగించాలని మంగళవారం ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎ.నీలకంఠం, హెచ్ఎం ఉష మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మట్టి గణపతులు వినియోగించి పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు.కార్యక్రమంలో జోనల్అధికారి శివకుమార్ పాల్గొన్నారు.


మట్టి గణపతులతో ర్యాలీచేస్తున్న విద్యార్థులు


రోడ్డు పనులు పరిశీలిస్తున్న చైర్మన్ పూర్ణచంద్రరావు

సమస్యలు పరిష్కరిస్తా

మున్సిపల్ చైర్మన్ కోత పూర్ణచంద్రరావు

హరిజనవీధి(పలాస): హరిజనవీధిలో సమస్యలను పరిష్కరించనున్నట్లు మున్సిపల్ చైర్మన్ కోత పూర్ణచంద్రరావు తెలిపారు. మంగళవారం ఆయన మున్సిపల్ ఏడోవార్డు హరిజనవీధి, పల్లివీధుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా సమస్యలు ప్రజలు చైర్మన్‌కు వివరించారు. మున్సిపాల్టీ సాధారణనిధులతో రహదారులు, కాలువలకు మోక్షం కలుగుతుందని తెలిపారు. ఆయన వెంట బల్లయ్య, బల్ల శ్రీను ఉన్నారు.

స్తంభించిన బ్యాంకు లావాదేవీలు


పలాస ఎస్‌బీఐ బ్రాంచ్ వద్ద నిరసన తెలుపుతున్న బ్యాంక్ ఉద్యోగుల సంఘం నాయకులు

పురుషోత్తపురం(పలాస): కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, ప్రభుత్వరంగ బ్యాంకుల వ్యతిరేక విధానాలకు నిరసనగా మంగళవారం నిర్వహించిన బ్యాంకుల సమ్మె వల్ల లావాదేవీలు స్తంభించాయి.జంటపట్టణాల్లోని పురుషోత్తపురం స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌వద్ద పలాస, కాశీబుగ్గ, బ్రాహ్మణతర్లా, గోవిందపురం బ్రాంచ్‌లకు చెందిన సిబ్బంది నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ ప్రభుత్వం పారిశ్రామికవేత్తలు తీసుకున్న రూ.కోట్ల రుణాన్ని మాఫీచేయాలని నిర్ణయం తీసుకోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు.తక్షణమే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో డి.వెంకటేశ్వర్లు, కిషోర్‌కుమార్, శాంతికుమారి, యు.మురళీమోహన్, టి.నరేష్, సాహు పాల్గొన్నారు.

లక్ష్యంలో స్పష్టత అవసరం

ఐఏఎస్ టాపర్ రోణంకి గోపాలకృష్ణ

డేఅండ్‌నైట్ జంక్షన్ : ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి కష్టపడి పనిచేస్తే ఎంతటి ఉన్నత లక్ష్యాల నైనా అవలీలగా చేరుకోవచ్చునని ఐఏఎస్ టాపర్ రోణంకి గోపాలకృష్ణ అన్నారు. మంగళవారం శర్వాణి విద్యాలయంలో గోపాలకృష్ణ ఆత్మీయ సన్మానం నిర్వహించారు. గోపాలకృష్ణ మాట్లాడుతూ మనం ఎంచుకున్న రంగంలో ఉన్నతస్థితికి రావాలంటే లక్ష్యంలో స్పష్టత ఉండాలన్నారు. సందేహాలను నివృత్తి చేసుకోవడానికి ఎప్పుడు ముందంజలో ఉండాలన్నారు. అసాధారణ పరిస్థితులు నుంచి లక్ష్యాలను చేరుకున్న ఒక సాధారణమైన మనిషినని గుర్తుచేశారు. ఆత్మీయ సత్కారం చేసిన శర్వాణి విద్యా సంస్థల అధినేత అంధవరపు సూరిబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. సూరిబాబు మాట్లాడుతూ జిల్లా ఖ్యాతిని ఇనుమడింపజేశారని గోపాలకృష్ణను అభినందించారు.విద్యావేత్త బలివాడ మల్లేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, విలువలు పాటించాలన్నారు. మాతృభాషను ఎవరు చిన్నచూపు చూడరాదని, మాతృభాషలో ప్రావీణ్యం ఉన్నవారు ఏభాషనైనా అవలీలగా నేర్చుకుంటారన్నారు. ఐతమ్ కాలేజీ అధినేత డాక్టర్ కొంచాడ సోమేశ్వరరావు మాట్లాడుతూ మన జిల్లాలో తెలుగుభాషకు వన్నె తెచ్చేవారు ఎందరో ఉన్నారని.... తెలుగు బాషా మాధ్యమంగా గోపాలకృష్ణ ఐఏఎస్ సాధించడం అభినందనీయమన్నారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అంధవరపు అంజనేయులు, అకడమిక్ అడ్వయిజర్ రేఖ, బరాటం గోవిందరావు, వైకుంఠరావు, పొట్నూరు వెంకటరావు పాల్గొన్నారు.

ఫైబర్‌గ్రిడ్‌తో వినోదం..విజ్ఞానం

- అవసరాలకు అనుగుణంగా పాలన
- సేవలు ప్రారంభించిన ఎమ్మెల్యే శివాజీ


ఫైబర్‌గ్రిడ్ సేవలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శివాజీ

పలాస: ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ పాలన సాగుతుందని చెప్పడానికి ఫైబర్‌గ్రిడ్ సేవలే నిదర్శనమని పలాస ఎమ్మెల్యే గౌతు శివాజీ తెలిపారు. మంగళవారం పలాస మండలంలోని జయకృష్ణాపురం, పలాస ఇందిరాచౌక్ వద్ద ఫైబర్ గ్రిడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజ్ఞానానికి, వినోదానికి, మానసిక ఉల్లాసానికి ఫైబర్‌గ్రిడ్ సేవలు ఉపయోగపడతాయని తెలిపారు. కేవలం రూ.149తో ప్రపంచ విజ్ఞానమంతా బుల్లితెరపై ప్రత్యక్షం కావడం చంద్రబాబు కార్యదక్షతకు నిదర్శనమని చెప్పారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా ఫైబర్‌గ్రిడ్ ద్వారా ఇంటర్నెట్‌తోపాటు టెలీప్రసారాలు కూడా వీక్షించే అదృష్టం రాష్ట్ర ప్రజలకు దక్కడం టీడీపీ ప్రభుత్వ ప్రజావిజయమన్నారు. జిల్లాలో మొదటిసారిగా జయకృష్ణాపురం, పలాసలో ప్రారంభించడం ఈ ప్రాంతీయుల అదృష్టమన్నారు. జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గౌతు శిరీష మాట్లాడుతూ ఫైబర్‌గ్రిడ్ సేవల ద్వారా ఇంటర్నెట్‌ను తక్కువ ఖర్చుతో వినియోగించుకోవచ్చని తెలిపారు. ఇందులో 68లక్షల పుస్తక సమాచారం పొందుపరచారని, వీటితో పాటు వీడియోకాలింగ్, పుర, వైద్య, రైతు, స్మార్ట్‌టీవీ సేవలను వినియోగించుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పీరుకట్ల విఠల్‌రావు, సాయిమారుతీ కేబుల్ నెట్‌వర్క్ చైర్మన్ బీవీస్ కృష్ణంరాజు, నాయకులు డల్లి నర్సింగులు, తమ్మినాన గంగారామ్, రఘుపాత్రుని సుదర్శనరావు, గరుగు సింహాచలం, ఎంపీటీసీ సభ్యురాలు బూర్లె మాధవి, సర్పంచ్ వరలక్ష్మి, దువ్వాడ సంతోష్, దువ్వాడ కృష్ణమూర్తినాయుడు, దుర్గాప్రసాద్‌పాత్రో, గాలికృష్ణారావు, నిమ్మాన భైరాగి, లొడగల కామేశ్వరరావుయాదవ్, వైస్‌చైర్మన్ గురిటి సూర్యనారాయణ, జిల్లా రైస్‌మిల్లర్ల అసోసియేషన్ కార్యదర్శి శాసనపురి మురళీకృష్ణ, కొవ్వూరు సురేష్‌కుమార్, సవర రాంబాబు పాల్గొన్నారు.

పూండి రైల్వేస్టేషన్‌లో పిచ్చిమొక్కలు

పూండి:పూండి రైల్వేస్టేషన్ పిచ్చిమొక్కలకు నిలయంగా మారింది.చీకటిపడిన తర్వాత స్టేషన్‌కు వచ్చే ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. ట్రాక్‌కు ఇరువైపులా పిచ్చిమొక్కలు పెరిగి విషసర్పాలకు నిలయంగా మారింది. రైల్వే అధికారులు పట్టించుకోకపోవడంతో చెత్త పేరుకుపోయిందని పలువురు ఆరోపిస్తున్నారు. దీనికితోడు తాగునీటి సదుపాయం, మరుగుదొడ్ల సమస్యలు తీవ్రవేశాయి. రైల్వే ఉన్నతాధికారులకు ఈ ప్రాంతీయులు సమస్యలపై విన్నవించుకున్నా ఫలితం లేకుండాపోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు.ఇప్పటికైనా రైల్వేఉన్నతాధికారులు స్టేషన్ పరిసరాలను పరిశుభ్రం చేసి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.


స్టేషన్ పరిసరాల్లో పెరిగిన పిచ్చిమొక్కలు

అటకెక్కిన పోస్టర్ రహిత మున్సిపాల్టీ

- అమలుకు నోచుకోని ఆదేశాలు
- ప్రచారానికే పరిమితమైన వైనం


జంట పట్టణాల్లోని ఓ ప్రధాన కూడలిలో ఏర్పాటుచేసిన పోస్టర్లు

పలాస: మున్సిపాల్టీల్లో పోస్టర్లు, నోటీసులు అంటించవద్దని ప్రభుత్వ ఆదేశాలు అమలుకు నోచుకోలేదు. పోస్టర్‌రహిత మున్సిపాల్టీగా తీర్చిదిద్దాలన్న సంకల్పం అటకెక్కింది.ఆదేశాలు బేఖాతర్‌చేస్తే చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని రాష్ట్రప్రభుత్వం ప్రకటించి రెండునెలలు గడుస్తున్నా, అది కేవలం ప్రచారానికి పరిమితమైంది. పలాస-కాశీబుగ్గ మున్సిపాల్టీలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రారంభంలో ప్రధాన కూడళ్ళ, జనావాసాల్లో ఏర్పాటుచేసిన పోస్టర్లు మున్సిపల్ సిబ్బంది తొలగించారు.అయితే ఆ తర్వాతఅప్పటి నుంచి ఈ విషయంపై ఎటువంటి నోటీసులు, ప్రచారం చేయకపోవడంతో యథావిధిగా పోస్టర్లు ఏర్పాటుచేస్తునే ఉన్నారు.

పోస్టర్లు ఏర్పాటుచేయకుండా...

పోస్టర్లు ఏర్పాటుచేయకుండా జనావాసాల్లో అందమైన పెయింటింగ్‌లు, మొక్కలు వేసి మున్సిపాల్టీని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని పురపాలకశాఖమంత్రి నారాయణ పోస్టర్‌రహిత మున్సిపాల్టీలకు శ్రీకారంచుట్టారు. అయితే యంత్రాంగం సరిగ్గా స్పందించ చకపోవ డంతో ఈ కార్యక్రమం నీరుగారింది. సినిమాల పోస్టర్లను ఖాళీ ప్రదేశాల్లో ఏర్పాటుచేసేవారు. ఇందుకు సంబంధించిన ప్రకటన పన్ను పూర్తిస్థాయిలో చెల్లించని దుస్థితి నెలకొంది. జంట పట్టణాల్లోని ఐదుభైయేటర్లకుగాను కొద్దిమొ త్తంలో మాత్రమే ప్రకటనల పన్ను వసూలయ్యేది. ఈ నేపథ్యంలో పోస్టర్ల రహిత పాలనకు ప్రభుత్వంశ్రీకారం చుట్టినా, ఆదిలోనే అమలుకు నోచుకోలేదు. విచ్చలవిడిగా గోడపత్రికలు ఏర్పాటుచేస్తున్నా అధికారులు చోద్యంచూస్తున్నారు. మున్సిపల్ అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించి పోస్టర్‌రహిత పాలనకు శ్రీకారం చుట్టి పట్టణ సుందరీకరణకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

సినిమాలు

పలాస- కాశీబుగ్గ

హరిశంకర్--ఆనందో బ్రహ్మ
రవిశంకర్--ఫిదా
భాస్కరరామ-జయజానకి నాయక
శ్రీవెంకటేశ్వర-నేనే రాజు నేనే మంత్రి
అన్నపూర్ణ-లై
మందస
మహేంద్ర-జయజానకినాయక

ఒడిశా

మాధవ కుముందాన్‌కు ఘన నివాళి

రాయగడ:రాయగడ వ్యాపారుల సంఘ అధ్యక్షుడు, దివంగత మాధవరావు కుముందాన్‌కు కళింగవైశ్య సంఘ ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు.శుక్రవారం రోడ్డు ప్రమాదంలో ఆయన మృతిచెందిన విషయం విదితమే. ఈసందర్భంగా రాయగడ కళింగవైశ్యసంఘ ఆధ్వర్యంలోమంగళవారం సంతాప సభ ఏర్పాటుచేశారు. మాధవ రావు మృతి వ్యాపారులకు తీరనిలోటని వక్తలు కొనియాడారు. వైశ్యసంఘ అధ్యక్షుడు ఇప్పిలి సన్యాసిరాజు అధ్యక్షతన జరిగిన సంతాపసభలో కార్యదర్శి కింతలిరాజు,కన్వీనర్ వెంకట్రావ్(గురుస్వామి)కార్యవర్గసభ్యులు వైశ్యప్రముఖులు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలన కార్యక్రమం ప్రారంభం


మాట్లాడుతున్న రస్మిరంజిన్ బారిక్

పర్లాకిమిడి:పర్లాకిమిడిలోనిఆంధ్రాబ్యాంకు శిక్షణ కేంద్రంలో ఒడిశా ఆదివాసీ పేదరిక నిర్మూలన కార్యక్రమాన్ని కలెక్టర్ సుధామ్సుమోహన్‌శామల్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం మేనేజర్ రస్మిరంజిన్‌బారిక్ మాట్లాడుతూ గజపతి జిల్లాలో సెరంగో ప్రాంతంలో 3,200 కుటుంబాలకు, చంద్రగిరి ప్రాంతంలో 4,500 కుటుంబాలకు మొదటిదశలో అభివృద్ధికి కృషి చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 12 జిల్లాల్లో ఈ పథకం అమలుచేస్తుండగా, ఇందులో గజపతి జిల్లా ఒకటన్నారు. ఎనిమిదేళ్లపాటు ఈ పథకం కొనసాగుతుందని, ఏడాదికోసారి రాష్ట్రానికి రూ.100 కోట్లు మంజూరవుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఉన్నతాధికారులు ప్రశాంత్‌కుమార్‌దాస్, రవీంద్రలెంక, ప్రశాంత్ కుమార్‌నాయక్ పాల్గొన్నారు.

పర్లాకిమిడిలో న్యాయవాదులకు శిక్షణ

పర్లాకిమిడి:స్థానిక జిల్లా జడ్జి కోర్టులో రిమేండ్ అడ్వకేట్స్ సాధికరణ తరుపున జిల్లా లీగల్ సర్వీసు ఆధ్వర్యంలో న్యాయవాదులకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా గజపతి జిల్లా జడ్జి దుర్గాశంకర్ మిశ్రో వివిధ చట్టాలు, క్రిమినల్ ప్రొసిజర్ కోడ్‌పై వివరించారు. జిల్లా న్యాయసలహా కార్యదర్శి ప్రగ్న్యోతిరౌతో, రిజిస్ట్రార్ సర్వేశ్వర దాస్, అదనపు జిల్లా జడ్జి వేణుధరపాత్రో న్యాయవాదుల కర్తవ్యాలపై తెలియజేశారు.

మూతపడిన బ్యాంకులు

● సమ్మెతో ఖాతాదారులకు అవస్థలు ● స్తంభించిన లావాదేవీలు


రాయగడలో నిరసన తెలుపుతున్న బ్యాంకు ఉద్యోగులు

రాయగడ/పర్లాకిమిడి: ప్రభుత్వరంగ బ్యాంకుల ప్రైవేటీకరణ, సమస్యలు పరిష్కరించడంతోపాటు బ్యాంకుల విలీనం, సంస్కరణలకు వ్యతిరేంగా మంగళవారం దేశవ్యాప్తంగా ఆల్ఇండియా బ్యాంకు ఎంప్లాయిస్ అసోసియేషన్, నేషనల్ ఆర్గనైజర్స్ ఆఫ్ బ్యాంకు ఎంప్లాయిస్ పిలుపు మేరకు రాయగడ, గజపతి జిల్లాలో సమ్మె వల్ల గుమ్మా, మోహన తదితర సమితుల్లో కూడా బ్యాంకులు మూతపడ్డాయి. దీంతో ప్రభుత్వ రంగ బ్యాంకుల ఖాతాదారులు అవస్థలకు గురయ్యారు. సమ్మె వల్ల రాష్ట్ర వ్యాప్తంగా కోట్లాది రూపాయలు లావాదేవీలు స్తంభించిపోయాయి. రాయగడలో భారతీయస్టేట్‌బ్యాంకు ప్రధాన మార్గం వద్ద పలుబ్యాంకుల ఉద్యోగులు నిరసన తెలిపారు. సమ్మెలో యాక్సిస్, హెచ్‌డీ ఎఫ్‌సీ, ఐసీఐసీఐ తదితర ప్రైవేటు బ్యాంకులు పాల్గొనలేదు.ఈసందర్భంగా బ్యాంకు ఉద్యోగ సంఘ నాయకులు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని, కార్పొరేట్ సంస్థలకు మేలు చేకూరేలా చేస్తున్న బ్యాంకుల విలీనాన్ని మానుకోవాలని డిమాండ్‌చేశారు.

యువతకు గోపినాథ రచనలు ఆదర్శం


మాట్లాడుతున్న రమేష్‌చంద్రమాలిక్

పర్లాకిమిడి:పండిత గోపినాథ రచనలు ఎంతో మాధుర్యమైనవని,అవి నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తాయని ప్రముఖసాహితీవేత్త రమేషచంద్రమాలిక్ తెలిపారు. పర్లాకిమిడిలోని ఉత్కళహితోసిని సమాజ్ భవనంలో జరిగిన గోపినాథనంద జయంతిలో మాట్లాడుతూ ఒడిశా సాహిత్యంలో భాష, వ్యాకరణం వంటి అంశాలపై తనదైన శైలిలో ఆయన రచన సాగిందని తెలిపారు. పండిత గోపినాథనంద నాటకరచయితగా కూడా రాణించారన్నారు. కార్యక్రమంలో పూర్ణచంద్రమహాపాత్రో, కులమణి, బలరామ్‌మజ్జి తదితరులు పాల్గొన్నారు.

20 మంది దంపతులకు వైద్య పరీక్షలు

పర్లాకిమిడి:పర్లాకిమిడిలోని రవి నర్సింగ్ హోంలో 20మంది దంపతులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. సంతానం లేని దంపతులకు అత్యున్నత చికిత్స విధానంలో భువనేశ్వర్‌కు చెందిన సంతాన సాఫల్యం కేంద్రం సౌజన్యంతో మంగళవారం వైద్యశిబిరం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ దీపికతేయన్‌పాడి రోగులకు సంతాన సాఫల్యంపై పలు సూచనలు చేశారు. శిబిరంలో డాక్టర్ కనానికపండా, డాక్టర్ పి.ఉషారాణి, డాక్టర్ ఆర్ఆర్ రవి తదితరులు పాల్గొన్నారు.

గుసానిలో చిరంజీవి జన్మదినం

పర్లాకిమిడి:గజపతి జిల్లాలో చిరంజీవి జన్మదినం పురస్కరించుకొని మంగళవారం అభిమానులు పలుసేవా కార్యక్రమాలు నిర్వహించారు. గుసాని సమితి కేంద్రంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం జరిపారు. రోగులకు పండ్లు,స్వీట్లు పంపిణీ చేపశారు. కాశీనగర్, పర్లాకిమిడిలో జన్మదిన వేడుకలు నిర్వహించారు.

గంజాయి స్వాధీనం

పర్లాకిమిడి:అడవ పోలీసుస్టేషన్ సమీపంలో బరంపురం వైపు వెళ్తున్న ఓ బస్సును పోలీసులు తనిఖీలు నిర్వహించి 21 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. బస్సులో ప్రయాణిస్తున్న పశ్చిమబెంగాల్‌కు చెందిన ముగ్గుర్ని అదుపులోకి తీసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.ఆంధ్ర,ఒడిశా సరిహద్దుల్లో గంజాయి రవాణా జోరుగా జరుగుతుండడంతో జిల్లా అంతటా పోలీసులు నిఘా పెంచారు.

30 మంది జీసీఎస్ఆర్ విద్యార్థులకు ఉద్యోగాలు

రాజాంరూరల్: బెంగళూరుకు చెందిన జీఎంఆర్ షెర్డ్ సర్వీసెస్ సెంటర్‌లో జీసీఎస్ఆర్ కళాశాలలో చదువుతున్న 30 మందికి ఉద్యోగావకాశాలు లభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేవీఏ నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో డిగ్రీ చదివిన విద్యార్థులకు మార్చి నెలలో బీకాం ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైన 30 మందికి ఉద్యోగాలు లభించినట్లు పేర్కొన్నారు. ఈ ఎంపిక ప్రక్రియ చేపట్టే ముందు అదే సంస్థకు చెందిన నిష్ణాతులైన పదిమంది శిక్షకులు బెంగళూరు నుంచి వచ్చి మూడురోజులపాటు ఏప్రిల్, మే, జూన్‌లో వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారని తెలిపారు.వీరితోపాటు కళాశాల వాణిజ్య శాస్త్ర విభాగం నుంచి బెంగళూరులో ప్రత్యేక శిక్షణ పొందిన అధ్యాపకులు ఎం.పురుషోత్తమరావు, కెప్టెన్ ఎస్.వెంకటరావు, కాశి, గణపతిరావు పర్యవేక్షణలో విద్యార్థులకు నిరంతరం వారికి శాఖాపరమైన విషయాలనే కాకుండా నైపుణ్యతకు సంబంధించి శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్నారు.వీరు బెంగళూరులో మూడునెలలు శిక్షణ పొందిన అనంతరం కేటాయించిన ప్రదేశాల్లో విధులు నిర్వహిస్తారని తెలిపారు. 30 మంది విద్యార్థులకు కళాశాల ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ సీఎల్‌వీఆర్‌ఎస్‌వీ ప్రసాద్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పురుషోత్తమరావు అభినందించారు.

ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీకి శిక్షణ

శ్రీకాకుళం సిటీ: విజయనగరం రాజీవ్ గాంధీ స్పోర్ట్స్ స్టేడియంలో ఆర్మీహెడ్ క్వార్టర్స్ రిక్రూటింగ్ జోన్ చెన్నై ఆధ్వర్యంలో అక్టోబర్ ఆరు నుంచి 17వ తేదీ వరకు నిర్వహించే రిక్రూట్‌మెంట్ ర్యాలీలో పాల్గొనే అభ్యర్థులకు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు కలెక్టర్ కె.ధనంజయరెడ్డి మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.శిక్షణకు ఎంపిక సెట్‌శ్రీ సీఈవో ద్వారా డివిజన్ స్థాయిలో నిర్వహినున్నట్లు పేర్కొన్నారు. పాలకొండ డివిజన్‌లోని 13 మండలాల అభ్యర్థులకు పాలకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆగస్టు 30న, శ్రీకాకుళం డివిజన్‌లోని 13 మండలాలకు కోడిరామ్మూర్తి స్టేడియంలో ఆగస్టు 31, టెక్కలి డివిజన్‌లో 12 మండలాలకు కాశీబుగ్గ పోలీసుగౌండ్స్‌లో ఆర్మీ నిబంధనలకు లోబడి ఎంపిక నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు 30 రోజులపాటు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు సెట్‌శ్రీ కార్యాలయం 08942-240601, 9849909078, 9849913078కు సంప్రదించాలని కోరారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌లో జిల్లాకు ప్రథమ స్థానం

● రాష్ట్ర వైద్య , ఆరోగ్యశాఖ జేడీ

లావేరు: ఎంఆర్ వ్యాక్సిన్ అమల్లో రాష్ట్రంలో శ్రీకాకుళం జిల్లా ప్రథమస్థానంలో ఉండడంపై రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ సంయుక్త సంచాలకురాలు డాక్టర్ బి.సావిత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. మంగళవారం లావేరు పీహెచ్‌సీని ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం గోవిందపురం ఉపకేంద్రంలో ఎంఆర్ వ్యాక్సిన్ అమలు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఎంఆర్ వ్యాక్సిన్ 84.94 శాతం ఎంఆర్ వ్యాక్సిన్ వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి బి.జగన్నాధరావు, సీహెచ్‌వో రాజగోపాల్, ఎంపీహెచ్‌వో సురేష్, సీహెచ్ఎన్ సుకన్య, ఏఎన్ఎం అరుణ,వైద్యాధికారి లావణ్య పాల్గొన్నారు.


గోవిందపురంలో ఎంఆర్‌వ్యాక్సిన్ తీరును పరిశీలిస్తున్న వైద్య ఆరోగ్యశాఖ జేడీ సావిత్రి

29న యువజనోత్సవాలు

శ్రీకాకుళం సిటీ: జిల్లాలో డివిజన్ స్థాయిలో యువజన సర్వీసులశాఖ ఆధ్వర్యంలో యువజనోత్సవాలు నిర్వహించనున్నట్లు సెట్‌శ్రీ సీఈవో బీవీ ప్రసాదరావు తెలిపారు. టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 29న పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. ఉత్సవాల్లో భాగంగా వివిధ సాంస్కృతిక పోటీలు 15 నుంచి 29 సంవత్సరాల వయస్సు గల యువతకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. డివిజన్‌స్థాయి పోటీల్లో ప్రథమస్థానం పొందినవారు జిల్లాస్థాయి పోటీలకు, జిల్లాస్థాయి పోటీల్లో ప్రథమస్థానం పొందినవారు రాష్ట్రస్థాయి పోటీలకు, రాష్ట్రస్థాయి ప్రథమ విజేతలు జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు సంబంధించిన విషయాలపైన పోటీల్లో ప్రదర్శించాలని, సినిమా పాటలు అనుమతించబోమని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 08942- 240601, 9849906078, 9849913078, 7989862755, 9494778819 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

ఒకటి నుంచి జూడో పోటీలకు ఎంపిక

శ్రీకాకుళం సిటీ: విజయవాడలో ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో 10 నుంచి 15 సంవత్సరాల్లోపు బాలబాలికలకు జరిగే రాష్ట్రస్థాయి జూడో పోటీలకు జిల్లా జట్లను సెప్టెంబర్ ఒకటి నుంచి మూడో తేదీ వరకు ఎంపికచేస్తామని జిల్లాజూడో సంఘం అధ్యక్ష కార్యదర్శులు మెంటాడ స్వరూప్‌కుమార్, పైడి సునీత తెలిపారు. బాలురు విభాగంలో 25 నుంచి 55 కిలోలు, 55 కిలోలు పైబడిన వారు, బాలికలు విభాగంలో 25 నుంచి 48 కిలోలు, 48 కిలోల పైబడిన వారు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు జనన ధ్రువీకరణ పత్రం, ఆధార్‌కార్డు, మూడుపాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో గురువారం మధ్యాహ్నం రెండు గంటల్లోపు చల్లవానిపేట జడ్పీ ఉన్నతపాఠశాలకు హాజరుకావాలని సూచించారు. వివరాలకు 9440688828 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

వెబ్‌సైట్‌లో విభిన్న ప్రతిభావంతుల బ్యాక్‌లాగ్ పోస్టుల అర్హుల జాబితా

శ్రీకాకుళం సిటీ: జిల్లాలోని విభిన్న ప్రతిభావంతుల బ్యాక్‌లాగ్ పోస్టులకు సంబంధించి వివిధ శాఖల్లో ఏర్పడిన ఖాళీలను భర్తీకి సంబంధించిన ఎంపిక ప్రక్రియ పూర్తయిందని విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఏడీ టి.మల్లిఖార్జునస్వామి తెలిపారు. ఈ ఏడాది మార్చి 28న కలెక్టర్ ద్వారా నోటిఫికేషన్ ప్రచురించి అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించినట్లు పేర్కొన్నారు.ఈ జాబితాను అనుసరించి అభ్యర్థులకు కేటాయించిన మార్కులపై అభ్యంతరాలు ఏడు రోజుల్లోగా లిఖిత పూర్వకంగా కార్యాలయానికి దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. గడువుతేదీ తర్వాత వచ్చిన అభ్యంతరాలతో కూడిన దరఖాస్తులను పరిగణనలోకి తీసుకోబడవని స్పష్టం చేశారు.


టెక్కలిలోని ప్రథమ చికిత్స కేంద్రం

తీపికబురు

● ఆర్‌ఎంపీ, పీఎంపీ వైద్యులకు పారామెడిక్స్‌గా గుర్తింపు
● జిల్లాలో 2,600 మందికి ప్రయోజనం

టెక్కలి: రూరల్ మెడికల్ ప్రాక్టీసనర్స్, ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీసనర్స్‌గా వ్యవహరిస్తున్న జిల్లాలో 2,600మందికి రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఆర్‌ఎంపీ, పీఎంపీలకు కమ్యూనిటీ పారామెడిక్స్‌గా గుర్తించడంతో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జీవో నెం.429 కింద కమ్యూనిటీ పారామెడిక్స్‌గా ఆర్‌ఎంపీ, పీఎంపీలను గుర్తించి వారికి శిక్షణను కూడా అందించారు. అందులో భాగంగా శ్రీకాకుళం జిల్లాలో టెక్కలిలో పారామెడికల్ బోర్డు ఆధ్వర్యంలో టెక్కలి ఏరియా ఆసు పత్రిలో శిక్షణ ఇచ్చారు. ఆ తరువాత అధికారం లోకి వచ్చిన కిరణ్‌కుమార్‌రెడ్డి ఆర్‌ఎంపీ, పీఎంపీలకు పారామెడికల్ బోర్డు ఇస్తున్న శిక్షణను నిలిపివేశారు. దీంతో వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో సీఎం చంద్రబాబునాయుడు పాదయాత్ర సందర్భంగా పీఎంపీలు, ఆర్‌ఎంపీలు ఆయన్ను కలిసి సమస్యను వివరించారు. తాను అధికారంలోకి వస్తే పరిష్కరిస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. దీంతో ఇటీవల కాలంలో ఆర్‌ఎంపీ, పీఎంపీలను కమ్యూనిటీ పారామెడిక్స్‌గా గుర్తించాలని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్‌పై దపదపాలుగా సీఎం ఒత్తిడి తెచ్చారు. ఈ నేపథ్యంలో మంత్రి కామినేని, ఎంపీ రాయిపాటి సాంబశివరావు, ఎమ్మెల్సీ టి.జనార్ధన్, కమ్యూని టీ పారామెడిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాజా సిద్దార్ధ, కార్యదర్శి కె.గణపతి, అచ్చిరెడ్డి సమావేశమ య్యారు. ఎట్టకేలకు ముఖ్యమంత్రి ఆర్‌ఎంపీ, పీఎంపీలకు పారామెడికల్ బోర్డు శిక్షణ ఇచ్చేందుకు, కమ్యూనిటీ పారామెడిక్స్‌గా గుర్తించేం దుకు అంగీకరించారు. దీంతో ఒక్కసారిగా ఆర్‌ఎంపీ, పీఎంపీల్లో ఆనందం వెల్లివిరిసింది. ముఖ్యమంత్రి, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి తీసుకున్న ఈ నిర్ణయం హర్షనీయమని, కమ్యూనిటీ పారామెడికల్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టి.భాస్కరరావు, సత్తారు రాజశేఖరరావుతో పాటు ఉపాధ్యక్షుడు కూర్మారావు, ఏరియా కమిటీ సభ్యులు రాజ కృతజ్ఞతలు చెప్పారు.


మత్స్యశాఖ అధికారులతో మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో

ఏజెన్సీలో మత్స్యసంపద అభివృద్ధికి చర్యలు

● ఐటీడీఏ పీవో శివశంకర్

సీతంపేట: ఏజెన్సీ ప్రాంతంలో మత్స్యసంపదను పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు ఐటీడీఏ పీవో ఎల్.శివశంకర్ తెలిపారు. మంగళవారం ఐటీడీఏ కార్యాలయంలో మత్స్యశాఖ అభివృద్ధి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఐటీడీఏ పరిధిలో వంద హెక్టార్ల విస్తీర్ణంలోని చెరువుల్లో రెండు లక్షల చేప పిల్లల పెంపకం పెంపకానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అవసరమైన చెరువులను గుర్తించాలని మత్స్యశాఖ అభివృద్ధి అధికారులకు సూచించారు. ఒక్కొక్క చేపపిల్లను రూ.1.25పైసలకు మత్స్యశాఖ నుంచి ఐటీడీఏకు సరఫరా చేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నట్టు తెలిపారు. 20 మండలాల పరిధిలోని గిరిజనులంద రికీ ఈ చేప పిల్లలను పంపిణీ చేయాలని ఆదేశించారు. చేప పిల్లలు అవసరమైన మత్స్యకారులు మరిన్ని వివరాలకు 18004259855 నెంబర్‌కు ఫోన్ చేసి సంప్రదించాలని పీవో తెలిపారు. పాలకొండ మండలం ఎం.సింగుపురంలోని చేపల చెరువు గిరిజనులకు చెందే విధంగా చూస్తామన్నారు. కార్యక్రమంలో మత్స్యశాఖ జేడీ కృష్ణమూ ర్తి, ఏడీలు నిర్మలాకుమారి, శ్రీనివాసరావు, ఎఫ్‌డీవో గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

24 గంటలూ విద్యుత్ వెలుగులు

● తప్పుపట్టిన లైన్లను ఎప్పటికప్పుడు మార్చాలి ● జిల్లాలో పది సబ్‌స్టేషన్లు సిద్ధం ● ఏపీ ఈపీడీసీఎల్ సీఎండీ నాయక్


ఎర్రవరం సబ్‌స్టేషన్ రీడింగ్ పరిశీలిస్తున్న సీఎండీ నాయక్

రణస్థలం :రాష్ట్రంలోని ప్రతి గ్రామానికీ 24 గంటలూ విద్యుత్ సరఫరా చేయడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని ఏపీ ఈపీడీసీఎల్ సీఎండీ ఎంఎం నాయక్ తెలిపారు. మంగళవారం రణస్థలం, ఎర్రవరం విద్యుత్ సబ్‌స్టేషన్‌లను ఆయన పరిశీలించారు. ఎక్కువ పొడవు వైర్లు ఉన్న చోట ఏబీ స్విచ్‌లు ఏర్పాటు చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఎప్పటికప్పుడు విద్యుత్ లైన్ల కింద జంగిల్ క్లియరెన్స్ చేపట్టాలని ఆదేశించారు. వినియోగదారులకు నిత్యం సిబ్బంది అందుబాటులో ఉంటూ లైన్లు పర్యవేక్షిస్తుండాలని తెలిపారు. సముద్ర తీరప్రాంతాల్లో తుప్పుపట్టిన లైన్లను మార్చాలన్నారు. తాత్కాలిక మరమ్మతుల కోసం ఏటా రూ.లక్ష వరకూ ఖర్చు చేయవచ్చునని, దీనికోసం పై అధికారుల అనుమతి అవసరం లేదని స్పష్టం చేశారు. మండల కేంద్రాల్లో నెలకు అరగంటకు మించి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉండరాదని ఆదేశించారు. ఫిర్యాదులు వస్తే తక్షణమే స్పం దించి పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. రణస్థలంలో హైస్కూల్ భవనాల మీద నుంచి 33కేవీ లైన్ వెళ్తుందని స్థానిక విలేఖరులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. టీఎన్‌డీలో లైన్ మార్చాలని ఎస్‌ఈ డి.సత్యనారాయణకు ఆదేశించారు. జిల్లాలో 10 సబ్‌స్టేషన్లు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని స్పష్టం చేశారు. సిబ్బంది కొరతపై ప్రభుత్వానికి నివేదించామని త్వరలో భర్తీ చేస్తామని ఆయ న తెలిపారు. రావాడ, లెంకపేట, ఎర్రవరం, తెప్పలవలసకు వెళ్లే విద్యుత్ లైన్లను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీ ఈపీడీసీఎల్ డైరెక్టర్ బి.శశికుమార్, సీజీఎం పి.సత్యనారాయణ, ఏడీ మధు, ఏఈలు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్ అందించండి

బుడుమూరు (లావేరు): ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించాలని ఏపీ ఈపీడీసీఎల్ సీఎండీ ఎంఎం నాయక్ ఆ శాఖ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం బుడుమూరు విద్యుత్ ఉపకేంద్రాన్ని ఆయన సందర్శించారు. సరఫరాలో ఏమైనా సమస్యలుంటే ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని ఏఈ సురేష్‌కుమార్‌కు సూచించారు. కార్యక్రమంలో సీజీఎం సత్యనారాయణ, డైరెక్టర్ శేషుకుమార్, ఎస్‌ఈ డి.సత్యనారాయణ, డీఈ చలపతి, ఏడీఈ మధుకుమార్, ఏఈ జె.సురేష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

'బాబు పాలనపై నమ్మకం పోయింది'

● వైసీపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ధర్మాన


మాట్లాడుతున్న ధర్మాన

టెక్కలి:ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనపై ప్రజలకు నమ్మకం పోయిందని వైసీపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ధర్మాన ప్రసాదరావు అన్నారు. మంగళవారం స్థానిక ఆదిత్య కల్యాణ మండపంలో నియోజకవర్గ బూత్ కమిటీలతో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. టీడీపీ ప్రభుత్వం మోసాలు చేయడంలో నెంబర్-1 స్థాయికి చేరుకుందని, చౌకధరల దుకాణాలను ఒక్క బియ్యానికే పరిమితం చేసిందని ఆరోపించారు. మంత్రి అచ్చెన్నాయుడు వేయిస్తున్న సీసీ రోడ్లు ఆయనకు, వారి కార్యకర్తలకు పని కొస్తున్నాయని మండిపడ్డారు. వైసీపీ ఫ్లైవర్ నాయకుడు తమ్మినేని సీతారాం మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని అవినీతి మన రాష్ట్రంలో జరుగుతుందన్నారు. ఎన్నికల్లో బూత్ కమిటీలే కీలకమని, వైసీపీ కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లాలని సూచించారు. ప్రభుత్వ వైఫల్యాలు వివరిస్తుండాలని, అప్పుడే ప్రజలకు పార్టీపై విశ్వాసం కలుగుతుందన్నారు. సమావేశంలో వైసీపీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు చింతాడ మంజు, యువజన విభాగం అధ్యక్షుడు ప్రధాన రాజేంద్ర, టెక్కలి, పలాస నియోజకవర్గాల కన్వీనర్లు పేడాడ తిలక్, డాక్టర్ సీది అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

వంశధార నిర్వాసితులకు స్థలాల కేటాయింపు

● లాటరీ పద్ధతిలో అందించిన అధికారులు
● మెరుగైన సదుపాయాలు కల్పిస్తాం: డీపీవో


లాటరీ పద్ధతిలో స్థలాలు మంజూరు చేస్తున్న రెవెన్యూ అధికారులు

హిరమండలం: హిరమండలంలోని బ్యారేజి సెంటర్ వంశధార నిర్వాసితులకు మంగళవారం లాటరీ పద్ధతి ద్వారా పునరావాస స్థలాలను కేటాయించారు. పాలకొండ ఆర్డీవో గున్నయ్య సమక్షంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయంలలో లాటరీ నిర్వహించారు. హిల్ కాలనీ వద్ద కేటాయించిన పునరావాస కాలనీలో దుకాణం, ఇల్లు కింద స్థలాలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ, బ్యారేజి సెంటర్‌లో దుకాణం, ఇల్లు కలిగిన నిర్వాసిత కుటుంబాలను 48 మందిని గుర్తించామన్నారు. వీరిలో ఒకరు పరిహారం కోసం దరఖాస్తు చెసుకున్నారని, మరొకరికి ఇప్పటికే పునరావసం స్థలం కేటాయించామని చెప్పారు. మిగిలిన 46 మంది కోరిక మేరకు కాలనీలో ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న 33 స్థలాలను లాటరీ పద్ధతిలో పంపిణీ చేశామని తెలిపారు. మిగిలిన 13కుటుంబాలకు పునరావసం కింద స్థలానికి బదులు నష్టపరిహారం చెల్లిస్తామన్నారు. అలాగే ఇల్లు మాత్రమే కలిగిన కుటుంబాలు 22 ఉండగా వీరిలో 16 మందికి లాటరీ పద్ధతిలో స్థలాలు కేటాయించామని, మిగిలిన వారికి నష్టపరిహారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ కాళీప్రసాదరావు, ఆర్ఐ గౌరీశంకరరావు పాల్గొన్నారు.

మెరుగైన మౌలిక సదుపాయాలు

వంశధార నిర్వాసితుల కోసం కేటాయించిన పునరావాస కాలనీల్లో మెరుగైన మౌళిక సదుపాయాలు కల్పిస్తామని జిల్లా పంచాయతీ అధికారి కోటేశ్వరరావు చెప్పారు. మంగళవారం సుభలై, హిల్‌కాలనీలోని పునరావాస కాలనీలను పరిశీలించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు తాగునీరు, విద్యుత్, రహదారి, డ్రైనేజి వంటి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నివేదిక తయారు చేస్తున్నామన్నారు.

జాతీయ బేస్‌బాల్ పోటీలకు కరవంజ విద్యార్థిని


టెంక శిరీష

కరవంజ (జలుమూరు): మచిలీపట్నంలో నిర్వహించనున్న జాతీయస్థాయి బేస్‌బాల్ పోటీలకు కరవంజ మోడల్ స్కూల్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థిని టెంక శిరీష ఎంపికయ్యింది. ఈ నెల 18 నుంచి 20 వరకు కడప జిల్లా జమ్మలమడుగులో జరిగిన రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీల్లో శిరీష సత్తాచాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యింది. గుండువలసకు చెందిన శిరీషను ప్రిన్సిపాల్ బాలమురళీకృష్ణ, పీడీ వినోద్‌కుమార్, కరవంజ సర్పంచ్ జుత్తు అప్పలనాయుడు, తండ్రి కృష్ణారావు అభినందించారు.

కమలేష్‌చంద్ర కమిటీ సూచనలు అమలు చేయండి

● జీడీఎస్ రాష్ట్ర నాయకుడు ఉరిటి


మాట్లాడుతున్న శశిభూషణరావు

పొందూరు: దశాబ్దాలుగా చాలీచాలని జీతాలతో నెట్టుకొస్తున్న గ్రామీణతపాలా ఉద్యోగులపై కేంద్ర ప్రభుత్వం మొసలికన్నీరు కారుస్తోందని జీడీఎస్ ఉద్యోగుల రాష్ట్ర నిర్మాణ కార్యదర్శి ఉరిటి శశిభూషణరావు ఆరోపించారు. మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. కమలేష్‌చంద్ర కమిటీ సూచనల మేరకు తక్షణమే జీతాలు పెంచడంతో పాటు సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో 568 మంది జీడీఎస్ సిబ్బంది స్థితిగతులను మార్చేందుకు పోరాటం మరింత ఉధృతం చేస్తున్నట్టు తెలిపారు. దీనికి సిబ్బంది ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. తపాలాశాఖకు వెన్నుముకలా పనిచేస్తున్న జీడీఎస్ ఉద్యోగులపై కేంద్రానికి కనికరం లేకపోవడం శోచనీయమన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎస్.ప్రసాదరావు, ఎ.ప్రవీణ్‌కుమార్, ఎన్.నర్సింహమూర్తి, రాము, కేవీ రత్నం, ఎన్.పీత్రో, తదితరులు పాల్గొన్నారు.



ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వద్దు మట్టే ముద్దు

హాయ్..
జ్ఞాపకం ఉన్నానా..
ఉంటాను లెండి..
అయినా చెబుతున్నాను.. నాపేరు గణపయ్య..
మా అమ్మ, నాన్నల అంగీకారంతో దేశ పర్యటనకు బయలుదేరా..
భాద్రపద మాసం వచ్చిందని అందరూ ఒకటే హడావుడిగా ఉన్నారు..
గణపతి విగ్రహాల తయారీలో కళాకారులు నిమగ్నమయ్యారు..
ఒక్కో దగ్గర ఒక్కో విధంగా.. ఎక్కువగా పెద్ద పెద్ద విగ్రహాల తయారీని గమనించాను..
ఈ విగ్రహాలు దేనితో తయారు చేస్తారని నా బంటు (మూషికం)ను అడిగా..
అదేదో.. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ పదార్థమట.. దానికి విపరీతమైన రంగులు పూస్తున్నారు..
విగ్రహాలు చూసి చాలా అందంగా ఉన్నాయని ఎంతో ఆనందపడ్డా..
అయితే అక్కడే నా ఆనందం ఎంతసేపో నిలువ లేదు..
ఈ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వల్ల పర్యావరణానికి విఘాతం కలుగుతుందని..
భూమిలో కలవడం అసాధ్యమని..
రసాయన రంగుల వల్ల కూడా జలచరాలతో పాటు మానవులు మృత్యువాత పడతారని.. తెలుసుకున్నా!
గతంలోనూ ఓ పర్యాయం హుస్సేన్ సాగర్‌లో విగ్రహాలు నీటిలో కలవకపోవడం జ్ఞాపకం వచ్చింది..
ఒక్కసారి నాలో ఏదో తెలియని ఆందోళన.. ఈ పదార్థాలతో ఎంత నష్టమా అని ఆలోచించా..
దీనికి మరో మార్గం లేదా అని నాలో నేను మథనపడ్డా..
మా అమ్మను సంప్రదిస్తే మట్టితో చేసే విగ్రహానికి పూజ చేస్తే బాగుంటుందని సలహా ఇచ్చింది..
ఇప్పుడు ప్రకటిస్తున్నా.. మట్టి విగ్రహాలనే ఉపయోగించాలని..
నా భక్తులు ఈ విషయాన్ని గమనించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిస్తున్నా..
'ప్లాస్టర్ ఆఫ్ వద్దు.. మట్టి గణపతి ముద్దు'..
ఇదే నినాదంతో నా యాత్రలో ప్రచారం చేస్తున్నా..
నా భక్తులైన మీరందరూ
ఇదే నినాదంతో ముందుకు సాగాలని కోరుతున్నా...
ఇట్లు
మీ విఘ్నాలు తొలగించే..
గణనాథుడు

- శ్రీకాకుళం డెస్క్

విందాం నేర్చుకుందాం!

- పునఃప్రారంభమైన రేడియో పాఠాలు
- జిల్లాలో 1934 ప్రాథమిక పాఠశాలల్లో అమలు
- నవంబరు 21 వరకూ షెడ్యూల్
- అధికారుల పర్యవేక్షణతోనే ప్రయోజనం



● గుణాత్మక విద్యను అందించడానికి ప్రభుత్వం వినూత్న పథకాలు తీసుకొస్తోంది. దీనిలో భాగంగా చిన్నారులకు వినోదంతో పాటు విజ్ఞానాన్ని అందించి, వారిలో సృజనాత్మకత పెంపొందించాలన్న లక్ష్యంతో రేడియో పాఠాలు అమలుచేస్తోంది. సర్వశిక్ష అభియాన్ ఆధ్వర్యంలో అన్ని ప్రాథమిక పాఠశాలల్లో 'విందాం...నేర్చుకుందాం' పేరుతో ప్రారంభమైన రేడియో పాఠాలు విద్యార్థుల్లో ఆసక్తిని పెంచాయి. వారిలో అభ్యసన స్థాయిని పెంచడంలోనూ తోడ్పడుతున్నాయి. మొదటి విడతగా 3-5 తరగతులకు ప్రణాళిక విడుదల చేశారు. ఇందులో కథలు, ఆటపాటలతో కూడిన విద్య కావడంతో విద్యార్థులు రేడియో పాఠాలను శ్రద్ధగా వినేవారు. అయితే పలు కారణాలతో ఏ ఏడాది ఆలస్యంగానైనా ప్రసారాలను పునరుద్ధరించడంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

(శ్రీకాకుళం సిటీ)

రేడియో పాఠాలకు సంబంధించి రాష్ట్ర విద్యాశాఖ సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అందుబాటులోకి తీసుకొచ్చింది. దీని ప్రకారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆగస్టు 21 నుంచి నవంబర్ 21న వరకూ ఏకధాటిగా 53 రోజుల పాటు (సెలవులు మినహాయింపు) రేడియో ప్రసారాలు వస్తాయి. ఈ విద్యాసంవత్సరానికి సంబంధించిన రేడియో ప్రసారాల ప్రణాళికను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇంటర్నెట్‌లో డౌన్‌లోడ్ చేసుకుని



చిన్నారులకు చైతన్యపర్చాల్సి ఉంటుంది. పాఠశాలల్లో రేడియోలు పనిచేస్తున్నాయా లేదా సరిచూసుకుని ఒకవేళ పనిచేయకపోతే వెంటనే పాఠశాల నిధులతో మరమ్మతులు చేయించి అందుబాటులోకి తీసుకురావాలన్న ఆదేశాలున్నాయి.

రోజూ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల నుంచి ఇద్దరు ఉపాధ్యాయులను ఎంపికచేసి ప్రణాళిక ప్రకారం సకాలంలో రేడియో ప్రసారాలు జరిగేలా చర్యలు తీసుకోవాలి. అధికారుల తనిఖీ సమయంలో రేడియో పాఠాలపై ప్రతి నెలా ఐదుగురు ప్రాథమిక పాఠశాల విద్యార్థుల అభిప్రాయాలను సేకరించి నివేదికలు పంపాలి. ప్రభుత్వ పరిధిలో 1934 ప్రాథమిక పాఠశాలల్లో దాదాపు లక్షన్నర మంది చదువుతున్నారు. వీరిలో మొదటి విడతగా మూడు నుంచి ఐదో తరగతి విద్యార్థులకు విందాం...నేర్చుకుందాం రేడియో ప్రసారాలను ప్రారంభిస్తున్నారు. సోమవారం నుంచి శుక్రవారం వరకూ ఉదయం 11 గంటల నుంచి 11.30 గంటల వరకూ ఆల్‌ఇండియా రేడియో స్టేషన్ నుంచి చిన్నారులకు నిర్దేశించి ప్రసారం చేయడానికి ప్రసార భారతితో ఒప్పందం కుదుర్చుకున్నారు.

తప్పకుండా వినిపించాలి

ప్రతి పాఠశాలలో విద్యార్థులకు రేడియో పాఠాలు తప్పకుండా వినిపించాలి. సంబంధిత ఉపాధ్యాయులు, సిబ్బంది నిర్లక్ష్యం వహించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. నిర్దేశించిన ప్రణాళిక సమయంలో ఆకస్మిక తనిఖీలు చేపడతాం. ఏ పాఠశాలలోనైనా రేడియో లేకపోయినా, విద్యార్థులకు వినిపించకపోయినా చర్యలు తప్పవు.

- ఎస్.త్రినాథరావు, ప్రాజెక్టు అధికారి, సర్వశిక్ష అభియాన్

విద్యార్థుల్లో ఆసక్తి

రేడియో పాఠాలు సులువుగా అర్థమవుతుండడంతో విద్యార్థులు ఆసక్తి కనబరుస్తున్నారు. మధ్యలో ప్రసారాలు లేకపోవడంతో కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయి. ఏదేమైనా రేడియో పాఠాలను పునఃప్రారంభించడంతో విద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలగనుంది. వారిలో ఉన్న సృజనాత్మకత వెలికి తీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయి.

-సన్నశెట్టి రాజశేఖర్, ఏపీటీఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు

● పాఠాల ప్రణాళిక ఇలా....

ఈ నెల 21న మొదటి రోజు సోమవారం వినాయక చవితి విశిష్టత 22న ఆంగ్లం గురించి వివరించారు. 23న పరిసరాల విజ్ఞానం, 24న ఎంత గొప్ప, 28న గోపిడప్ప, 29న ఆంగ్లం, 30న జంతువులు-నివాసాలు, 31న స్మార్ట్ టేబుల్స్ గురించి తెలియజేయనున్నారు. సెప్టెంబర్ 1న టీటీపీ, 4న సహకారం, 5న ఎలుక విందు, 7న ఆవరణాలు-ప్రహరీలు, 8న కలిసివుంటే కలదు సుఖం, స్నేహం, 11న కూడిక, 12న లెర్నింగ్ ఇంగ్లీష్ ఫన్, 13న మనచుట్టూ ఉండే మొక్కలు, 14న మనం ఏమేం తింటాం, 15న చిలక పలుకు, తృప్తి, 18న మానవభాగాలు-సమావన సమూహాలు, 19న మనసుంటే మార్గముంటుంది వంటి కార్యక్రమాల గురించి వివరించనున్నారు. అక్టోబర్ 3న టీటీపీ, 4న తీసివేత, 5న ఇంగ్లీష్ లెర్నింగ్ ఫన్, 6న మనం ఏం తిన్నాం, 9న అన్నం, 10న టీటీపీ, 11న ఇంగ్లీష్, 12న జెండా వెంకయ్య, 13న మన గ్రామం, 16న చిలుక సందేశం, టీటీపీ, మోరల్ స్టోరీ, 26న పెద్ద సంఖ్యలు, 27న ఇంగ్లీష్, 30న టీటీపీ, మోరల్ స్టోరీ, అటాడుకుందాం, 31న నీడ ఖరీదు గురించి తెలియజేస్తారు. నవంబరు 2న ఇంగ్లీష్, 3న ప్రభుత్వ సంస్థలు, 6న గుణకారం, 7న టీటీపీ, మోరల్ స్టోరీ, 8న మన గ్రామం, 9న ఇంగ్లీష్, 10న టీటీపీ, 13న మార్పు, 15న పుస్తకాలు, 16న ఎలా జోడిద్దాం, 17న టీటీపీ, 20న వినండి, 21న ఇంగ్లీష్ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

అటకెక్కిన మీనా ప్రపంచం....

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో 'మీనా దునియా' పేరిట ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకుని రాజీవ్ విద్యామిషన్ (సర్వశిక్ష అభియాన్) ఉమ్మడి రాష్ట్రంలో 2012-13 విద్యాసంవత్సరంలో మీనా ప్రపంచం కార్యక్రమాలను ప్రారంభించింది. 6,7,8 తరగతి విద్యార్థులకు ఉత్తేజపర్చడానికి అనేక అంశాలు జోడించారు. పిల్లల్లో ఆత్మస్థైర్యం పెంపొందించడం, సాధికారిత సాధించడం, పాఠశాలకు గైర్హాజరు కాకుండా చూడడం దీని ముఖ్య ఉద్దేశంగా ఉండేది. అప్పట్లో ప్రసారాల కార్యక్రమాల అమలుకు విద్యార్థుల సంఖ్యను బట్టి ఒకటి నుంచి మూడు రేడియోల వరకూ కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమం కనుమరుగు కావడంతో అవి మూలనపడ్డాయి. రేడియో పాఠాలు ప్రసారం కాకపోవడంతో పలు పాఠశాలల్లో రేడియోలను అటకెక్కించారు. కొన్ని పాఠశాలల్లో మరమ్మతులకు గురయ్యాయి. వాటి స్థానంలో కొత్తవి కొనుగోలు చేయలేదు. ప్రారంభంలో 1-5 తరగతులకు 'విందాం-నేర్చుకుందాం', 6-8 తరగతులకు మీనా ప్రపంచం నిర్వహించారు. కొన్ని రోజుల పాటు ఈ కార్యక్రమాలను నిలుపుదల చేయడంతో విద్యార్థులు కొంతవరకూ ఇబ్బందులు పడ్డారు. ఇప్పుడు రేడియో ప్రసారాలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో ఎన్ని పాఠశాలల్లో వినియోగించుకుంటారనేది ప్రశ్నార్థకంగా మారింది. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఉపాధ్యాయులు శతశాతం రేడియో పాఠాలను వినిపిస్తేనే కార్యక్రమం లక్ష్యం నెరవేరుతుంది.

పర్యావరణ గణపతులు



స్వచ్ఛభారత్‌లో భాగంగా పట్టణంలో పర్యావరణ ప్రేమికులు ఏర్పాటు చేసిన మట్టి గణపతుల విగ్రహాలు స్థానికులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చెట్ల రూపంలో కేవలం మట్టితోనే గణపతులను తయారు చేయించి పర్యావరణాన్ని కాపాడాలనే సందేశం ఇచ్చారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలతో వాతావరణం కలుషితమవుతుందని, మట్టి గణనాథుల ప్రతిమలనే వాడి పర్యావరణాన్ని రక్షించాలని వారు సూచించారు. కాగా మొక్క, చెట్టు రూపంలో ఉన్న ఈ విగ్రహాలను కోల్‌కత్తాకు చెందిన కళాకారులు రూపొందించారు.

- పలాస





డీఎంహెచ్‌వో కార్యాలయం

- 104వాహనాల మరమ్మతుల పేరిట దొంగపత్రాలు
- ఆర్టీవో సంతకం ఫోర్జరీ
- పసిగట్టేసిన జేసీ-2
- విచారణకు ఆదేశించి ఏడాదిన్నర పూర్తి
- అయినా చర్యలు శూన్యం



చర్యలెప్పుడో?

శ్రీకాకుళం,ఆంధ్రజ్యోతి : జిల్లాలో 104 వాహనాల మరమ్మతుల పేరిట లక్షలాది రూపాయలను కాజేసేందుకు కొందరు యత్నించిన సంగతి తెలిసిందే. ఇందుకోసం మరో శాఖ అధికారుల సంతకాన్నే ఫోర్జరీ చేసేసి చివరకు ఉన్నతాధికారుల పరిశీలనలో అడ్డంగా దొరికిపోయారు. ఇది జరిగి ఏడాదిన్నర కావస్తోంది. విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని జేసీ-2 రజనీకాంతారావు ఆదేశించినా చర్యలు మాత్రం శూన్యం.

జిల్లాలో 104కు చెందిన 19వాహనాల మరమ్మతులకు గురయ్యాయని, ఇందుకు గాను రూ. 3లక్షలు పైబడి ఖర్చు అవుతుందని జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయంలో కొందరు ప్రత్యేకంగా ఒక ఫైల్‌ను సిద్ధంచేసేశారు. ప్రభుత్వ వాహనాల మరమ్మతుల విషయం కావడంతో తప్పనిసరిగా వాహనాలను రోడ్డు రవాణాఅధికారి(ఆర్టీవో)వ్యక్తిగతంగా పరిశీలించాల్సి ఉంది. మరమ్మతుల కోసం రూ. 3లక్షలు పైబడి ఖర్చుచేయాల్సిఉంటుందని నిర్ధారించేందుకు గాను ఆర్టీవో సంబంధిత ఫైల్‌పై కౌంటర్ సైన్ చేయాల్సిఉంటుంది. అయితే నిధులు కాజేసేందుకు గాను ఆఫైల్ సిద్ధం చేసిన సిబ్బందే ఏకంగా ఆర్టీవో సంతకాన్ని ఫోర్జరీ చేసేశారు. ఆతర్వాత ఫైల్‌ను జేసీ2 రజనీకాంతరావు వద్దకు పంపించారు. అయితే వాహనాల మరమ్మతుల విషయమంతా గందరగోళంగా ఉండడం, కౌంటర్‌సైన్ కూడా అనుమానంగా ఉండడంతో తిరిగి ఆ ఫైల్‌ను ఆయన ఆర్టీవోకు పంపారు. ఇందులో ఉన్నది తన సంతకం కాదని ఆర్టీవో ధ్రువీకరించేయడంతో ఇదంతా రూ. 3లక్షలు కాజేసేందుకు వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది పన్నాగంగా గుర్తించారు. సంబంధిత ఫైల్‌ను వెనుకకు పంపేశారు. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి సంతకాలను ఫోర్జరీ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని జేసీ-2 అప్పటి జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డా. శ్యామలను ఆదేశించారు. అయితే చర్యలు మాత్రం శూన్యం. ఆతర్వాత వాహనాల మరమ్మతుల బాధ్యతను ప్రభుత్వం ప్రయివేట్ ఏజెన్సీలకు అప్పగించేశారు. దీంతో సంతకాలను ఫోర్జరీ చేసిన వారు సేఫ్ అయ్యారు. ఇదంతా జరిగి ఏడాదిన్నర కావస్తున్నా.. శాఖాపరంగా చర్యలు తీసుకునేందుకు ఏ అధికారి సాహసించలేదు. కొద్దినెలల తర్వాత డీఎంహెచ్‌వో శ్యామల గుంటూరుకు బదిలీఅయ్యారు. దీంతో ఈ విషయం మరుగున పడిపోయింది. ఇదిలా ఉండగా ఇటీవలే ఏసీబీ జిల్లా వైద్యఆరోగ్యశాఖపై దృష్టిసారించింది. సంతకాలను ఫోర్జరరీచేసిన వారిపై చర్యలు తీసుకోలేదంటూ సంబంధిత ఫైల్‌తో సహా ఏసీబీకి వైద్యఆరోగ్యశాఖ ఉద్యోగుల సంఘం నాయకులు చేరవేసినట్లు సమాచారం. దీనిపై ప్రస్తుత డీఎంహెచ్‌వో డా. తిరుపతిరావు కూడా దృష్టిసారించారు.

లీకులు.. ప్రమాదకరంగా తీగలు

-ఇదీ మడ్డువలస రిజర్వాయర్ పరిస్థితి

వంగర: అధికారుల నిర్లక్ష్యం కారణంగా మడ్డువలస రిజర్వాయర్ పరిస్థితి అధ్వానంగా మారింది. నిత్యం లీకులతో పాటు విద్యుత్ లూప్ కనెక్షన్లు అటు రైతులు, ఇటు సందర్శకులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. కొద్దిపాటి ఇన్‌ఫ్లో సైతం ప్రధాన గేట్ల లీకుల ద్వారా కిందికి పోవడంతో అన్నదాతలు మరింతగా ఆందోళన చెందుతున్నారు.

ప్రధాన గేట్లు 7, 9, 5, 3 నుంచి రోజూ నీరు వృథాగా నదిలోకి పోతున్నా.. పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. పదోనెంబరు గేటు పూర్తిగా పనిచేయకపోగా, ఒకటో నెంబరు గేటు మోటారు పనిచేయని పరిస్థితి. ఈ గేట్లకు వెళ్లే విద్యుత్ తీగలు కూడా చేతికందే ఎత్తులో ఉండడంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని సందర్శకులు భయాందోళన చెందుతున్నారు. ఎంతో ప్రాధాన్యత కలిగిన రిజర్వాయర్ ప్రాంగణంలో నిత్యం ఒక ఏఈ, ఎలక్ట్రీషియన్, ఫోర్‌మెన్‌తో పాటు మరో ఇద్దరు నాలు గో తరగతి ఉద్యోగులు, విధుల్లో ఉండాల్సి ఉంది. అయితే ఎవరూ ఈ పొలిమేరల్లో కనిపించకపోవడం గమనార్హం.

ఈ విషయమై డీఈ గణేష్ వద్ద 'ఆంధ్రజ్యోతి' ప్రస్తావించగా, అక్కడ సిబ్బంది ఏఈతో పాటు మరో ముగ్గురు విధుల్లో ఉన్నారని.. వారు ఎక్కడికి వెళ్లారో ఫోన్ చేస్తానని తెలిపారు. విధుల్లో లేనట్లు రుజువైతే చర్యలు తీసుకుంటానని ఆయన ఈ సందర్భంగా చెప్పారు.



లీకుల ద్వారా పోతున్న మడ్డువలస నీరు (ఇన్‌సెట్లో) లూపు విద్యుత్ లైన్ ఇలా..



ఐపీ కార్యాలయానికి తాళం వేసిన దృశ్యం

మూడేళ్ల క్రితం నవంబరు 29 ఏ వారమవుతుంది?

మెంటల్ ఎబిలిటీ



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

1. ఒక కోడ్ భాషలో PEACEను FEDIUగా రాశారు. అదే కోడ్‌లో FAITH ను ఎలా రాస్తారు?
ఎ) IVLEK బి) KLEVI
సి) EIKLK డి) ఏదీకాదు

2. ఒక కోడ్‌లో GENIUSను TVJOFHగా రాశారు. అదే కోడ్‌లో NATUREను ఎలా రాస్తారు?
ఎ) OBUSVF బి) FSVUBO
సి) UBOVFS డి) ఏదీకాదు

3. ఒక కోడ్‌లో GOODను 76గా రాశారు. అదే కోడ్‌లో HEARను ఎలా రాస్తారు?
ఎ) 67 బి) 58 సి) 49 డి) ఏదీకాదు

4. ఒక కోడ్‌లో STUDENTను FPWDRRRగా రాశారు. అదే కోడ్‌లో TEACHERను ఎలా రాస్తారు?
ఎ) XCUGISC బి) SCXCUGI
సి) IGUCSCX డి) ఏదీకాదు

(5 - 7) ఒక కోడ్ భాషలో
nic sac tic అంటే all are good
sac mic mec అంటే good luck people
tic mec rac అంటే all people nice
పై కోడ్ భాష ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి.

5. sac నకు సరైన కోడ్?
ఎ) good బి) luck సి) are డి) ఏదీకాదు

6. rac నకు సరైన కోడ్?
ఎ) luck బి) nice సి) all డి) people

7. mec నకు సరైన కోడ్?
ఎ) all బి)good సి)people డి) luck

8. 10, 5.5, 6.5, 15, 64, ------
ఎ) 520 బి) 256 సి) 128 డి) 156

9. 600, 120, 30, 10, 5, ------
ఎ) 6 బి) 8 సి) 4 డి) 5

10. 68, 14, 85, 13, 93, 12, 89, ----
ఎ) 15 బి) 16 సి) 17 డి) 18

11. 5, 6, 11, 17, 28, 45, ------
ఎ) 73 బి) 75 సి) 78 డి) 81

(12 - 14) భిన్నమైన దానిని తెలపండి?

12. ఎ) LOP బి) KPO సి) TGW డి) IRM

13. ఎ) 347 బి) 819 సి) 628 డి) 529


14. ఎ) రాగి బి) తగరం సి) తుత్తినాగం డి) జింక్

15. FAME : GOCH :: KING : --------
ఎ) IPKM బి) IKMP సి) PMKI డి) ఏదీకాదు

16. గడియారంలో సమయం గం7.30నిలు అయింది. నిమిషాల ముల్లు ఈశాన్యాన్ని చూపిస్తోంది అనుకొంటే గంటల ముల్లు ఏ దిక్కును సూచిస్తుంది?
ఎ) పడమర బి) దక్షిణం సి) ఉత్తరం డి) తూర్పు

17. విజయ్ కాలేజీకి వెళ్లాలనుకొన్నాడు. అతను తన ఇంటి నుంచి బయలుదేరాడు. అతని ఇల్లు తూర్పున ఉంది. ఆ రోడ్డు కూడలికి వచ్చిన తరవాత ఎడమవైపున ఆడిటోరియం ఉంది. అతని ఇంటికి ఎదురు రోడ్డులో బ్యాంక్ ఉంది. అయితే కాలేజ్ ఏ దిశలో ఉంది?
ఎ) దక్షిణం బి) ఉత్తరం సి) పడమర డి) తూర్పు

18. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యని తెలపండి?




ఎ) 260 బి) 220 సి) 280 డి) 240

19. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యని తెలపండి?

L_8	N_4	M_{80}
M_4	L_3	N_{25}
N_6	M_8	?

ఎ) L_{100} బి) N_{80} సి) M_{60} డి) L_{120}

20. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్య?



ఎ) 172 బి) 186 సి) 144 డి) 196

21. ఫొటోలో ఉన్న ఒక వ్యక్తిని చూపిస్తూ అజయ్ ఇలా చెబుతున్నాడు. 'అతను నా తల్లి తండ్రికి ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్తకు కుమార్తె కొడుకు'. అయితే ఫొటోలోని వ్యక్తి అజయ్‌కు ఏమవుతాడు?
ఎ) మేనమామ బి) మేల్లుడు
సి) అల్లుడు డి) సోదరుడు

22. ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ అవినాష్ ఇలా చెబుతున్నారు. 'అతను నా తండ్రి తల్లికి ఏకైక కుమారుడి సోదరి భర్త భార్యకు ఏకైక సోదరుడు.' అయితే ఫొటో లోని వ్యక్తికి అవినాష్ ఏమవుతాడు?
ఎ) అల్లుడు బి) సోదరుడు సి) తండ్రి డి) కుమారుడు

23. AA, BE, FI, OO, -------------
ఎ) EU బి) EV సి)FU డి) FV

24. AZ, CX, FT, JN, --------------
ఎ) DE బి) OF సి) FO డి)EP

25. TE, SF, QI, NN, ----------
ఎ) JU బి) KU సి) IV డి) TV

26. a - c - cbc - b - ca - cbab - a -
ఎ) babacac బి) baaabcc
సి) abababcc డి) ఏదీకాదు

27. aab - dab - cdabc - d - bc - d
ఎ) abcdc బి) bcdcd సి) cbcad డి) ఏదీకాదు

28. వికాస్ దక్షిణానికి 7మీ. నడిచిన తరవాత ఎడమ వైపునకు తిరిగి 9 మీటర్లు నడిచాడు. చివరకు మరల కుడివైపునకు తిరిగి 5మీ. నడిచాడు. అయితే ఇప్పుడు వికాస్ బయలుదేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 15 మీ నైరుతి బి) 15 మీ వాయవ్యం
సి) 15 మీ ఆగ్నేయం డి) 15 మీ ఈశాన్యం

29. ఒక వరసలో అనిల్ కుడివైపునుంచి 24వ స్థానంలోను, ఎడమవైపునుంచి 17వ స్థానంలోను ఉన్నాడు. అదే వరసలో సునీల్ ఎడమవైపు నుంచి 26వ స్థానంలో ఉంటే కుడి వైపు నుంచి సునీల్ స్థానమెంత?
ఎ) 15 బి) 18 సి) 16 డి) 19

30. ఒక వరసలో నిశాంత్ కుడివైపునుంచి 18వ స్థానంలోను, ఎడమవైపు నుంచి 13వ స్థానం లోను ఉన్నాడు. అదే వరసలో నిరంజన్ తన కుడివైపునకు 5 స్థానాలు జరిగాడు ప్రస్తుతం అతను ఎడమవైపు నుంచి 22వ స్థానంలో ఉన్నట్లయితే కుడివైపు నుంచి నిరంజన్ మొదటి స్థానం ఎంత?
ఎ) 16 బి) 14 సి) 18 డి) ఏదీకాదు

31. ఇంటర్వ్యూని నిర్వహించడానికి మేనేజింగ్ డైరెక్టర్ గం. 10 కంటే 15 నిలు ముందుగా వచ్చారు. ఈ మేనేజింగ్ డైరెక్టర్, ఛైర్మన్ కంటే 30 నిలు ముందుగా వచ్చారు. ఛైర్మన్ ఇంటర్వ్యూ సమయం కంటే 45నిలు ముందు వచ్చారు. అయితే ఆయన ఏ సమయంలో ఇంటర్వ్యూ నిర్వహించదలచారు?
ఎ) గం. 11.00ని. బి) గం. 11.02ని.
సి) గం. 11.15 ని. డి) గం. 11.30ని.

32. అజయ్‌కు అతని తల్లిదండ్రుల పెళ్లి రోజు నవంబరు 11, 15ల మధ్య అని గుర్తు. అతని సోదరి ఆర్తికి నవంబరు 13, 17ల మధ్య అని గుర్తు. అయితే వారి తల్లి దండ్రుల పెళ్లి రోజు ఎప్పుడు?
ఎ) నవంబరు 15 బి) నవంబరు 13
సి) నవంబరు 14 డి) ఏదీకాదు

33. (36 X 1/4) of 4 ÷ 6 x 2 - 8+6ను సూక్ష్మీకరించండి?
ఎ) 36 బి) 10 సి) 42 డి) ఏదీకాదు

34. P అంటే ÷, Q అంటే x, R అంటే -, S అంటే + అయితే 36P4Q5R8S4 విలువ ఎంత?
ఎ) 41 బి) 39 సి) 45 డి) ఏదీకాదు

35. కింది వానిలో సరైన దానిని తెలపండి
ఎ) 18 ÷ 3 X 4 - 5 + 3 = 20
బి) 25 ÷ 5X 3 - 6 + 4 = 15
సి) 35 ÷ 7X 6 - 4 + 7 = 33 డి) ఏదీకాదు

36. SHIPCYS పదంలోని అక్షరాల స్థానాలను మార్చగా ఒక పార్యాంశం పేరు వస్తుంది. ఆ పేరులోని మొదటి అక్షరం ఏమిటి?
ఎ) H బి) P సి) I డి) ఏదీకాదు


37. కింది పదాలను నిఘంటువు ప్రకారం అమర్చిన తరవాత మధ్య ఏర్పడే పదాన్ని తెలపండి?
1. Mango 2. Music 3. Margin
4. Marble 5. Medium
ఎ) Music బి) Mango సి) Medium డి) Margin

38. ఈ రోజు నవంబరు 29 ఆదివారం. ఇది లీపు సంవత్సరమైతే మూడేళ్ల క్రితం నవంబరు 29 ఏ వారమవుతుంది?
ఎ) బుధవారం బి) గురువారం
సి) మంగళవారం డి) ఏదీకాదు

39. సెప్టెంబరు నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదే వారం వచ్చే తదుపరి నెల ఏది?
ఎ) నవంబరు బి) డిసెంబరు
సి) జనవరి డి) ఏదీకాదు

40. గడియారంలో సమయం గం.2.30 నిలు అయితే గంటల ముల్లు, నిముషాల ముల్లు మధ్య కోణమెంత?
ఎ) 100^0 బి) 90^0 సి) 105^0 డి) ఏదీకాదు

(41-45)



పై రేఖాచిత్రంలో దీర్ఘచతురస్రం భారతీయులను, వృత్తం సైనికులను, త్రిభుజం పురుషులను సూచిస్తుంది. పై రేఖాచిత్రం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

41. భారతీయులైన పురుషులను సూచించే అక్షరం?
ఎ) C బి) G సి) F డి) ఏదీకాదు

42. భారతీయ సైనికులను సూచించే అక్షరం?
ఎ) G బి) D సి) E డి) ఏదీకాదు

43. పురుషులైన భారతీయ సైనికులను సూచించే అక్షరం?
ఎ) C బి) F సి) D డి) ఏదీకాదు

44. భారతీయులను సూచించే అక్షరం?
ఎ) F బి) B సి) A డి) ఏదీకాదు

45. కేవలం సైనికులను సూచించే అక్షరం?
ఎ) B బి) D సి) E డి) ఏదీకాదు

46. అద్దంలో చూసినపుడు సమయం గం.4.20 నిలు. అయితే అసలు సమయం?
ఎ) గం.7.30ని బి) గం7.40ని
సి) గం.8.40ని డి) ఏదీకాదు

సమాధానాలు

		15) ఎ	23) ఎ	31) ఎ	39) బి
1) ఎ	8) ఎ	16) డి	24) బి	32) సి	40) సి
2) బి	9) డి	17) బి	25) ఎ	33) బి	41) సి
3) ఎ	10) సి	18) బి	26) బి	34) ఎ	42) బి
4) సి	11) ఎ	19) ఎ	27) సి	35) సి	43) ఎ
5) ఎ	12) సి	20) సి	28) సి	36) బి	44) బి
6) బి	13) డి	21) బి	29) ఎ	37) డి	45) సి
7) సి	14) సి	22) డి	30) బి	38) ఎ	46) బి

JOBS ఉద్యోగాలు

బిహెచ్ఇఎల్

భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్(బిహెచ్ఇఎల్)- టెక్నీషియన్ అప్రెంటిస్‌ల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 310
అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
క్యాంపస్: బిహెచ్ఇఎల్, ఇడిఎన్, బెంగళూరు
విభాగాలు: ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ మెకానికల్/ కంప్యూటర్ సైన్స్/ సివిల్/ మెకట్రానిక్ ఇంజనీరింగ్
అర్హత: 2015 జనవరి 1 నాటికి సంబంధిత విభాగంలో డిప్లొమా పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
వయసు: ఆగస్టు 1 నాటికి 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
ఇంటర్వ్యూలు ప్రారంభమయ్యాయి.
ఇంటర్వ్యూలు పూర్తయ్యే తేదీ: ఆగస్టు 31
వేదిక: Bharath Heavy Electricals Limited, Electronics Division, Mysuru Road, Bengaluru - 560026
వెబ్‌సైట్: www. bheledn.com
www.bheldn.com

ఐఐటి మద్రాస్

మద్రాస్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి)- జూనియర్ టెక్నీషియన్ కేడర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 32
పోస్టులు - ఖాళీలు: రిజిస్ట్రార్ 1, సిస్టమ్స్ ఇంజనీర్ 1, సెక్యూరిటీ ఆఫీసర్ 1, జూనియర్ ఇంజనీర్ 3, స్టాఫ్ నర్స్ 4, జూనియర్ టెక్నీషియన్ 12, జూనియర్ అసిస్టెంట్ 10
అర్హత: కనీసం 55 శాతం మార్కులతో ఎంఇ/ ఎంటెక్(కంప్యూటర్ సైన్స్) + ఎనిమిదేళ్ల అనుభవం ఉండాలి లేదా 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ(కంప్యూటర్ సైన్స్) + పదేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 27 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: రిటెన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
దరఖాస్తు హార్డ్ కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
చిరునామా: The Assistant Registrar, Recruitment Section, Admin. Building(First Floor), IIT Madras, Chennai - 600036
వెబ్‌సైట్: www.recruit.iitm.ac.in

డిఆర్‌డిఒ

డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్‌డిఒ)- జూనియర్ రీసెర్చ్ ఫెలోల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 11
అర్హత: ఫస్ట్ క్లాస్ మార్కులతో పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిగ్రీ ఇన్ సైకాలజీ ఉత్తీర్ణత + నెట్ అర్హత పొంది ఉండాలి.
వయసు: 28 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: మొదటి రెండేళ్లు నెలకు రూ.25,000 మూడో ఏడాది నెలకు రూ.28,000 ఇస్తారు. హెచ్ఆర్ఏ + మెడికల్ ఫెసిలిటీస్ తోపాటు కంటింజెన్సీ గ్రాంట్ కింద ఏడాదికి రూ.15000 ఇస్తారు.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తుతోపాటు రూ.10ల ఇండియన్ పోస్టల్ ఆర్డర్‌ను జతచేసి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
చిరునామా: Director DIPR, Lucknow Road, Timarpur, Delhi - 110054

గోవధ నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?

ఆదేశిక సూత్రాలు

1. **ఆదేశిక సూత్రాలను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశం నుంచి స్వీకరించారు?**
ఎ) ఐర్లాండ్ బి) అమెరికా సి) బ్రిటన్ డి) రష్యా
2. **ఆదేశిక సూత్రాల ముఖ్య లక్ష్యం?**
ఎ) సామ్యవాద వ్యవస్థను ఏర్పాటు చేయడం
బి) సంక్షేమ రాజ్యస్థాపన(లేదా) శ్రేయోరాజ్య స్థాపన
సి) పెట్టుబడిదారి వ్యవస్థను రూపొందించడం
డి) కమ్యూనిస్ట్ వ్యవస్థను రూపొందించడం
3. **ఆదేశిక సూత్రాలను ఐర్లాండ్ ఏ దేశం నుంచి స్వీకరించింది?**
ఎ) రోమ్ బి) అమెరికా సి) స్పెయిన్ డి) రష్యా
4. **ఆదేశిక సూత్రాలను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?**
ఎ) రెండో భాగం 5 నుంచి 11 ఆర్టికల్ వరకు
బి) మూడో భాగం 12 నుంచి 35 ఆర్టికల్ వరకు
సి) నాలుగో భాగం 36 నుంచి 51 ఆర్టికల్ వరకు
డి) 4(ఎ) భాగం, 51(ఎ) ఆర్టికల్
5. **ప్రభుత్వ విధానాలను రూపొందించడం, వాటిని అమలులో వేటిని ప్రాథమికాలుగా భావిస్తారు?**
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు
6. **ఆదేశిక సూత్రాలకు చట్ట సంరక్షణ లేదు, వీటిని కోర్టుల ద్వారా అమలు పరచడానికి వీలు లేదు అని తెలిపే అధికరణం?**
ఎ) 36వ బి) 37వ సి) 38వ డి) 39వ
7. **మన రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు వేటి ప్రభావ ఫలితం?**
ఎ) సామ్యవాద భావాలు బి) ప్రాథమిక హక్కులు
సి) ప్రాథమిక విధులు డి) పైవన్నీ
8. **మన రాజ్యాంగ పీఠికలో 'సామ్యవాద' అనే పదాన్ని ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా చేర్చారు?**
ఎ) 1956, 7వ రాజ్యాంగ సవరణ
బి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
సి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
9. **సామ్యవాదాన్ని అమలుచేయడానికి రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలు?**
ఎ) విధివిధానాలు బి) ప్రాథమిక విధులు
సి) ప్రాథమిక హక్కులు డి) ఆదేశిక సూత్రాలు
10. **ఆదేశిక సూత్రాలను ఏ ప్రభుత్వమైనా విస్మరిస్తే వారు ఎన్నికల కాలంలో ప్రజల ముందు జవాబుదారిగా నిలవాల్సి ఉంటుందని వ్యాఖ్యానించింది?**
ఎ) గాంధీ బి) నెహ్రూ సి) పటేల్
డి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
11. **ఆదేశిక సూత్రాలు రాజ్యాంగ ప్రవేశికలో ఉదహరించిన ఆశయాలను పోలి ఉంటాయని అన్నది?**
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బి) బి.ఎన్.రావు
సి) ఎన్.గోపాలస్వామి డి) గాంధీజీ
12. **ఆదేశిక సూత్రాలు శాసన వ్యవస్థకు కరదీపం వంటివని పేర్కొనది?**
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బి) ఎన్.గోపాలస్వామి
సి) ఎం.సి.సెతల్వాడ్ డి) ఎవరూ కాదు
13. **ఆదేశిక సూత్రాలను వాస్తవమైన మానసిక ప్రవృత్తుల చెత్తకుండీ అని ఎవరు అన్నారు?**
ఎ) ఎం.సి.సెతల్వాడ్ బి) కె.ఎం.మున్షీ
సి) ఎం.సి.చాగ్లా
డి) ఎన్.గోపాలస్వామి అయ్యంగార్
14. **భారత ప్రభుత్వం నిర్దేశిక నియమాలను నిజాయతీగా అమలుచేస్తే భారతదేశం ఒక భూతల స్వర్గం అవుతుందని పేర్కొనది?**
ఎ) గాంధీ బి) ఎం.సి.చాగ్లా
సి) అంబేద్కర్ డి) ఎం.సి.సెతల్వాడ్
15. **బలహీనవర్గాల విద్య, ఆర్థిక స్థితిగతులు మెరుగుదల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపే నిబంధన?**
ఎ) 44వ బి) 45వ సి) 46వ డి) 47వ
16. **ఆదేశిక సూత్రాల్లో ఏ అధికరణం గ్రామపంచా యతీల ఏర్పాటును సూచిస్తుంది?**
ఎ) 40 బి) 41 సి) 42 డి) 43
17. **స్త్రీ, పురుషులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలి అని ఏ అధికరణం తెలుపుతుంది?**
ఎ) 38 బి) 39 సి) 39(డి) డి) 39(ఇ)
18. **రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు ఏ రాష్ట్రానికి వర్తించవు?**
ఎ)జమ్మూకశ్మీర్ బి) అరుణాచల్‌ప్రదేశ్
సి) సిక్కిం డి) అస్సాం
19. **గోవధను నిషేధించిన రాష్ట్రాలు?**
ఎ) ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్
బి) ఆంధ్రప్రదేశ్, కర్ణాటక
సి) తమిళనాడు, జమ్మూకశ్మీర్
డి) మహారాష్ట్ర, తెలంగాణ
20. **గోవధ నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?**
ఎ) 46వ బి) 47వ సి) 48వ డి) 49వ


కొమ్ము సుందర్‌రాజు
పాలిటీ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ

21. **మత్తుమందులు, మత్తు పానీయాలను నిషేధించి ప్రజారోగ్యాన్ని సంరక్షించాలి అని తెలిపే అధికరణం?**
ఎ) 39వ బి) 47వ సి) 48వ డి) 50వ
22. **సంపూర్ణ మద్యపాన నిషేధం అమల్లో ఉన్న రాష్ట్రం?**
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కర్ణాటక
సి) తెలంగాణ డి) గుజరాత్
23. **ఒకే శిక్షాస్మృతి అమల్లో ఉన్న రాష్ట్రం?**
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కేరళ సి) గోవా డి) తెలంగాణ
24. **కార్మికులకు కనీస వేతనం, కనీస పనిగంటలు కల్పించాలని తెలిపే అధికరణం?**
ఎ) 41వ బి) 42వ సి) 43వ డి) 44వ
25. **మహిళలకు ప్రసూతి సౌకర్యం కల్పించాలని తెలిపే అధికరణం?**
ఎ) 42వ బి) 43వ సి) 44వ డి) 45వ
26. **దేశంలోని పౌరులందరికీ ఒకే శిక్షాస్మృతిని అమలు చేయాలని తెలిపే అధికరణం?**
ఎ) 40వ బి) 44వ సి) 50వ డి) ఏదీకాదు
27. **ఆరేళ్లలోపు బాలబాలికలకు అందించే బాలబడి విద్యను ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 45వ అధికరణంలో చేర్చారు?**
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
28. **చారిత్రక కట్టడాలను, ప్రదేశాలను సంరక్షించాలని, జాతీయ వస్తువులను పరిరక్షించాలని ఏ అధికరణం తెలుపుతుంది?**
ఎ) 48వ బి) 49వ సి) 50వ డి) 51వ
29. **ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ఆదేశిక సూత్రాల్లో అదనపు సూత్రాలను చేర్చారు?**
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
30. **యువతీయువకులు, బాలబాలికలు దురలవాట్లకు లోనుకాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని తెలిపే నిబంధన?**
ఎ) 39(ఎ) బి) 39(ఇ) సి) 39(ఎఫ్) డి) 39వ
31. **రాజ్యాంగంలో ఏ అధికరణం నిరుద్యోగ భృతిని కల్పించాలని తెలుపుతుంది?**
ఎ) 40వ బి) 41వ సి) 42వ డి) 43వ
32. **వృద్ధాప్య పెన్షన్ ఏ అధికరణం ప్రకారం కల్పించాలి?**
ఎ) 40వ బి) 41వ సి) 42వ డి) 43వ
33. **ఆంధ్రప్రదేశ్‌లో వృద్ధాప్య పెన్షన్‌ను కల్పించిన మొదటి ముఖ్యమంత్రి?**
ఎ) కోట్ల విజయభాస్కరరెడ్డి బి) నీలం సంజీవరెడ్డి
సి) వై.ఎస్.రాజశేఖరరెడ్డి డి) ఎన్.టి.రామారావు
34. **ఆదేశిక సూత్రాలకు సంబంధించి ఆర్టికల్ 41లో లేనిది?**
ఎ) ఆశ్రయ హక్కు బి) పని హక్కు
సి) విద్య హక్కు
డి) ప్రభుత్వ సహాయ హక్కు
35. **ప్రపంచ శాంతికి కృషి చేయడం, అంతర్జాతీయ శాంతిభద్రతలను పెంపొందించుకోవాలని తెలిపే అధికరణం?**
ఎ) 50వ బి) 51వ సి) 51(ఎ) డి) ఏదీకాదు
36. **పేదలకు ఉచిత న్యాయసహాయం గురించి తెలిపే అధికరణం?**
ఎ) 38వ బి) 39వ సి) 39(ఎ) డి) 43(ఎ)
37. **యుపిఏ ప్రభుత్వం ఏ అధికరణం ప్రకారం 100 రోజుల ఉపాధి హామీ పథకాన్ని కల్పించింది?**
ఎ) 41వ బి) 42వ సి) 43వ డి) 44వ
38. **వెట్టిచాకిరి నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?**
ఎ) 1973 బి) 1974 సి) 1975 డి) 1976
39. **నిరుద్యోగ భృతిని అందిస్తున్న రాష్ట్రాలు?**
ఎ) పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్
బి) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ
సి) కర్ణాటక, తమిళనాడు డి) మహారాష్ట్ర, బీహార్
40. **ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వికలాంగులకు ఎంత పెన్షన్ ఇస్తున్నారు?**
ఎ) రూ.500 బి) రూ.1000
సి) రూ.1200 డి) రూ.1500
41. **వికలాంగులకు భృతిని కల్పిస్తున్న రాష్ట్రాలు?**
ఎ) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, సిక్కిం
బి) మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యానా
సి) గోవా, కేరళ, నాగాలాండ్ డి) పైవన్నీ
42. **నిర్దేశిక నియమాలు రాజ్యాంగానికి ప్రాణవాయువు వంటిది అని అన్న దౌత్యవేత్త, న్యాయకోవిదుడు ఎవరు?**
ఎ) ఎల్.ఎం.సింఘ్వీ బి) కె.టి.షా
సి) ఎం.సి.సెతల్వాడ్ డి) ఎవరూ కాదు
43. **ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఆదేశిక సూత్రాలకు ప్రాథమిక హక్కుల కంటే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు?**
ఎ) 1956, 7వ రాజ్యాంగం సవరణ
బి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
సి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
44. **యాజమాన్యంలో కార్మికులకు భాగస్వామ్యం కల్పించాలని తెలిపే అధికరణం?**
ఎ) 39వ బి) 39(ఎ) సి) 43(ఎ) డి) 48(ఎ)
45. **ఆదేశిక సూత్రాలను మూడు రకాలుగా వర్గీకరించిన పరిపాలన శాస్త్రవేత్త?**
ఎ) ఎం.పి.శర్మ బి) జి.ఎన్.జోషి
సి) ఎ, బి డి) ఎవరూ కాదు
46. **అడవులు, అటవీ జంతువుల సంరక్షణకు ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని తెలిపే అధికరణం?**
ఎ) 39(ఎ) బి) 43(ఎ) సి) 48(ఎ) డి) 50
47. **వ్యవసాయం, పశుగణాభివృద్ధిని శాస్త్రీయ పద్ధతుల్లో అభివృద్ధి చేయాలని తెలిపే అధికరణం?**
ఎ) 48వ బి) 48(ఎ)వ సి) 49వ డి) 50వ
48. **కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పౌరులకు పౌష్టికాహారం అందించాలని ఏ అధికరణం తెలుపుతుంది?**
ఎ) 46వ బి) 47వ సి) 48వ డి) 49వ

సమాధానాలు

			22) డి	31) బి	40) డి
			23) సి	32) బి	41) ఎ
1) ఎ	8) బి	15) సి	24) సి	33) బి	42) ఎ
2) బి	9) డి	16) ఎ	25) ఎ	34) ఎ	43) బి
3) సి	10) డి	17) సి	26) బి	35) బి	44) సి
4) సి	11) ఎ	18) ఎ	27) డి	36) సి	45) సి
5) సి	12) బి	19) ఎ	28) బి	37) ఎ	46) సి
6) బి	13) డి	20) సి	29) ఎ	38) సి	47) ఎ
7) ఎ	14) బి	21) బి	30) సి	39) ఎ	48) బి

అడ్మిషన్స్

బిఐఆర్ఇడి

హైదరాబాద్ రాజేంద్ర నగర్‌లోని బ్యాంకర్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ (బిఐఆర్ఇడి)- గ్రామీణ యువకుల కోసం ఉచిత స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తోంది.
శిక్షణాంశాలు: మొబైల్ సర్వీసింగ్/ యంయస్ ఆఫీస్/ అడ్వాన్స్‌డ్ కంప్యూటర్ నెట్‌వర్కింగ్ / ఎలక్ట్రీషియన్ & వ్యవసాయ పంపుసెట్ రిపేయిర్
అర్హత: శిక్షణాంశాన్ని అనుసరించి పదోతరగతి/ ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 19 నుంచి 30ఏళ్ల మధ్య ఉండాలి. ఎంపికైన అభ్యర్థులకు ఉచిత భోజన, వసతి సౌకర్యాలను కల్పిస్తారు.
శిక్షణ కార్యక్రమాల తేదీలు: సెప్టెంబరు 13 నుంచి నవంబరు 7 వరకు
ప్రస్తుతం చదువు కొనసాగిస్తున్నవారు, బిఇడి/ ఇంజనీరింగ్/ ఎంబిఏ/ ఎంసిఏ పూర్తిచేసినవారు, ఆరోగ్య సమస్యలు ఉన్నవారు దరఖాస్తుకు అనర్హులు.
వెబ్‌సైట్: www.bired.org

ఉద్యోగాలు

ఐటిబిపిఎఫ్

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపిఎఫ్)- సబ్ ఇన్‌స్పెక్టర్ (ఓవర్‌సీర్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21(పురుషులకు 18, మహిళలకు 3 పోస్టులు కేటాయించారు)
వయసు: సెప్టెంబరు 22 నాటికి 20 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: మెట్రిక్యులేషన్ + డిప్లొమా(సివిల్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: రిక్రూట్‌మెంట్ టెస్ట్, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 23 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 22
వెబ్‌సైట్: www.recruitment.itbpolice.nic.in

పారదీప్ పోర్ట్ ట్రస్ట్

పారదీప్ పోర్ట్ ట్రస్ట్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
ఖాళీలు: 8
పోస్టులు: చీఫ్ మేనేజర్ 4, సీనియర్ మేనేజర్ 2, మేనేజర్ 2
విభాగాలు: ఇన్ఫర్మేషన్ & కమ్యూనికేషన్ & ట్రేడ్ ఫెసిలిటేట్/ఎన్విరాన్‌మెంట్ & సేఫ్టీ/ బిజినెస్ డెవలప్‌మెంట్ & ట్రేడ్ ప్రమోషన్/ కార్పొరేట్ రిలేషన్ & కమ్యూనికేషన్స్
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19
చిరునామా: Secretary, Paradip port Trust, Administrative Building, Paradip - 754142, Jagatsinghpur Dt, Odisha
వెబ్‌సైట్: www.paradipport.gov.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, డిప్యూటీ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్(ఫ్లెక్సీ పూల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీ పూల్)28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

యాజమాన్య పద్ధతులు పాటించండి

బూరగాం(కంచిలి): వరి సాగులో యాజమాన్య పద్ధతులు పాటించాలని మండల వ్యవసాయాధికారి కిరణ్‌వాణి తెలిపారు. మంగళవారం బూరగాంలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వరి చేలను పరిశీలించి కలుపు నివారణపై రైతులకు పలు సూచనలు అందిం చారు. ఉడుపు చేసిన 8 రోజుల నుంచి 30 రోజుల వరకు కలుపు నివారణ మందును వినియోగించాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది శంకరరావు, రోహిత్, వల్లభరావు, భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



కేక్ తినిపించుకుంటున్న మెగాస్టార్ అభిమానులు

ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు

ఇచ్ఛాపురం: మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను ఇచ్ఛాపురంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పట్టణ చిరంజీవి ఫ్యాన్స్ అధ్యక్షుడు అలీంఖాన్ ఆధ్వర్యంలో జగన్నాథస్వామి ఆలయ వీధిలో కేక్ కట్ చేశారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పం డ్లు, రొట్టెలు, బిస్కెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చిరుఅభిమాను లు నీలాపు శ్రీను, ఢిల్లీ, ఈశ్వర్‌రెడ్డి, జనసేన ప్రతినిధి దాసరి రాజు, రమేష్, సురేష్, గోపి, పుణ్యావాసులు, గణేష్, రాజు, శ్రీను, పాల్గొన్నారు.

వ్యవసాయ రుణపత్రాలు పరిశీలన



రుణపత్రాలు పరిశీలిస్తున్న రాష్ట్ర సాధికారక సంస్థ సభ్యులు

కంచిలి : స్థానిక సహకార సంఘ కార్యాలయంలో రైతులకు సంబంధించిన రుణమాఫీ పత్రాలను విజయవాడ సాధికారక సంస్థ సభ్యులు మంగళవారం పరిశీలించారు. సహకార సంఘంతో పాటు ఎస్‌బీఐ, ఏపీజీవీబీలో రైతులు తీసుకున్న రుణాలపై ఆరా తీశారు. రైతుల ఆధార్, రేషన్ కార్డులు, బ్యాంక్ ఖాతాలను పరిశీలించారు. కవిటి, సోంపేట, ఇచ్ఛాపురం బ్యాంకుల్లో తీసుకున్న రుణపత్రాలను కూడా పరిశీలించారు. కార్యక్రమంలో రాష్ట్ర సాధికారక సంస్థ సభ్యులు కె.సూర్యశోభన్, సీహెచ్ త్రినాథ్‌బాబు, కె.దేవేంద్రబాబు, స్థానిక పీఏసీఎస్ కార్యదర్శి రామారావు పాల్గొన్నారు.

మట్టి వినాయక బొమ్మలను వినియోగిద్దాం



తయారు చేసిన మట్టి విగ్రహాలతో విద్యార్థులు

కంచిలి : వినాయక చవితికి మట్టి గణేష్ బొమ్మలను వినియోగించి పర్యావరణాన్ని కాపాడుకుందామని స్థానిక కృష్ణసాయి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ తమ్మినేని రామారావు పిలుపునిచ్చారు. మంగళవారం కళాశాల ఆవరణలో మట్టి వినాయక విగ్రహాలను విద్యార్థులతో తయారు చేయించారు. విషపూరిత రంగులతో తయారు చేసిన వినాయక విగ్రహాలతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందన్నారు. జల, నీటి కాలుష్యం ఏర్పడుతుందని వివరించారు. విద్యార్థులు తయారు చేసిన మట్టి విగ్రహాలను ఇంటికి తీసుకెళ్లి పూజించాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల డీన్ బమ్మిడి ప్రకాశరావు, ప్రిన్సిపాల్ జల్లు జయప్రకాష్, దున్న జయశంకరం, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

నేడు వైసీపీ కార్యకర్తల సమావేశం

ఇచ్ఛాపురం: స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో బుధవారం ఉదయం 10.30 గంటలకు వైసీపీ పట్టణ కార్యకర్తలతో విస్తృత సమావేశం నిర్వహించనున్నట్టు అధ్యక్షుడు కాళ్ల దేవరాజ్ తెలిపారు. కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని ఆయన కోరారు.

పూడికలు తొలగించేదెప్పుడు..?

● అపరిశుభ్రంగా వార్డులు ●కాలువల్లో నిలిచిన మురికి నీరు ● దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు





బెల్లుపడ కాలనీలో రోడ్డుపై మురుగు, కాలువ పూడిక పోయిన దృశ్యం

ఇచ్ఛాపురం : మున్సిపాల్టీ పరిధి 1, 11, 12, 23 వార్డుల పరిధిలో ఎక్కడ చూసినా చెత్తలు దర్శనమిస్తున్నాయి. కాలువల్లో పేరుకుపోయిన మురుగును తొలగించకపోవడంతో దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో దుర్వాసన భరించలేకపోతున్నామని దోమల బెడద కూడా అధికమవుతోందని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్న పిల్లలు వ్యాధుల బారిన పడుతున్నా అధికారులు పట్టించుకోవటం లేదని వాపోతున్నారు. మున్సిపాల్టీ పరిధి 1వార్డు పురుషోత్తపురం పెద్దవీధి, చిన్నవీధి, 11వార్డు, 12వార్డు పరిధిలో గల కస్పావీధి గౌడవీధి, నీలకంఠేశ్వర వీధులు మురికి కూపాలుగా మారాయి. కాలువలు సరిగ్గా లేకపోవడంతో రోడ్డుపైనే వర్షపు నీరు నిల్వ ఉండిపోవడంతో దోమలు విలయ తాండవం చేస్తున్నాయి. బెల్లుపడకాలనీ, రిక్షా కాలనీ, రేకుల కాలనీలలో కాలువలు లేక రోడ్డుపైకి మురికి నీరు చేరి నిల్వ ఉండిపోవడంతో దుర్వాసన వెదజల్లుతుందని వార్డు ప్రజలు వాపోతున్నారు. దీంతో విషజ్వరాలు బారిన పడుతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు వర్షపు నీరు రోడ్డుపైనే నిలిచిపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మహిళలు ఆవేదన చెందుతున్నారు. పురుషోత్తపురం రెండు వీధుల్లో గల కాలువల్లో చెత్తలు, మురికి తొలగించకపోవడంతో దోమలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని మహిళలు వాపోయారు. నీలకంఠేశ్వర వీధిలో కాలువ సరిగ్గా లేకపోవడంతో కాలువ మురికి నీరు ఇంటిముందే నిల్వ ఉండి దుర్గంధ భరితంగా మారడంతో ఇంట్లో కూడా ఉండలేక పోతున్నామని మహిళలు చెబుతున్నారు. ఇప్పటికైనా మున్సిపాల్టీ అధికారులు స్పందించి ప్రజలు వ్యాధుల బారిన పడకుండా కాలువల్లో పేరుకుపోయిన మురికిని తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని పలు వార్డుల ప్రజలు కోరుతున్నారు. అలాగే కాలువలు సరిగ్గాలేని వీధుల్లో కాలువలు నిర్మాణం చేపట్టాల్సినవసరం ఎంతైనా ఉందని పలువురు అభ్రిపాయం వ్యక్తం చేస్తున్నారు.



పురుషోత్తపురంలో...





నీలకంఠేశ్వరవీధి, కస్పావీధిలో కాలువల దుస్థితి

కొలిగాం హాస్టల్ నిర్వహణపై ఎంపీపీ ఆగ్రహం

ఇచ్ఛాపురం రూరల్ : కొలిగాం వసతిగృహంలో సౌకర్యాల లేమిపై ఎంపీపీ దక్కత ఢిల్లీరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం వసతిగృహాన్ని ఆయన పరిశీలించారు. మరుగుదొడ్లు, తాగునీటి సమస్య ఉన్నట్టు గుర్తించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టకపోవడంపై మండిపడ్డారు. విద్యార్థులకు సక్రమంగా భోజనం పెట్టాలని లేదంటే చర్యలు తప్పవని సంబంధిత సిబ్బందిని హెచ్చరించారు.



హాస్టల్ నిర్వహణపై ప్రశ్నిస్తున్న ఎంపీపీ

ఆయనతోపాటు జడ్పీటీసీ సభ్యుడు ఎం.లింగరాజు, ఏఎంసీ చైర్మన్ ఎస్.సహదేవురెడ్డి పాల్గొన్నారు.



విద్యార్థినులకు ప్లేట్లు అందిస్తున్న దృశ్యం

విద్యార్థులకు భోజన ప్లేట్లు పంపిణీ

నీలాపుపుట్టుగ, కొలిగాం పాఠశాలల విద్యార్థులకు భోజన ప్లేట్లను ఎంపీపీ దక్కత ఢిల్లీరావు మంగళవారం పంపిణీ చేశారు. నీలాపుపుట్టుగలో 42మంది, కొలిగాంలో 482మంది విద్యార్థులకు వీటిని అందజేశారు.

అధికారుల ఫోన్‌నెంబర్లు

తహసీల్దార్:
ఉమామహేశ్వరరావు 9440971644
ఈవోపీఆర్‌డీ
డి.సుదర్శనరావు 9490655182
ఎంఈవో
ధనుంజయ మజ్జి 9849860156
ఏఈ (హౌసింగ్)
కె.కృష్ణారావు 7093930229
ఏఈ (విద్యుత్‌శాఖ)
వీర్రాజు 9440812439
ఏవో (వ్యవసాయం)
పి.నవీన్ 8096696702
హెచ్‌వో (ఉద్యానవనశాఖ)
శంకర్‌దాస్ 7995086808
పశు వైద్యాధికారి
వి.రమణ 7680830777
ఏఈఈ (ఆర్‌అండ్‌బీ)
బి.రవికాంత్ 9440459129

- కవిటి

పారిశుధ్యం మెరుగుకు కృషి

సోంపేట : మేజర్ పంచాయతీలో పారిశుధ్యం మెరుగుపరిచేందుకు కృషిచేస్తున్నట్టు ఈవో జ్యోతిరెడ్డి తెలిపారు. పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న కాలువను ఆయన మంగళవారం పరిశీలించారు. పట్టణంలోని ప్రతివీధిలో కాలువలు నిర్మించి మురికి నీరు నిల్వ లేకుండా చర్యలు చేపడతామని తెలిపారు. వీధులను, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. చెత్తా చెదారాన్ని కాలువల్లో వేయవద్దని తెలిపారు.


కాలువ పనులు పరిశీలిస్తున్న ఈవో


బెజ్జిపుట్టుగలో మొక్కలు నాటుతున్న దృశ్యం

కాలుష్య నివారణకు మొక్కలు దోహదం

బెజ్జిపుట్టుగ(కవిటి రూరల్): ప్రస్తుత సమాజంలో కాలుష్యం విపరీతంగా పెరిగిందని, ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించాలని జడ్పీటీసీ మాజీ సభ్యుడు పొందల కృష్ణారావు అన్నారు. మంగళవారం బెజ్జిపుట్టుగలో వనం-మనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ వీధుల్లో, రహదారికి ఇరువైపులా మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మొక్కలపైనే మానవ మనుగడ ఆధారపడి ఉందన్నారు. మొక్కలను నాటి వదిలేయకుండా సంరక్షణ బాధ్యతలు కూడా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎం.కృష్ణారావు, సుధాకర్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

బోధనలో మెలకువలు పాటించండి


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఉపాధ్యాయులు

కవిటి: బోధనలో మెలకువలు పాటించాలని ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ ఎంవీ రాజ్యలక్ష్మి ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కవిటిలోని ఉపాధ్యాయులతో మాట్లాడారు. సీ, డీ గ్రేడ్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధపెట్టాలని తెలిపారు. అర్థమైన రీతిలో బోధించాలని పేర్కొన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిలో నైపుణ్యం మెరుగుపరిచేందుకు కృషి చేయాలన్నారు. పరీక్షల నిర్వహణ, ప్రశ్నా-జవాబుల తీరుతెన్నులు, వంటి అంశాలను తెలియజేశారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ కె.పాండురంగస్వామి, డాక్టర్ టీవీఎస్ రమేష్, ఎంఎ జయశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

'జీవనజ్యోతి' చెక్కు పంపిణీ

సోంపేట : ప్రధానమంత్రి జీవనజ్యోతి పథకం చెక్కును తాళ్లభద్ర గ్రామానికి చెందిన వాగాడ లలితకు సోంపేట కోఆపరేటివ్ బ్యాంకు అధికారులు మంగళవారం అందజేశారు. జీవనజ్యోతి పథకంలో చేరిన లలిత భర్త చిరంజీవులు గతేడాది మృతిచెందాడు. దీంతో నామినీగా ఉన్న లలితకు రూ.2లక్షల బీమా చెక్కును బ్యాంక్ మేనేజరు కృష్ణారావు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చైర్మన్ రౌతు విశ్వనాథం, తదితరులు పాల్గొన్నారు.


చెక్కు అందజేస్తున్న బ్యాంకు మేనేజర్

ప్రజావ్యతిరేక సంస్కరణలు వద్దు



సోంపేట, ఇచ్ఛాపురంలో నిరసన వ్యక్తం చేస్తున్న బ్యాంకు ఉద్యోగులు

సోంపేట: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక బ్యాంకింగ్ సంస్కరణలను విడనాడాలని యూఎఫ్‌బీయూ(యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్) కన్వీనర్ డి.జోగారావు అన్నారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మంగళవారం సోంపేట స్టేట్ బ్యాంక్ వద్ద కేంద్రానికి వ్యతిరేకంగా ఉద్యోగులు నినాదాలు చేశారు. బ్యాంకు సర్వీస్ చార్జీలు పెంచాలని, నిరర్థక ఆస్తుల్లో ఉన్న కార్పొరేట్ రంగానికి చెందిన వ్యక్తుల పేర్లను బహిర్గతం చేయాలని, బ్యాంక్ బోర్డ్ బ్యూరోను రద్దుచేయాలని, ఫ్రైడ్2017బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బ్యాంకింగ్ రంగంలో ఉన్న అన్నిఖాళీలను భర్తీ చేయాలని కోరారు. సోంపేట, కవిటి, కంచిలి, బారువ ఎస్‌బీఐ శాఖలనుంచి పూనా సూర్యారావు, షణ్ముఖ పాణిగ్రాహి, జేకే మూర్తి, అనూష, సంతోష్, ధర్మరాజు, రవికుమార్, వై.రాము, గంగాధరపాత్రో, సుందరరావు, కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : పట్టణంలోని ఎస్‌బీఐ, ఎస్‌బీహెచ్, కేవీబీ ఉద్యోగులు మంగళవారం సమ్మె చేపట్టారు. ప్రభుత్వరంగ బ్యాంకులను ప్రైవేటీకరణ చేయవద్దని నినాదాలు చేశారు. కార్పొరేట్ సంస్థలకు రుణమాఫీ చేయడమే కాకుండా ఫైనాన్షియల్ రిజల్యూషన్ డిపాజిట్ ఇన్సూరెన్స్ బిల్లును కేంద్ర కేబినెట్ ఆమోదించడం దారుణమని బ్యాంకు అకౌంటెంట్ జోత్స్న తెలిపారు. జీఎస్‌టీ పేరిట సేవా రుసుం పెంపును ఉపసంహరించాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి ఎస్.రాజేష్, కె.రాజేష్, వై.గౌరీశంకర్, విజయ్‌కుమార్, శ్రీధర్ నాయక్, ఎం.పవన్, డి.సంతోష్ పాల్గొన్నారు.

వైద్యుల కొరతతో రోగుల ఇబ్బందులు


రోగులతో కిటకిటలాడుతున్న ఆసుపత్రి

ఇచ్ఛాపురం : స్థానిక ప్రభుత్వాసుపత్రిలో మరో ఇద్దరు వైద్యులను నియమించాలని రోగులు కోరుతున్నారు. రోజుకు 300నుంచి 400 వరకు ఓపీ జరుగుతుంది. కానీ, కేవలం ఇద్దరు డాక్టర్లు మాత్రమే ఉండడంతో గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం ఉదయం కూడా అధిక సంఖ్యలో రోగులు వచ్చారు. డాక్టర్ ప్రధాన్, పి.శ్రీనివాసరావు విధుల్లో ఉన్నారు. వీరిలో ప్రధాన్ ఓపీ చూస్తుండగా మరో డాక్టర్ పోస్టుమార్టం చేసేందుకు వెళ్లారు. దీంతో రోగులు గంట తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెల కొంది. విషయం తెలుసుకున్న ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గుజ్జు జగన్నాథరెడ్డి హాస్పిటల్‌కు చేరుకొని రోగులతో మాట్లాడారు. ఉన్నతాధికారులు, ఎమ్మెల్యే అశోక్‌తో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు.

'ఎల్ఐసీలో స్వయం ఉపాధికి అవకాశాలు'


మాట్లాడుతున్న ఎల్ఐసీ చీఫ్ మేనేజర్ కృష్ణ

టెక్కలి: జీవిత బీమా వ్యక్తి సంబంధమైన అవకాశాలను కల్పిస్తుందని ఎల్ఐసీ చీఫ్ మేనేజర్ పి.కృష్ణ అన్నారు. మంగళవారం ఆయన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతిశాస్త్ర విభాగం, అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన జీవిత బీమా అవగాహన సదస్సులో మాట్లాడారు. పీటీఎస్ మూర్తి మాట్లాడుతూ జీవిత బీమా సంస్థలో విద్యార్థులకు ఉండే స్వయం ఉపాధి అవకాశాలు వివరించారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్.తిరుపతిరావు, ఐక్యూ కన్వీనర్ డాక్టర్ ఎస్.ధర్మారావు, అధ్యాపకులు రామారావు, రాజారావు, త్రినాథ్, రాజేంద్రప్రసాద్, పల్లవి, మల్లేశ్వరరావు, శ్రీనివాస్, హేమరాజు తదితరులు పాల్గొన్నారు.

పనులు వేగవంతం చేయకపోతే చర్యలు

టెక్కలిటౌన్: రెవెన్యూ డివిజన్ కేంద్రం టెక్కలి కంకరబందలో నిర్మిస్తున్న 192 హుద్‌హుద్ ఇళ్ల కాలనీ పనులు వేగవంతం చే యకపోతే చర్యలు త ప్పవని గృహ నిర్మాణ శాఖ ఎస్ఈ ఎం.జీవన్ ప్రసాద్ కాంట్రాక్టర్లను హెచ్చ రించారు. ఈనెల 20న 'ఆంధ్రజ్యోతి' లో 'బాలారిష్టాలు దాటని హుద్‌హుద్ ఇళ్ల నిర్మాణం' శీర్షికన ప్రచురించిన కథనంపై స్పందించిన ఆయన మంగళవారం కాలనీ నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించారు. కంకరబంద లోతట్టులో ఉండడం వలన నీరు చేరిపోవడంతో పనులకు ఆటంకం కలిగిందని కాంట్రాక్టర్ చెప్పడంతో, కాలనీ చుట్టూ గట్టు వేసి మోటార్లతో నీరు తోడించి పనులు వేగవంతం చేయాలని ఎస్ఈ సూచించారు. ఆయన వెంట గృహ నిర్మాణ శాఖ ఈఈ పి.శ్రీనివాస్, డీఈఈ కేవీడీ నాగేశ్వరరావు ఉన్నారు.

అధికారుల ఫోన్‌నెంబర్లు

తహసీల్దార్:	
ఎం.సురేష్	83398-87881
ఎంపీడీవో	
పి.రామకృష్ణ	8790007929
వ్యవసాయ అధికారి	
బి.నరసింహమూర్తి	8886612652
మండల విద్యాశాఖాధికారి	
ఎం.మురళీకృష్ణ	9441729951
మున్సిపల్ కమిషనర్	
పి.రవిబాబు	9849905782
ఏఈ (హౌసింగ్)	
కె.రాజగోపాల్	7093930228
మండల ఇంజనీరింగ్ అధికారి	
ఆర్. దొరాయ్	9553520599
ఏఈ (రూరల్ వాటర్ సప్లై)	
ఎ.మురళీకిషోర్	7702113335
పశువైద్యాధికారి	
టి.శిరీష	8790996646
వెలుగు ఏపీఎం	
ఎస్.ప్రసాద్	8008803897
ఎన్ఆర్‌జీఎస్ ఏపీవో	
ప్రమీలా	8790007651
ఆర్అండ్‌బీ జేఈ	
రవికాంత్	9440459129
ఐసీడీఎస్ పీవో	
డి.నాగమణి	9618104943
ఐసీడీఎస్ సూపర్‌వైజర్	
బి.మంగమ్మ	9980425792
ఐసీడీఎస్ సూపర్‌వైజర్	
ఎం.రూపావతి	9441249767

ఇచ్ఛాపురం

● సోంపేట మండలంలోని కొర్లాం, జింకిభద్ర పీహెచ్‌సీల పరిధిలో పలాసపురం, లక్కవరం గ్రామాల్లో బుధవారం చంద్రన్న సంచార వైద్య సేవలు అందించనున్నట్టు వైద్యాధికారులు

గ్యాస్ సమాచారం

● సోంపేట శ్రీ సాయి ఏజెన్సీలో ఈ నెల 23న గ్యాస్ బుకింగ్ చేసుకునే పట్టణ వినియోగదారులకు 24న, రూరల్ ప్రాంత వినియోగదారులకు 25న సిలిండర్లు పంపిణీ చేస్తామని ఏజెన్సీప్రతినిధులు తెలిపారు.

● ఇచ్ఛాపురం సిద్ధభైరవి గ్యాస్ ఏజెన్సీ ద్వారా మండలంలోని ఈదుపురం, కొఠారి, పూర్ణాటకం, తులసిగాం, ధర్మపురం, బలరాంపురం, ఇన్నేసుపేట గ్రామాల్లో బుధవారం గ్యాస్ సరఫరా చేస్తామని ఏజెన్సీ ప్రతినిధి వెంకటేష్ తెలిపారు.

సినిమాలు

సోంపేట

శ్రీనివాస.. లై
శివ...... నేనే రాజు..నేనే మంత్రి

ఇచ్ఛాపురం

పూర్ణ ... నేనే రాజు నేనే మంత్రి
శ్రీమణికంఠ.. జయ జానకి నాయక

కవిటి

మహాలక్ష్మి.. నేనే రాజు నేనే మంత్రి
అశోక్..... లై

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 7



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విందు వినోదాలు, వేడుకలకు ఖర్చులు అంచనాలు మించుతాయి. ఆరోగ్యం, ఆహార విషయాలపై శ్రద్ధ చూపించాలి. రిటైల్, హోటల్, వైద్య రంగాల వారికి వృత్తిపరంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతములతో ఉల్లాసంగా వేడుకల్లో పాల్గొంటారు. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. పెట్టుబడుల్లో నిదానం అవసరం. లాభిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.



మిథునరాశి: (మే21-జూన్21): ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. రియల్ ఎస్టేట్, రిటైల్, గృహనిర్మాణ రంగాలు పట్టుదలతో లక్ష్యాలు సాధిస్తారు. కుటుంబ సభ్యుల వైఖరి ఆవేదన కలిగిస్తుంది.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సోదరీ సోదరులు, బంధుమిత్రులను కలుసుకుంటారు. ప్రయాణాలు, సమావేశాల్లో కొంత అసౌకర్యానికి గురవుతారు. ఒక సమాచారం కలవరపెడుతుంది. ప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు.



సింహరాశి: (జూలై24-ఆగస్టు23): ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పెట్టుబడుకు సంబంధించిన నిర్ణయాలు వాయిదా వేయండి. షాపింగ్‌లో వస్తువుల నాణ్యత గమనించండి.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బృందకార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. వ్యక్తిగత అవసరాల కోసం ఖర్చు చేస్తారు. కీలక నిర్ణయాలు వాయిదా వేయండి. మీ నిర్ణయాలను సమీక్షించుకుంటారు. మనశ్శాంతి లోపిస్తుంది.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పూజలు, వేడుకలు, సంస్మరణల్లో పాల్గొంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. పెట్టుబడుల్లో నిదానం అవసరం. ప్రయాణాల్లో చికాకులు తప్పకపోవచ్చు. సినీ రాజకీయ రంగాలవారికి ప్రోత్సాహకరం.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. బృంద కార్యక్రమాల్లో అసౌకర్యానికి గురవుతారు. స్నేహితులు, ప్రియతముల కోసం ఖర్చులు అధికం.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రముఖులను కలుసుకుంటారు. గౌరవ మర్యాదలకు భంగం కలిగే అవకాశంఉంది. కుటుంబ పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సమావేశాలు, బృందకార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. ప్రయాణాలు,చర్చలు సత్ఫలితాలను ఇవ్వకపోవచ్చు. ఒక సమాచారం ఆందోళన కలిగిస్తుంది. న్యాయ,బోధన, కన్సల్టెన్సీ రంగాల వారికి శుభప్రదం.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. మనసును ఏదో వెలితి వెంటాడుతుంది. పూజలు, వేడుకలు, సంస్మరణల్లో పాల్గొంటారు. క్రయవిక్రయాలలో నాణ్యత గమనించండి.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బంధుమిత్రులతో వేడుకలు, విందుల్లో పాల్గొంటారు. కొత్త పరిచయాలు లాభిస్తాయి. సాహస ప్రయత్నాలకు, పందాలకు అనుకూల సమయం కాదు. ఖర్చులు అంచనాలు మించుతాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

భూములతో భలే బేరం

(మొదటిపేజీ తరువాయి)

అడ్వాన్స్ నగదును కీలక అధికారులకు అందజేశారు. ఇందులో సరెండర్ అయిన డీఆర్వో సత్యనారాయణకు పెద్ద ఎత్తున నగదు అందిందని ఉన్నతాధికారులు నిర్ధారణకు వచ్చారు. ఎలాగూ డీ-పట్టా భూములకు ఎన్వోసీ ఇస్తామని ఇదివరకే హామీ ఇచ్చినందున సులువుగా అయ్యే పనిని ఎందుకు వదిలిపెట్టాలనే ఉద్దేశంతో డీఆర్వో లక్షల్లో సదరు దరఖాస్తుదారుడి నుంచి గుంజినట్లు తెలుస్తోంది. ఈమేరకు విశాఖలో ఓ రిసార్ట్‌లో ప్రాథమికంగా రూ.10లక్షలకు ఈ డీల్ కుదిరిందని సమాచారం. ఎన్వోసీ జారీ అయిన తర్వాత మరి కొంచెం వసూలుకు ప్రణాళికలు సిద్ధ మయ్యాయి. అటు లావేరు తహసీల్దారు కార్యా లయంలో కీలక ఉద్యోగికి కూడా భారీగానే ఈ వ్యవహారంలో నజరానా ముట్టినట్లు రెవెన్యు అధి కారులు ధృవీకరిస్తున్నారు. లేకపోతే డీఆర్వో, సదరు అధికారి అడ్డగోలు భూములకు అంత వేగంగా స్పందించి ఎన్వోసీ కోసం కలెక్టర్‌ను పక్కదారిపట్టిపట్టించరనే వాదన వినిపిస్తోంది. కాగా ఈ 'భూ'టకంపై జేసీ ఎట్టకేలకు దర్యాప్తు పూర్తిచేశారు. ఈ మేరకు కలెక్టర్ ధనంజయరెడ్డికి నివేదిక అందజేశారు. రూ.12కోట్ల విలువైన 4.28ఎకరాల డీపట్టా భూములను పొలిటికల్ సఫరర్ కోటాకింద చూపించి వాటిని విక్రయించుకోవడానికి అనుమతి కోరుతూ కొండలరావును అనే వ్యక్తి చేసుకున్న దరఖాస్తు మేరకు అన్నీ తెలిసికూడా నిబంధనలకు విరుద్ధంగా జిల్లా రెవెన్యు అధికారి ఎన్వోజీ జారీచేశారు. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి రావడంతో ఆయన్ను కలెక్టర్ ప్రభుత్వానికి ఆగస్టు 6న సరెండర్ చేశారు. అనంతరం కలెక్టర్‌ను సైతం తప్పుదారి పట్టించి సంతకం చేయించిన డీఆర్వో తీరుపైనా అసలు జరిగిన భూటకానికి సంబంధించి లావేరు తహసీల్దారు వెంకటరావు, కలెక్టరేట్ సెక్షన్‌లో ఇద్దరు ఉద్యోగుల పాత్రపైనా జాయింట్ కలెక్టర్‌ను విచారణ అధికారిగా నియమించారు. అయితే ఆయన గత కొన్ని రోజులుగా ఈ దర్యాప్తు నిర్వహించారు. లావేరు తహసీల్దారుతో పాటు మరికొందరిని తన ఛాంబర్‌కు పిలిచి విచారించారు. అసలు ప్రభుత్వ భూములకు ఎన్వోసీ ఇవ్వడానికి గల కారణాలు, ఈవిషయంలో డీఆర్వో పాత్ర ఏంటనేది విచారణ చేపట్టారు. రెవెన్యు అధికారులంతా తమ తప్పేంలేదని, డీఆర్వో చెప్పినట్లు నడుచుకున్నామని జేసీ ముందు వివరించారు. అలాగే ఎన్వోసీ సంతకానికి ముందు ఆగమేఘాలపై ఆ భూముల ఫైళ్లకు సంబంధించి తమతో అన్ని రకాల పనులు చేయించుకుని నివేదిక తయారుచేయించారని పూసగుచ్చినట్లు చెప్పారు. అటు ఆర్డీవోకు కూడా తెలియకుండా ఎన్వోసీ జారీ అయిన నేపథ్యం గురించి ఆర్డీవోతో కూడా జేసీ మాటాడారు. దీని ఆధారంగా దర్యాప్తు పూర్తిచేసి కలెక్టర్‌కు నివేదిక పంపించారు. ఇందులో సుస్పష్టంగా డీఆర్వో సత్యనారాయణ పాత్ర, ఉద్దేశపూర్వకంగా ఎన్వోజీ జారీచేయడానికి ఆయన అడుగడుగునా ప్రయత్నాలు చేసినట్లు అందులో ప్రస్తావించినట్లు సమాచారం. ప్రస్తుతం ఈ నివేదికను కలెక్టర్ పరిశీలిస్తున్నారు. అటు తాళ్లవలస భూములు తనవేనని, తన తండ్రి పొలిటికల్ సఫరర్ కోటాలో దక్కించుకన్నారని దొంగపత్రాలతో ప్రభుత్వాన్ని మోసం చేసినం కొండలరావు అనే దరఖాస్తుదారుడి తీరుపైనా కలెక్టర్ తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. దీంతో ఆయన్ను కూడా విచారించాలని అధికారులను ఆదేశించారు. ఈమేరకు ఆయనకు ఫోన్‌చేసి విచారణకు రావాలని కలెక్టరేట్ నుంచి పిలుపు వెళ్లింది. అయితే తనకు అనారోగ్యంగా ఉన్నందున రెండువారాల పాటు గడువు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాని తను చేసింది తప్పు అని తేలినందున ఇబ్బందులు తలెత్తుతాయనే ఉద్దేశంతోనే ఆయన విచారణకు రావడం లేదని ఇప్పటికే అధికారులు గ్రహించారు. కాగా కొండలరావు తనకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు త్వరలో న్యాయస్థానాన్ని ఆశ్రయించేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.

డీఆర్వోకు పోస్టింగ్ కష్టమే

డీఆర్వో సత్యనారాయణను కలెక్టర్ ప్రభుత్వానికి సరెండర్ చేసిన సంగతి తెలిసిందే. అయితే ఆయనకు ఇక పోస్టింగ్ కూడా లభించడం కష్టం కానుంది. సాక్షాత్తు కలెక్టర్‌ను తప్పుదారి పట్టించి భూములకు ఎన్వోసీ జారీచేయించిన నేపథ్యంలో కలెక్టర్ సైతం తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. సత్యనారాయణ వ్యవహార్శైలి ఆయన చేసిన తప్పును సీఎం పేషీలో సతీష్‌చంద్రకు కూడా వివరించారు. దీంతోపై అధికారులు కూడా కలెక్టర్‌కు మద్దతు ప్రకటించారు. ఈనేపథ్యంలో ఉద్యోగ విరమణకు దగ్గర్లో ఉన్న సత్యనారాయణకు ఎక్కడా పోస్టింగ్ లభించడం కష్టమే. అటు ఈ భూటకానికి సంబంధించి కలెక్టర్ సెక్షన్‌లో ఇద్దరు ఉద్యోగుల మెడపై కత్తి వేలాడుతూనే ఉంది. ఇప్పటికే జేసీ కూడా నివేదిక అందించడంతో చర్యలు తప్పవని భావిస్తున్నారు. అయతే అంతకంటే ముందు ఈ భూముల తనవేనని దరఖాస్తుచేసుకున్న కొండలరావును పిలిచి విచారించిన తర్వాత తదుపరి చర్యలు తీసుకోనున్నారు.

దమ్మారే దమ్

(మొదటిపేజీ తరువాయి)

చర్చనీయాంశమవుతోంది. కొంచెం పెట్టుబడితో రూ.లక్షలు ఆర్జించడానికి గంజాయి ఎంతో తోడ్పడుతుంది. ముఖ్యంగా యువకులు గంజాయికి బానిస అవ్వడంతోపాటు దీనినే రవాణాకు ఎంచుకొని తక్కువ సమయంలో రూ.కోట్లకు పడగెత్తుతుండడం సర్వత్రా ఆందోళన కలిగిస్తోంది. వీరిపై పోలీసులు నిఘా ఉంచినా, ప్రశ్నించినా దాడులకు సైతం వెనుకాడడం లేదంటే గంజాయి ప్రభావం పలాసలో ఎంత మేరకు పనిచేస్తుందో చెప్పవచ్చు. ఒడిశాలో ప్రధాన నగరాలకు వెళ్లడానికి పలాస రోడ్డే ప్రధానంగా ఉండడంతో రవాణాకు ఎంతో అనువుగా ఉంటుంది. రైళ్లు, రోడ్డు మార్గం ఇక్కడ ప్రధానంగా ఉండటంతో గంజాయి రవాణాదారులకు వారి వ్యాపారం మూడుపువ్వులు ఆరుకాయలుగా వర్ధిల్లుతోంది. 2009లో ఏకంగా రైల్వే ప్రొటక్షన్ ఫోర్స్(ఆర్పీఎఫ్) అధికారి ఒకరు గంజాయి రవాణా చేస్తు రైల్వే పోలీసులకు పట్టుబడటం ఆ రోజుల్లో తీవ్ర సంచలనమైంది. ఆర్పీఎఫ్ అధికారి తన కార్యాలయం కేంద్రంగా చేసుకుంటూ ఒడిశా నుంచి గంజాయి తెచ్చి ఇక్కడే ప్యాకింగ్ చేస్తు రైలులో ప్రయాణించే హ్యాకర్లు, బెగ్గర్ల ద్వారా ముంబాయి, హైదరాబాద్ వంటి ప్రాంతాలకు రవాణా చేస్తుండేవారు. ఆయన పోలీసు అధికారి కావడంతో ఎవరికి అనుమానం రాలేదు. ఈ విషయం పసిగట్టిన రైల్వే పోలీసులు చాకచక్యంగా రెడ్‌హ్యాండ్‌గా పట్టుకోవడంతో అసలు విషయం బయటపడింది. ఒడిసా రాష్ట్రంలోని గంజాం, ఛత్రపూర్, బర్హంపూర్ వంటి రైల్వే స్టేషన్లలో రైలులో ఎక్కించుకొని వివిధ ప్రాంతాలకు తరలిస్తుంటారు. ముఖ్యంగా స్మగ్లర్లు రిజర్వేషన్ భోగీలతో పాటు ఏసీ స్లీపర్లులో కూడా గంజాయిని తరలిస్తుంటారు. అంతకుముందు పలాస జాతీయరహదారిపై కాశీబుగ్గ పోలీసులు సోదాలు నిర్వహిస్తున్న సమయంలో ఆయిల్ ట్యాంకరులో గంజాయి తరలిస్తున్న విషయాన్ని గుర్తించి అరెస్ట్ చేశారు. సుమారు 800 కిలోల గంజాయి పలాసలోనే పట్టుబడింది. దీనిపై రాష్ట్రవ్యాప్తంగా గంజాయి రవాణాపై పోలీసు యంత్రాంగం దృష్టిసారించడం విశేషం. రాత్రివేళల్లో రైళ్లలో అనేకమార్లు పోలీసులు గంజాయి సూట్‌కేసులను పట్టుకోవడంతో గంజాయి రవాణా ఎక్కువ మేరకు జరుగుతుందనే విషయాన్ని గుర్తించారు. రైలులో ఎక్కువగా చిన్నపిల్లలు, మహిళలతో గంజాయి రవాణా చేస్తున్న విషయం బయటపడటంతో పోలీసులు సైతం ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఆర్.ఉదయగిరి, మహేంద్రగిరి ఒడిసా ప్రాంతంలో గంజాయి ఎక్కువగా పండిస్తున్నారు. ఎకరాకు రూ.10 లక్షల వరకు ఆదాయం వస్తుండటంతో ఏడాదికి రెండు పంటలు వేసుకొని దీన్నే ప్రధాన ఆదాయ వనరుగా పండిస్తుండడం విశేషం. గంజాయి వాసన చూసి పసిగట్టడం, రవాణాదారుల్లో అనైక్యత వంటి కారణాలు వల్ల పోలీసులకు పట్టుబడడం తప్ప ప్రత్యేక నిఘా అంటూ ఏదీ లేకపోవడంతో గంజాయి రవాణా యధేచ్ఛగా సాగుతుందనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. రైలులో ఎక్కువగా కొత్త సూట్‌కేసుల్లోనే రవాణా చేస్తుండడంతో ఎవరికి అనుమానాలు కూడా కలగడం లేదు. జీడిపప్పు ముసుగులో కూడా గంజాయి, ఎర్రచందనం రవాణా అవుతుందనే ఆరోపణలు కూడా ఉన్నాయి. గతంలో ఒడిశా నుంచి వచ్చిన జీడి పప్పుడబ్బాల్లో ఎర్రచందనం రవాణా అవుతూ పట్టుబడిన విషయం పాఠకులకు విధితమే. కొంతమంది జీడి వ్యాపారులు ఆనతికాలంలోనే బడా వ్యాపారులుగా మారడానికి ఇదే కారణమని ప్రచారం ఉంది. పోలీసులు పూర్తిస్థాయిలో నిఘా పెట్టి గంజాయి రవాణాకు చెక్‌పెట్టాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.



కాశీబుగ్గ పోలీసుస్టేషన్‌లో గంజాయి నిల్వలు

కాకినాడ ప్రచారంలో జిల్లా టీడీపీ నేతలు

● **వినాయకచవితీ అక్కడే**

● **స్పష్టంగా ఆదేశించిన అధిష్టానం**

శ్రీకాకుళం,ఆంధ్రజ్యోతి : కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో జిల్లాకు చెందిన తెలుగుదేశం నేతలు పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారం ముగిసే వరకు కాకినాడలోనే మకాం వేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టంగా జిల్లా నాయకులకు ఆదేశించారు. అలాగే పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, శ్రీకాకుళం ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ పయనమవ్వాల్సిందేనని సూచించడంతో వీరంతా మంగళవారం సాయంత్రానికే కాకినాడ చేరిపోయారు. ప్రచార బాధ్యతలను భుజాన వేసుకుని ఎంపీ, ఎమ్మెల్యేలు నిమగ్నమయ్యారు. వినాయక చవితికి కూడా అక్కడే ఉంటున్నారు. ప్రచార సమయం ముగిశాక వీరంతా ఈనెల 27న సాయంత్రం జిల్లాకు రానున్నారు.



సాంకేతిక లోపంతో నిలిచిన గూడ్స్

ఆమదాలవలస: సాంకేతిక లోపంతో గూడ్స్ రైలు పట్టాలపైనే నిలిచిపోయింది. విశాఖ పట్నం నుంచి ఒడిశా వైపు వెళ్తున్న గూడ్స్ రైలు మంగళవారం మధ్యాహ్నం ఆమదాలవలస సమీపంలో ట్రాక్‌పైనే గంట పాటు నిలిచిపోయింది. రైల్వే అధికారులు ప్రత్యేక ఇంజిన్ సాయంతో ఆమదాలవలస(శ్రీకాకుళం రోడ్) రైల్వే స్టేషన్‌కు తరలించారు. దీంతో రైళ్ల రాకపోకలతకు ఇబ్బందులు తొలగాయి.

గృహిణి ఆత్మహత్య

గుమ్మడిదల: తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో మంగళవారం గృహిణి ఆత్మహత్య చేసుకున్నది. సీఐ సతీష్‌రెడ్డి కథనం ప్రకారం బొల్లారంకు చెందిన పందిరి తులసి (26) తన భర్త రవితో గొడవ పడి ఎవరు లేని సమయంలో ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిందని పేర్కొన్నారు. వీరు శ్రీకాకుళం జిల్లా టెక్కలి గ్రామానికి చెందిన వారని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ వివరించారు.

సూక్తి

మనకోసం చేసే పని
మనతోనే
అంతరించిపోతుంది.
పరుల కోసం చేసేది
శాశ్వతంగా నిలుస్తుంది.

జంబ్లింగ్ వర్డ్స్

1. LMIK ▸ ....
2. DYUT ▸ ....
3. ALTS ▸ ....
4 RCKO ▸ ....

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

ఔనా!

2007లో ఓ గూఢచర్యం కేసులో 14 ఉడతలను ఇరాన్ పోలీసులు అరెస్టు చేశారు.



పాండాలకు ఓ ఆసుపత్రి



నలుపు, తెలుపు రంగుల్లో ముద్దుగా కనిపించే పాండాలంటే.. చాలామందికి ఇష్టం. పాండాలను అంతరించిపోతున్న జాతులలో ఒకటిగా గుర్తించారు. వీటిని పరిరక్షించడానికి పర్యావరణవేత్తలతో పాటు పలు స్వచ్ఛంద సంస్థలు ఎన్నో చర్యలు తీసుకుంటున్నాయి. అందులో భాగంగానే 'చైనా కన్జర్వేషన్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఫర్ ది గెయింట్ పాండా (సీసీఆర్‌సీజీపీ) పనిచేస్తుంది. రోజు రోజుకీ తగ్గిపోతున్న పాండాల సంఖ్యను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో చైనా ప్రభుత్వం 'డుజియాంగ్యాన్' నగరంలో పాండాల కోసమే ప్రత్యేకంగా ఓ ఆసుపత్రిని 2012లో ప్రారంభించింది. ఇది ప్రపంచంలోనే తొలి పాండా ఆసుపత్రి.

జలుబు చేసినా.. జ్వరం వచ్చినా.. డాక్టరు దగ్గరకు వెళుతుంటాం. మరి పాండాలకు జబ్బు చేస్తే? అనారోగ్యంతో అవి బాధపడుతుంటే? అందుకే వాటికోసం ప్రత్యేకంగా ఓ ఆసుపత్రి ఉంది. అందులో పాండాలను ఎంతో బాధ్యతగా చూసుకుంటారు. ప్రతి రోజూ హెల్త్ చెకప్‌లు చేస్తారు.. మంచి భోజనాన్ని అందిస్తారు. ఇది పాండాల పునరావాస కేంద్రం కూడా. అంతేకాదు ఇక్కడ పాండాలపై పరిశోధనలు చేస్తారు.

పాండాలపై పరిశోధన చేసిన తొమ్మిదిమంది వైద్యులు ఈ హాస్పిటల్‌లో పని చేస్తున్నారు. ఈ వైద్య బృందం పాండాలకి ఎలాంటి వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటుంది. పాండాలు వ్యాధుల భారినా పడితే తక్షణమే వాటికి వైద్యం చేస్తారు. పాండాల సంతతిని అభివృద్ధి చెందేలా ఆసుపత్రి వైద్యులు కృషి చేస్తారు. అత్యున్నత సాంకేతిక వ్యవస్థ ఈ ఆసుపత్రిలో ఉంది. ఇది కేవలం పాండాల ఆరోగ్యాన్ని పరిరక్షించే ఆసుపత్రి మాత్రమే కాదు ఇది పాండాల ఉనికిని కాపాడే సంస్థగా కూడా పనిచేస్తుంది. ఈ ఆసుపత్రిలో మొత్తం 33 పాండాలు ఉన్నాయి. 'పాన్ పాన్' అనే పాండా అన్నింటికన్నా వయసులో పెద్దది. దాని వయసు 33 సంవత్సరాలు. పాండాల కోసం ఈ ఆసుపత్రి చేసిన కృషి వల్లే పాండాల సంఖ్య 17 శాతానికి పెరిగింది.

- పాండాల కోసం క్యారెట్లు, పాలు, కార్న్ బ్రెడ్ వంటి ఆహారపదార్థాల్ని అందిస్తారు.
- మనుషులతో ఎలా ప్రవర్తించాలో పాండాలకు చక్కగా నేర్పుతారు.
- అడవుల్లో ఒంటరిగా సంచరించే పాండాలను, ప్రకృతి వైపరీత్యాల వల్ల కష్టాల్లో పడిన పాండాలను ఆసుపత్రికి తీసుకువచ్చి వాటిని సంరక్షిస్తారు.
- పాండాలకి ఇష్టమైన ఆహారం వెదురు చెట్లని తెలుసు కదా. పాండాల ఆహారం కోసమే ఆసుపత్రి యజమాన్యం వేల వెదురు చెట్లను పెంచుతుంది. పాండాలు హాయిగా అందులో విహరిస్తాయి. చక్కగా ఆడుకుంటాయి.



మీకు తెలుసా


- పాండా బరువు 100 నుంచి 120 కేజీల మధ్యలో ఉంటుంది.
- వీటి సగటు వయస్సు 20 సంవత్సరాలు.
- ఇప్పటి వరకూ 'బసి' అనే పాండా గరిష్ఠంగా 37 సంవత్సరాలు జీవించింది.
- పాండాలు తమ పిల్లలకి పాలిచ్చి పెంచుతాయి.
- ప్రపంచ వ్యాప్తంగా 1,864 పాండాలు మాత్రమే ఉన్నాయి.

పదాలు కనుక్కోండి

F	I	E	L	K	C	U	S	Y	E	N	O	H
N	P	B	C	A	G	Z	Q	T	T	P	F	Y
G	B	N	L	R	Z	I	Q	D	A	I	S	Y
P	O	I	F	G	O	Y	T	E	L	O	I	V
R	L	G	D	I	H	C	R	O	L	J	B	Q
H	E	A	E	L	Q	B	U	G	X	I	B	X
H	Y	W	V	R	O	V	Q	S	Q	Y	L	I
Q	S	F	O	E	A	G	M	P	F	S	Y	Y
U	L	U	S	L	N	N	I	R	Q	N	X	A
M	R	Q	W	X	F	D	I	R	O	A	C	S
L	T	U	L	I	P	N	E	U	A	P	E	T
C	K	V	C	E	X	S	U	R	M	M	X	E
D	A	F	F	O	D	I	L	S	D	M	S	R

ASTER, CROCUS, DAFFODIL, DAISY, GERANIUM, HONEYSUCKLE, LAVENDER, LILAC, LILY, MARIGOLD, ORCHID, PANSY, SUNFLOWER, TULIP, VIOLET

దారి కనుక్కోండి



మీకు తెలుసా?



మీరు చంద్రుడి పైకి వెళితే.. మీరు మీ బరువులో 16.5 శాతమే ఉంటారు.

టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.
4. She said she should sit. , She said she should sit.

చెప్పగలరా?

మందులో ఉన్నా
కానీ ముందులో లేను
దాతలో ఉన్నా
కానీ పీతలో లేను
రంగులో ఉన్నా
కానీ చెంగులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జంతర్‌మంతర్

1. ష్యభవిత్తు ▸ ....
2. మాణంరాయ ▸ ....
3. వృఅభిద్ధి ▸ ....
4. సంవరంత్స ▸ ....


నవ్వుల్ నవ్వుల్

టీచర్ : కోడి మాంసా హరా? శాకాహరా?
బిట్టు : మాంసాహారికి ఆహారం టీచర్ !
టీచర్ : !!!!!!!!

జవాబులు

చెప్పగలరా? : మందారం
జంతర్‌మంతర్ :
1. భవిష్యత్తు
2. రామాయణం
3. అభివృద్ధి
4. సంవత్సరం
జంబ్లింగ్ వర్డ్స్ :
1. MILK
2. DUTY
3. SALT
4 ROCK

బొమ్మ గీయండి



రంగులు వేయండి



స్వదేశీ ఉత్పత్తులే.. శ్రేయస్కరం

- సిక్కోలులో కదంతొక్కిన విద్యార్థులు
- స్వదేశీ జాగరణ్ మంచ్ ర్యాలీ విజయవంతం



ర్యాలీగా బయలుదేరిన జాగరణ్ మంచ్ ప్రతినిధులు, విద్యార్థులు

(శ్రీకాకుళం సిటీ)

దేశ సరిహద్దులను విధ్వంసం చేయాలని కుట్రలు పన్నుతున్న చైనా వస్తువుల వాడకాన్ని నిషేధిద్దామని పిలుపునిస్తూ శ్రీకాకుళంలో మంగళవారం స్వదేశీ జాగరణ్ మంచ్ ఆధ్వర్యంలో విద్యార్థులు స్ఫూర్తిదాయక ర్యాలీ నిర్వహించారు. నగరంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన వేలాది మంది విద్యార్థులు ఈ ప్రదర్శనలో భాగస్థులయ్యారు. చైనా వస్తువులు నిషేధించాలంటూ నినదించారు. విద్యార్థులంతా ఏడురోడ్ల జంక్షన్‌లోని ఎన్టీఆర్ నగరపాలకోన్నత పాఠశాల ప్రాంగణానికి చేరుకున్నారు. అక్కడ వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు విద్యార్థులకు మార్గదర్శకం చేశారు. నిర్వాహకుడు మజ్జి నర్సింహులు ఆహ్వానం పలకగా, మధుకర్ జీ చైనావస్తువుల వాడకంతో దేశం ఎంత నష్టపోతుందో వివరించారు. ప్రతి భారతీయుడు ఐక్యత ప్రకటించి దేశరక్షణ కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. బీజేపీ ముఖ్యనేతలతో పాటు వివిధ రంగాలకు చెందిన పీవీ రమణమూర్తి, బరాటం కామేశ్వరరావు, ముద్దాడ అప్పలనాయుడు, దుంగ సుధాకర్, ముద్దాడ అప్పలనాయుడు, మంత్రి వెంకటస్వామి, రెడ్‌క్రాస్ జగన్మోహనరావు, పులఖండం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్లకార్డుల ప్రదర్శన



మేము సైతం









మాట్లాడుతున్న పీవో శివశంకర్

ఆత్మస్థైర్యానికి క్రీడలు దోహదం

● ఐటీడీఏ పీవో ఎల్.శివశంకర్

సీతంపేట : గిరిజన విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెంచేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని ఐటీడీఏ పీవో ఎల్.శివశంకర్ అన్నారు. మంగళవారం ఆయన గిరి ఒలింపిక్ క్రీడా పోటీల ఫైనల్స్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అవసరమని తెలిపారు. క్రీడలతో విద్యార్థుల్లో స్నేహభావం పెంపొందుతుందన్నారు. రాష్ట్ర గిరిజన క్రీడాభివృద్ధి అధికారి ఎల్.దేవానంద్ మాట్లాడుతూ సీతంపేటలో చేపడుతున్న వినూత్న కార్యక్రమాలు ఇతర ఐటీడీఏలకు మోడల్‌గా ఉపయోగపడతాయన్నారు. సీతంపేట నిర్మించిన క్రీడా మైదానం అక్టోబరులో ప్రారంభించేందుకు చర్య లు చేపడుతున్నట్టు తెలిపారు. ఐటీడీఏ ఆవరణలో స్విమ్మింగ్‌పూల్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. జిల్లా క్రీడాభివృద్ధి అధికారి శ్రీనివాసకుమార్ మాట్లాడుతూ జిల్లాలో రూ.2 కోట్లతో ఒక్కో క్రీడా వికాస్ కేంద్రాలను ఏర్పాటు చేస్తు న్నట్టు తెలిపారు. అనంతరం వివిధ క్రీడాపోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్‌వీఎం పీవో గణపతిరావు, ఏటీడబ్ల్యూవోలు బి.అప్పారావు, మల్లిఖార్జునరావు, వెంకటరమణ, వివిధ ఆశ్రమ పాఠశాలల పీడీలు ఎం.వాసుదేవాచారి, వి.అరుణ్‌భాస్కర్‌రావు, వెంకటరావు, మల్లిక, రవి, ఆర్‌సీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంత పేద్ద వాహనమో..!



పలాస: జాతీయ రహదారిపైకి మంగళవారం భారీ వాహనం రావడంతో ప్రజలు చూసేందుకు ఆసక్తి కనబర్చారు. విశాఖ వైపు నుంచి వచ్చిన ఈ వాహనం ఒడిశా వైపు వెళ్తోంది. 140 చక్రాలతో ఉన్న భారీ వాహనంపై పవర్‌గ్రిడ్‌కు చెందిన భారీ జనరేటర్ తరలిస్తున్నారు. ఈ వాహనం సాధారణ లారీల కన్నా భిన్నంగా ఉంది. లారీ వెనక వైపు ప్రమాదాలకు ఆస్కారం లేకుండా క్రేన్, సిబ్బంది కూడా ఉండడం విశేషం.

అరసవల్లి అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

● కలెక్టర్ ధనంజయరెడ్డి

పాత శ్రీకాకుళం : అరసవిల్లి శ్రీ సూర్యనారాయణస్వామి ఆలయాన్ని అభివృద్ధికి మాస్టర్‌ప్లాన్ అమలుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ కె.ధనంజయరెడ్డి సంబంధింత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఆయన మంగళవారం కలెక్టరేట్‌లో మాస్టర్‌ప్లాన్‌పై అధికారులతో సమీక్షించారు. పుష్కరిణి, అమ్మవారి గుడి దగ్గరలోని స్థలాన్ని, ఆలయ చుట్టుపక్కల, భోజన శాల ప్రదేశాలను అభివృద్ధి పరచాలని సూచించారు. పుష్కరిణిని పూర్తిగా ఆధునికీకరించాలన్నారు. గర్భగుడికి ఎదురుగా పుష్కరిణి ఉండేలా నిర్మాణాలు చేపట్టడానికి గల అవకాశాలు పరిశీలించాలని సూచించారు. తద్వారా సుందరమైన దివ్యక్షేత్రంగా తయారు కాగలదని ఆకాంక్షించారు. పుష్కరిణికి ప్రత్యేకంగా నీటి వసతులు కల్పించి, నింపడంతో పాటు రోజూ రీసైక్లింగ్ చేసే విధానంపై వివరించారు. గుడికి ఎదురుగా పుష్కరిణికి వెళ్లే మార్గం పక్కనే ఉన్న నివాసాలను మార్చే విధంగా మంచి లేఅవుట్ రూపొందించాలని ఆదేశించారు. పండుగల సమయంలో.. దేవతామూర్తుల తిరు వీధి ఊరేగింపు సందర్భంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా మాస్టర్ ప్లాన్ ఉండాలని పేర్కొన్నారు. క్షేత్రాన్ని అభివృద్ధి చేయడంలో భాగంగా అన్ని వసతులు పక్కాగా ఏర్పాటు చేయాలని, దేవాలయానికి సంబంధించిన ఖాళీ స్థలాలను పరిశీలించి, ఆ స్థలాల్లో పునరావాస కార్యక్రమాలు, దుకాణాలు ఏర్పాటుపై చర్చించారు. ఆలయం చుట్టుపక్కల అభివృద్ధికి 1.49 ఎకరాలు అవసరమని, ఆ ప్రాంతంలో నివాసం ఉన్నవారిని ఇతర ప్రదేశాలకు మార్చాల్సిన అవసరం ఉందన్నారు. ఆలయం చుట్టుపక్కల 79 నిర్మాణాలు ఉన్నాయని, వాటిలో దాదాపు 63 కుటుంబాలు నివసించడంతోపాటు మిగిలిన వారు జీవనోపాధిగా దుకాణాలు నిర్వహిస్తున్నట్టు అధికారులు వివరించారు. ఆలయ సమీపంలో 62 సెంట్లు, చుట్టుపక్కల దాదాపు 2 ఎకరాలు వరకు ఉందని, ఇందులో పునరావాసానికి అవకాశం ఉందని పేర్కొన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ కేవీఎస్ చక్రధర్‌బాబు, నగరపాలక సంస్థ కమిషనర్ పీఏ శోభ, ఆర్డీవో బలివాడ దయానిధి, ఈవో వి.శ్యామలాదేవి, నగరపాలకసంస్థ టీపీవో కిషోర్, సర్వే శాఖ సహాయ సంచాలకులు డీబీడీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ధనంజయరెడ్డి

టెక్కలిలో కుండపోత

- పొంగిపొర్లిన కాలువలు
- జనావాసాల్లోకి వరదనీరు

టెక్కలి : టెక్కలిలో మంగళవారం మధ్యాహ్నం గంటన్నర సేపు కుండపోత కురిసింది. దీంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. డ్రైనేజ్‌లు పొంగి పొర్లాయి. వివిధ చోట్ల కాలువల నుంచి నీరు వెళ్లక జనావాసాల్లోకి వరద నీరు చేరుకుంది. టెక్కలి-తెంబూరు రోడ్డులోని మాజీ కేంద్రమంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి నివాస ప్రాంగణం, సీవోఎం చర్చి ప్రాంతం, భవానీనగర్ నీటితో నిండిపోయింది. భైరి వీధి, సంతోషిమాత ఆలయ ప్రాంగణం, పాత జాతీయరహదారి ప్రాంతాల్లో కూడా నీటి ప్రవాహం రోడ్లపై కనిపించింది. ఎన్టీఆర్, మండా పొలం కాలనీల్లో రోడ్ల మీద నుంచే నీరు ప్రవహించింది. ఈ ఏడాది ఇప్పటివరకు కురిసిన అతిపెద్ద వర్షం ఇదే అని, నాలుగు సెంటీమీటర్ల వర్ష పాతం పైబడి ఉంటుందని గణాంకాధికారులు చెబుతున్నారు. ఉదయమంతా ఎండ, ఉక్కపోతతో విలవిల్లాడిన జనానికి ఈ వర్షం ఊరటనిచ్చింది. వర్షానికి గాలి తోడవడంతో విద్యుత్ సరఫరాను అధికారులు నిలిపివేశారు.



టెక్కలిలో కురుస్తున్న భారీ వర్షం

ఉత్సాహంగా మట్టి విగ్రహాల పోటీలు

పొందూరు: మట్టి విగ్రహాల ఆవశ్యకతను తెలియ జేయడానికి మండలంలోని తాడివలస, తోలాపి జడ్పీ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు మట్టి విగ్రహాల తయారీ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంతో పాల్గొన్నారు. హెచ్ఎంలు ఎల్.హేమాచార్యులు, కె.భూలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

మట్టి విగ్రహాలనే వినియోగించండి


మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

ఆమదాలవలస: వినాయకుని మట్టి విగ్రహాలనే వినియోగించాలని మాజీ జడ్పీటీసీ బొడ్డేపల్లి మాధురీమురళి అన్నారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై మంగళవారం మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వినాయక ఉత్సవాల్లో రంగుల విగ్రహాలకు బదులుగా మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ వాసుదేవరావు, మాజీ కౌన్సిలర్ జె.వెంకటేశ్వరరావు, కటకం హరి ప్రసాద్, బగాది భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

పొందూరు: మట్టి విగ్రహాలనే వినియోగించాలని కింతలి గ్రామ సర్పంచ్ దవళ గణపతి సూచించారు. మట్టి విగ్రహాల వినియోగంపై మంగళవారం కరపత్రాలను విడుదల చేశారు.

సేవలే చిరకాలం గుర్తుంటాయి


పుస్తకాలు అందిస్తున్న సర్పంచ్ శ్రీనివాసరావు

చీమలవలస (ఆమదాలవలస రూరల్): మనం చేసిన సేవలే చిరకాలం గుర్తుంటాయని సర్పంచ్ గురుగుబెల్లి శ్రీనివాసరావు అన్నారు. చీమలవలస ప్రాథమిక పాఠశాలకు పవన్‌సాయి ట్రస్టు ద్వారా చైర్మెన్ అన్నెపు అసిరినాయడు మంగళవారం పాఠ్య పుస్తకాలు, బీరువా, కుర్చీలు అందించారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు అన్నెపు అప్పారావు, జి.రవికుమార్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులే దిశా నిర్దేశకులు

వంజంగి (ఆమదాలవలస రూరల్): ఉపాధ్యాయులే సమాజ దిశా నిర్దేశకులని సర్పంచ్ యండ అప్పలనాయుడు అన్నారు. వంజంగి ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళ్లిన దుంపల శ్రీనివాసరావుకు మంగళవారం సన్మాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈవో బి.చంద్రశేఖర్, స్కూల్ కమిటీ చైర్మెన్ ఎస్.పార్వతీశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు హెచ్.సత్యనారాయణ, యూపీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీహెచ్ సూర్యారావు, ఉపాధ్యాయులు జి.వెంకటరావు, వీబీఎస్ ప్రకాశరావు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు


చిరంజీవి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

పాతపాడు (సరుబుజ్జిలి): మండలంలో గల పాతపాడు గ్రామంలో మంగళవారం చిరంజీవి గారి జన్మదిన వేడుకల సందర్భంగా చిరంజీవి యువత జిల్లా ఆర్గనైజర్, సెక్రటరీ బగ్గు అప్పల రాజు స్థానిక షిరిడీ సాయిబాబా గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పీపీపేట ఎంపీయూపీ స్కూల్‌లో ఉపాధ్యాయులు టి.వనజాక్షి ఆధ్వర్యంలో సీహెచ్ రామ్‌జీ కేక్‌ను కట్ చేశారు. అనంతరం విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు, మిఠాయి పంపిణీ చేశారు. పాఠశాల ఆవరణలో అప్పలరాజు వివిధ రకాల మెక్కలు నాటారు. కార్యక్రమంలో టి.వైకుంఠరావు, వి.శ్రీనివాసరావు, బి.సత్యనారాయణ, వీఎల్ నాయుడు, టి.సాయి పాల్గొన్నారు.

నిలువు దోపిడీ

- కొత్త ధరలకు పాత ఎరువులు విక్రయిస్తున్న వ్యాపారులు
- జాడలేని అధికార యంత్రాంగం
- నష్టాలపాలవుతున్న రైతులు

సరుబుజ్జిలి: ఖరీఫ్ సీజన్‌లో వర్షాలు బాగా కురుస్తున్నందున రైతన్నలు పొలాలకు ఎరువులు వేసేందుకు సన్నద్ధమవుతున్నారు. ఇదేసమయంలో ఎరువుల వ్యాపారుల చేతిలో నిలువు దోపిడీకి గురవుతున్నారు. ఆమదాలవలస నియోజకవర్గంలో సరుబుజ్జిలి, ఆమదాలవలస, బూర్జ, పొందూరులలో పలువురు వ్యాపారస్థులు అమ్మకాల కోసం జూన్ నెల ముందు నుంచే డీఏపీ, పొటాష్, యూరియా, గ్రోమోర్ ఎరువులను భారీగా నిల్వ చేశారు. అయితే ప్రభుత్వం ప్రస్తుతం ఎరువులు ధరలు తగ్గించినా.. వ్యాపారులు మాత్రం పాత ధరలకే విక్రయాలు సాగిస్తున్నారు. దీంతో రైతులు నిలువు దోపిడీకి గురవుతున్నాడు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఎంఆర్పీ ధరలకే అమ్మాలన్న ప్రభుత్వ నిబందనలు ఉన్నప్పటికీ రూ.50 నుంచి రూ.100కు అమ్ముతున్నారు. రైతులు బిల్లుల కోసం ప్రశ్నిస్తే తమకు సంబందం లేదని సమాధానమిస్తున్నట్లు తెలిసింది. ఎరువులు అక్రమంగా నిల్వచేసి ప్రస్తుత ధరలకు విక్రయిస్తున్న వ్యాపారులపై చర్యలు చేపట్టాలని మండల రైతులు కోరుతున్నారు.


విక్రయానికి సిద్ధంగా ఉన్న ఎరువులు

ఎరువు	పాత ధర	కొత్త ధర
యూరియా	రూ.298	రూ.295
డీఏపీ	రూ.1,092	రూ.1081
సీసీపీ	రూ.361	రూ.361

'పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే ధ్యేయం'

ఆమదాలవలస: ప్రతి పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే టీడీపీ ప్రభుత్వం ధ్యేయమని మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత అన్నారు. ఆమె పట్టణంలోని తన స్వగృహంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన-ఎన్టీఆర్ గృహ అంశాలపై ఏపీ పట్టణ మౌలిక వసతుల కల్పనాభివృద్ధి సంస్థ అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీ చరిత్రలోనే లేని విధంగా ప్రభుత్వ విప్ కూన రవికుమార్ సహకారంతో 1,900 ఇళ్ల నిర్మాణానికి అనుమతులు సాధించామని తెలిపారు. ఈనెల 26న ఉపరాష్ట్రపతి, ముఖ్యమంత్రి చేతుల మీదుగా భూమి పూజకు సన్నాహాలు జరుగుతున్నాయని తెలియజేశారు. అనంతరం పట్టణంలోని లబ్ధిదారులతో నేరుగా ముఖాముఖీ నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము, తమ్మినేని విద్యాసాగర్, ఏపీ టీఐడీసీవో ఈఈ రమణమూర్తి, డీఈఈ వేణుగోపాలరావు, టీపీఎస్ జి.సీతారాం తదితరులు పాల్గొన్నారు.


సమీక్ష నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గీత

మిలియన్ మార్చ్‌కు డీటీఎఫ్ సంపూర్ణ మద్దతు

పొందూరు: రాష్ట్రంలో సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు సెప్టెంబరు 1న తలపెట్టిన మిలియన్ మార్చ్ కార్యక్రమానికి డీటీఎఫ్ సంపూర్ణ మద్దతు అందిస్తుందని డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సీపాన భాస్కరరావు తెలిపారు. మంగళవారం తాడివలస జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మండల కార్యవర్గ సమావేశంలో మాట్లాడారు. చర్చలతో కాలయాపన చేయకుండా లక్షలాది సీపీఎస్ బాధిత ఉద్యోగుల ఏకైక డిమాండ్ సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ, ఉద్యోగుల సంక్షేమ రాజ్యంగా నిరూపించుకోవాలని డీటీఎఫ్ జిల్లా కార్యదర్శి పూజారి హరిప్రసన్న అన్నారు. వేసవిలో శిక్షణ ఇచ్చిన డీఆర్పీలకు రెమ్యూనరేషన్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు తమ్మినేని విభూషణరావు, గోవిందరావు, గన్నెం రామారావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు భాస్కరరావు

జండర్ ప్రతిస్పందిత అంశాలపై శిక్షణ

సరుబుజ్జిలి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ అబివృద్ధి సంస్థ, యూఎన్ ఉమెన్ సంస్థల సహకారంతో జండర్ ప్రతి స్పందిత అంశాలపై పంచాయితీలను బలోపేతం చేసేందుకు ఎల్ఎన్ పేట, సరుబుజ్జిలి మండలాలకు సంబంధించి 20 మంది అధికారులు, ప్రజా ప్రతినిధులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలోగల ఎంపీడీవో కార్యలయంలో ఎంపీడీవో ఎం.పావని ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఈవోపీఆర్డీ ఎం.విజయభాస్కర్ మాట్లాడుతూ మహిళలు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలన్నారు. ఈసందర్భంగా ఎంపీడీవో ఎం.పావని మాట్లాడుతూ మహిళా సాధికారతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా మార్గదర్శి డైరెక్టర్ ఎ.శ్రీనివాస్, శిక్షకులు యు అమల, సీహెచ్ భారతి, పి.సుశీల, పలువురు ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, ఐసీడీఎస్ సూపర్ వైజర్లు, వెలుగు సిబ్బంది, ఎస్‌సిఆర్‌పీలు, సీఆర్‌పీలు పలు శాఖల సిబ్బంది హాజరయ్యారు.

వివాదంపై చైల్డ్‌లైన్ కౌన్సెలింగ్

బూర్జ: కొల్లివలస గురుకుల పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులు, పీఎస్ ఉపాధ్యాయుడు మధ్య చెలరేగిన వివాదంపై చైల్డ్‌లైన్ సిబ్బంది కౌన్సెలింగ్ నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ దేవందర్ ఆధ్వర్యంలో చైల్డ్‌లైన్ సిబ్బంది పీఎస్ ఉపాధ్యాయుడు త్రినాధరావు, విద్యార్థులకు మంగళవారం కౌన్సిలింగ్ ఇచ్చారు. కార్యక్రమంలో చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ కె.మన్మధరావు, గంగాభవాని తదితరులు పాల్గొన్నారు.

మద్యంసీసాలతో వ్యక్తి అరెస్టు

పొందూరు: మండలం రాపాక కూడలి వద్ద తొమ్మిది మద్యం సీసాలతో కోటిపల్లి గ్రామానికి చెందిన పేడాడ లచ్చన్న అనే వ్యక్తిని మంగళవారం ఎక్సైజ్ సీఐ బేగం ఆధ్వర్యంలో పట్టుకున్నారు. కోటిపల్లిలో బెల్టుషాపును నిర్వహిస్తున్నట్లు దీని కోసం మద్యం సీసాలను తీసుకు వెళుతున్నట్లు సమాచారం అందడంతో సీఐతోపాటు, ఎస్సైలు రూజ్‌వెల్టు శంకరరావు, సిబ్బంది దాడిచేసి పట్టుకుని అరెస్టు చేసి కేసు నమోదు చేశారు.

గ్రామీణవైద్యులకు గుర్తింపునిచ్చిన సీఎంకు కృతజ్ఞతలు

పొందూరు: గ్రామీణ ప్రాంతాల్లో సేవలు అందిస్తున్న వైద్యులకు ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తింపునిచ్చారని ఆర్ఎంపీ వైద్యుల మండల గౌరవాధ్యక్షుడు జాడ రమేష్, మండల అధ్యక్షుడు శివాజి, కార్యదర్శి బి.ఆంజనేయులు అన్నారు. తమకు గుర్తింపునిచ్చిన ముఖ్యమంత్రికి పీఎంపీ, ఆర్ఎంపీల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

విద్యార్థుల్లో లోపాలు గుర్తించండి

పొందూరు: విద్యార్థుల్లో ఉన్న లోపాలను గుర్తించి విద్యాబోధన సాగించాలని ఎంఈవో ఆర్.రామ్మోహనరావు అన్నారు. ఎంఆర్‌సీ కార్యాలయంలో ఎస్‌జీటీలకు నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఈ కాన్ఫరెన్సులో వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముగిసిన శ్రీకృష్ణ జయంతి వేడుకలు


ఉత్సవ విగ్రహాన్ని ఊరేగిస్తున్న దృశ్యం

బూర్జ: మండల కేంద్రమైన బూర్జలో హిందూ ధ్యానవేదిక ఆధ్వర్యంలో గత తొమ్మిది రోజులుగా నిర్వహిస్తున్న శ్రీకృష్ణ జయంతి ఉత్సవాలు మంగళవారం ఘనంగా ముగిశాయి. స్వామివారి ఉత్సవ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని పురవీధుల్లో ఊరేగించారు. కార్యక్రమంలో విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం, రాజాం, బొద్దాం, సంకిలి తదితర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

సెక్యూరిటీ గార్డు ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలు

ఎచ్చెర్ల: కృష్ణపట్నం పోర్టులో సెక్యూరిటీ ఉద్యోగాల కోసం స్థానిక టీటీడీసీలో మంగళవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపికైన అభ్యర్థులకు 3 నెలల పాటు శిక్షణ ఉంటుంది. ఈ కాలంలో నెలకు రూ.1500 స్టయిఫండ్ చెల్లిస్తారు. అనంతరం నెలకు రూ.8,750 జీతం, ఉచితంగా భోజన, వసతి సౌకర్యాలు కల్పిస్తారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ ప్లేస్‌మెంటు ప్రతినిధి కె.అశోక్, కృష్ణపట్నం సెక్యూరిటీ విభాగం అసిస్టెంట్ మేనేజర్ సుబ్బారావు, హెచ్‌ఆర్ ప్రతినిధి రాజశేఖర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

క్లస్టర్ల పెంపునకు రంగం సిద్ధం!

- కసరత్తు పూర్తిచేసిన అధికారులు
- ఇక పంచాయతీల్లో మెరుగైన సేవలు
- ఎచ్చెర్లలో 23కి చేరనున్న క్లస్టర్లు

ఎచ్చెర్ల: ప్రతి మండలంలో పరిపాలనా సౌలభ్యం కోసం క్లస్టర్లను పెంచేందుకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. పంచాయతీ రాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు అధికారులు కసరత్తును పూర్తి చేశారు. ఇప్పుడున్న పద్ధతి ప్రకారం రెండు, మూడు క్లస్టర్లకు ఒక పంచాయతీ కార్యదర్శి విధులు నిర్వర్తిస్తున్నారు. దీంతో పంచాయతీ పాలన అంతంతమాత్రంగానే సాగుతోంది. దీనివల్ల పంచాయతీ ఆదాయ వనరుల అభివృద్ధి కూడా పూర్తి స్థాయిలో సాగడంలేదు. ఈ నేపథ్యంలో అదనంగా మరిన్ని క్లస్టర్లు చేరుతున్నాయి. కేటగిరీల వారీగా క్లస్టర్లను ఏర్పాట్లు చేస్తుండడం వల్ల తాగునీటి నిర్వహణ, పారిశుధ్య కార్యక్రమాలు, మెరుగుపడనున్నాయి. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, సీసీ రోడ్ల నిర్మాణం, వీధి దీపాలు, మురుగుకాలు వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించడం, పింఛన్ల పంపిణీ, ఇంటి పన్నుల వసూలు తదితర కార్యక్రమాలను పంచాయతీ కార్యదర్శులు నిర్వహిస్తారు.

ఏ, బీ, సీ కేటగిరీలుగా క్లస్టర్లు-

గ్రామ పంచాయతీలను ఏ, బీ, సీ కేటగిరీలుగా గుర్తించి క్లస్టర్లగా విభజిస్తున్నారు. 5 వేల జనాభా లేదా వార్షికాదాయం రూ.50 లక్షలు ఉన్న పంచాయతీలను ఏ గ్రేడ్‌గా క్లస్టర్లగా గుర్తిస్తారు. 3 వేల జనాభా, రూ.30 లక్షల ఆదాయం ఉన్న పంచాయతీలను బీ గ్రేడ్‌గా పరిగణిస్తారు. ఏ, బీ కేటగిరీలు కాకుండా మిగిలిన వాటిని సీ గ్రేడ్ క్లస్టర్లుగా పిలుస్తారు. ఈ మేరకు ప్రతి మండలంలో క్లస్టర్ల విభజన జరిగింది. ఏ గ్రేడ్ క్లసర్లకు విస్తరణాధికారులు లేదా గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శులు సేవలందిస్తారు. బీ గ్రేడ్‌లో గ్రేడ్ 2 పంచాయతీ కార్యదర్శులు విధులు నిర్వర్తిస్తారు.



ఎచ్చెర్ల గ్రామ పంచాయతీ కార్యాలయం

ఎచ్చెర్లలో 23 క్లస్టర్లు

ఎచ్చెర్ల మండలంలో 28 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఇప్పటివరకు 18 క్లస్లర్లు ఉన్నాయి. ఈ సంఖ్య 23కు పెరగ నుంది. ఏ గ్రేడ్ క్లస్టర్లుగా పొన్నాడ, ఎస్ఎంపురం, కుశాలపురం, తోటపాలెం, ఎచ్చెర్ల గ్రామ పంచా యతీలను గుర్తించారు. బీ గ్రేడ్ క్లస్టర్‌లో కుప్పిలి, కొయ్యాం, ముద్దాడ, ధర్మవరం, చిలకపాలెం, కొంగరాం, కేశవరావుపేట, ఫరీద్‌పేట, డి.మత్స్యలేశం పంచాయతీలు ఉన్నాయి. సీ గ్రేడ్‌లో రెండేసి పంచాయతీలను ఒక్కో క్టస్టర్‌గా గుర్తించారు. సీ గ్రేడ్‌లో పూడివలస, ఇబ్రహీంబాద్‌లను ఒక క్లస్టర్‌గా, దోమాం, జరజాం, బడివానిపేట, భగిరథీపురం, ఎస్ఎస్ఆర్ పురం, అజ్జరాం, అల్లినగరం, అరిణాం అక్కివలసను ఒక్కో క్లస్టర్‌గా గుర్తించారు. తమ్మినాయుడు, కొత్తపేట, బొంతలకోడూరు, బుడగట్లపాలెం గ్రామ పంచాయతీలను కూడా సీ గ్రేడ్ క్లస్టర్‌లుగా గుర్తించారు.

క్లస్టర్ల విభజన మంచిదే



జనాభా, వార్షికాదాయం మేరకు గ్రామ పంచా యతీలను క్లస్టర్ల విభజన చేయడం మంచిదే. ప్రతి క్టస్టర్‌కు పంచాయతీ కార్యదర్శిని నియమిం చడం వల్ల ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయి.

- మెండ రాజారావు, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు, ఎచ్చెర్ల

ప్రతిపాదనలు పంపించాం



పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు క్లస్టర్లను కేటగిరీల వారీగా గుర్తిస్తూ ప్రతిపాద నలు పంపించాం. ఎచ్చెర్ల మండలంలో 23 క్లస్టర్లను గుర్తించాం. దీనివల్ల ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయి.

- మోహన్‌కుమార్, ఈవోపీఆర్డీ

కాలిబాటలతో చీడపీడల నివారణ



కాలిబాటలపై సూచనలిస్తున్న దృశ్యం

పాలఖండ్యాం(జి.సిగడాం): వరిలో కాలిబాటలో వేసుకోవడం వల్ల చీడపీడల నుంచి విముక్తి కలుగుతుందని ఏవో బి.ఇందుమతి అన్నారు. చంద్రన్న రైతు క్షేత్రంలో భాగంగా మంగళవారం పాలఖండ్యాంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలిబాటలతో పాటు యాంత్రీకరణ, ఆధునిక పద్ధతులు అవలంబించడం వల్ల అధిక దిగుబడిని సాధించొచ్చన్నారు. సేంద్రియ ఎరువులను వాడాలని సూచించారు. డ్రమ్ముసీడర్ పద్ధతితో పెట్టుబడి ఆదాతో పాటు కూలీల సమస్యను అధిగమించొచ్చన్నారు. అనంతరం రైతులకు తెగుళ్ల నివారణ, వాటికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలుసూచనలు, సలహాలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ పలిశెట్టి కమలకుమారి, పలిశెట్టి సూర్యనారాయణ, ఏఈవో బంగారు దొర, శ్యామల, ఎంపీఈవోలు అలుగోలు లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యులకు గుర్తింపుపై హర్షం

రణస్థలం : రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఎంపీ, పీఎంపీలకు గుర్తింపు ఇవ్వడం హర్షణీయమని గ్రామీణ వైద్య సంఘం నాయకులు జి.రాము, రాజగోపాలం, సింహాద్రి అన్నారు. మంగళవారం వారు స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ గత 40 ఏళ్లగా పోరాటం చేస్తున్నామని, ఎట్టకేలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తమను గుర్తించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. తమకు సహకరించిన మంత్రి కామినేకి కృతజ్ఞతలు తెలిపారు.

రైతు రాజ్యం మోదీతోనే సాధ్యం


సొసైటీని ప్రారంభిస్తున్న దృశ్యం

రణస్థలం : రైతు రాజ్యం ప్రధాన మంత్రి మోదీ వల్లే సాధ్యమని ముద్రఅగ్రికల్చర్ స్కిల్‌డవలప్ మెంట్ చైర్మన్ రామదాసప్పనాయుడు అన్నారు. మంగళవారం రణ స్థలంలో ముద్ర ఆగ్రికల్చర్, స్కిల్ డవలప్ మెంట్ మల్టీస్టేట్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కోసం ఈ సొసైటీ ఏర్పాటు చేసిన ట్లు చెప్పారు. ఈ సొసైటీ ద్వారా రుణాలు పొందిన రైతులు ఆర్థికాభివృద్ధి సాధించాలని కాంక్షించారు. నిరుద్యోగులకు వివిధ రంగాల్లో శిక్షణ ఇచ్చి, రుణసదుపాయం కల్పిస్తామని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో రణస్థలం డైరెక్టర్ కళావెంకటరావు, దెయ్యం మల్లేశ్వరరావు, ఇడదాసుల తిరుపతిరావు, జగురోతు రమణ, పిన్నింటి రమణ రైతులు పాల్గొన్నారు.

రికార్డింగ్ డ్యాన్సులు పెడితే చర్యలు


ఎస్ఐ సత్యనారాయణ

రణస్థలం : వినాయక చవితి పర్వదినం సందర్భంగా రికార్డింగ్ డ్యాన్స్‌లు పెడితే చట్టపరమైన చర్యలు తప్పవని జేఆర్‌పురం ఎస్ఐ వి.సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ చవితి కార్యక్రమాలు చేస్తున్న కమిటీ సభ్యులు ముందుగా పోలీసులకు తెలియజేయాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుం డా పండగ చేయాలని తెలిపారు. వివాదస్పదమైన గ్రామాల్లో సమావేశాలు ఏర్పాటు చేస్తామన్నారు.

జ్ఞానభూమి పోర్టల్‌లో శతశాతం వివరాలు నమోదు


ప్రొఫెసర్ తులసీరావు

ఎచ్చెర్ల: ఏపీ ప్రభుత్వం ఇటీవల ప్రారంభించిన జ్ఞానభూమి పోర్టల్‌లో విద్యార్థుల వివరాలను శతశాతం పొందుపర్చినట్టు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.తులసీరావు తెలిపారు. నవ్యాంధ్ర రాజధానిలో జ్ఞానభూమి అంశంపై మంగళవారం నిర్వహించిన సమావేశానికి రిజిస్ట్రార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వివరాలు పొందుపర్చడంలో అంబేద్కర్ వర్సిటీ ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు.

చేనేత కార్మికులను ఆదుకుంటాం


మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ చౌదరి ధనలక్ష్మి

బొంతలకోడూరు(ఎచ్చెర్ల): చేనేత కార్మికులను ఆదుకుంటామని జడ్పీ చైర్‌పర్సన్ చౌదరి ధనలక్ష్మి అన్నారు. బొంతలకోడూరులో మంగళవారం చేనేత కార్మికుల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేత కార్మికుల ఇబ్బందులను, కష్టాలను అడిగి తెలుసుకున్నారు. వలసల నివారణకు అవసరమైన కృషిచేస్తామని, రోజుకు రూ.300 తక్కువ లేకుండా గిట్టుబాటయ్యేలా పనికల్పిస్తామని చెప్పారు. అర్హులందరికీ సామాజిక పింఛన్లు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేనేతను ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. ఈ గ్రామంలో 53 మంది చేనేత కార్మికులకు సామాజిక పింఛన్లు అందుతున్నాయని, మరో 10 మందికి పింఛన్లు మంజూరు చేయాల్సిఉందని మాజీ సర్పంచ్ మాడుగుల వీరభద్రస్వామి తెలిపారు. ఎంపీపీ బీవీ రమణారెడ్డి, చేనేత జౌళి శాఖ ఏడీ రాజారావు, ఎంపీటీసీ సభ్యుడు మాడుగుల సత్యానందం, నీటి సంఘం ఉపాధ్యక్షుడు లావేటి అన్నారావు, పొన్నాడ పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ పంచిరెడ్డి కృష్ణారావు, పంచాయతీ కార్యదర్శి డి.ఆనందరావు, వీఆర్వో రాధాకృష్ణ పాల్గొన్నారు.

మిలియన్‌మార్చ్‌ను విజయవంతం చేయండి


లావేరులో గోడపత్రికను ఆవిష్కరిస్తున్న దృశ్యం

లావేరు : వచ్చేనెల 1న విజయవాడలో చేపట్టనున్న మిలియన్‌మార్చ్‌ను విజయవంతం చేయాలని ఏపీసీపీఎస్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు జి.భాస్కరరావు, పిలుపునిచ్చారు. మంగళవారం లావేరులో గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన ఏడాదికాలంగా సీపీఎస్ వ్యతిరేక ఉద్యమం చేపడుతున్నామన్నారు. తక్షణమే ఉపాధ్యాయ సమస్యలపై ప్రభుత్వం స్పందించాలన్నారు. లేకుంటే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీసీపీఎస్ యూనియన్ నాయకులు నీలం కుమార్, విజేంద్రర్‌దొర, గణేష్ , వెంకటరమణ, ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు

సీపీఎస్ విధానం రద్దు చేయండి

రణస్థలం : సీపీఎస్ విధానం రద్దు చేయలని జి.భాస్కరరావు, కె.శ్రీధర్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా సీపీఎస్ విధానం రద్దుకు సంబంధించి మిలియన్ మార్చ్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. సీపీఎస్ విధానం రద్దు అయ్యే వరకూ పోరాటం ఆగదని వారు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

పాలిటెక్నిక్ కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలు

కుశాలపురం(ఎచ్చెర్ల): పాలిటెక్నిక్ ఉత్తీర్ణులైన అభ్యర్థులకు స్థానిక పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం ఫైజర్ ఇండియా మల్టీనేషనల్ కంపెనీ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ టీవీ రాజశేఖర్, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంటు అధికారి డాక్టర్ మురళీకృష్ణ పర్యవేక్షించారు. 92 మంది రాత పరీక్షకు హాజరుకాగా, 32 మందిని ఎంపిక చేసి మౌఖిక పరీక్ష నిర్వహించారు. తుది జాబితా ప్రకటించాల్సి ఉంది.

బీ ఫార్మసీ కౌన్సెలింగ్‌కు 11 మంది హాజరు

ఎచ్చెర్ల: ఎంసెట్ బైపీసీ స్ట్రీమ్‌లో బీ ఫార్మసీలో చేరేందుకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల(కుశాలపురం)లో మంగళవారం రెండో విడత కౌన్సెలింగ్ ప్రారంభమైంది. మంగళవారం ఆలస్యంగా ప్రారంభమైన వెబ్ కౌన్సెలింగ్‌కు 11 మంది హాజరయ్యారు. బుధవారం కూడా కౌన్సెలింగ్ ప్రక్రియ కొనసాగనుంది. కౌన్సెలింగ్ కోఆర్డినేటర్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ టీవీ రాజశేఖర్, సిస్టమ్ ఇన్‌చార్జి డి.మురళీకృష్ణ పర్యవేక్షించారు.

బ్యాంకు సిబ్బంది సమ్మెతో ఇబ్బందులు

రణస్థలం : బ్యాంకు సిబ్బంది మంగళవారం సమ్మె చేయడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. ఏటీఎంలు కూడా సక్రమంగా పనిచేయకపోవడంతో ఖాతాదారులు నానా అవస్థలు పడ్డారు. సంస్కరణల దాడి నుంచి ప్రభుత్వరంగ బ్యాంకులను కాపాడాలని బ్యాంకు సిబ్బంది కోరారు.

గోగు పంటకు ఇనుప తెగులు

జలుమూరు: ప్రస్తుతం వర్షాలు విస్తారంగా పడడం వల్ల గోగుపంటకు ఇనుప తెగులు సోకిందని గోగు పరిశోధన సంస్థ కీటక శాస్త్రవేత్త వై.రాజశేఖర్ తెలిపారు. మండలం యలమంచిలి ప్రాంతంలో సాగుచేస్తున్న గోగు పంటను ఆయన మంగళవారం పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గోగుపంట పొలంలో నీరు నిల్వ ఉండడం వల్ల ఇనుప తెగులు సోకుతుందని ఆయన తెలిపారు. పొలంలో విత్తనాలు వేసినపుడు విత్తనశుద్ధి చేస్తే తెగుళ్ల నివారించుకోవచ్చని సూచించారు. ఈయనతో పాటు గోగు తెగుళ్ల శాస్త్రవేత్త బి.స్వాతి పాల్గొన్నారు.

నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవు

ఉర్లాం (నరసన్నపేట): మద్యంషాపుల్లో నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని అబ్కారీ శాఖ సీఐ ఎం.శ్రీనివాసరావు అన్నారు. ఉర్లాం బ్రాండ్‌షాపును ఆయన మంగళవారం పరిశీలించారు. ఎంఆర్‌పీ ధరలకే విక్రయించాలని, మద్యం సీసాలు విక్రయించే సమయంలో స్కానింగ్ తప్పనిసరిగా చేయాలని సూచించారు. బెల్టు దుకాణాల్లో మద్యం విక్రయిస్తే గుర్తింపు రద్దు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్‌ఐలు మదీనా, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించండి

నరసన్నపేట: పట్టణంలో సుమారు రూ.4కోట్లతో చేపడుతున్న సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలని పంచాయతీరాజ్ ఏఈ బాలాజీరావు సూచించారు. స్థానిక కలివరపు పేటలో సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఆయన మంగళవారం పరిశీలించారు. కలివరపుపేటలో రూ.8లక్షలతో వెంకటేశ్వరస్వామి దేవస్థానం వరకు సీసీ రోడ్డు వేయనున్నట్లు చెప్పారు. గుత్తేదారులు నాణ్యత పాటించకుంటే బిల్లులు నిలుపుదల చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు జామి వెంకట్రావు, వార్డు సభ్యులు వారణాశి మురళి, సూపర్‌వైజర్ అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో నైపుణ్యం పెంపొందించేందుకు కృషి

నరసన్నపేట: విద్యార్థుల్లో వ్యక్తిగత నైపుణ్యాలను పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని వ్యక్తిగత నైపుణ్యాల అభివృద్ధి సంస్థ ప్రతినిధి దివ్యశ్రీ అన్నారు. స్థానిక ఎంఎల్ఆర్ నాయుడు డిగ్రీ కళాశాలలో వృత్తినైపుణ్యం, వ్యక్తిత్వ వికాసంపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. డిగ్రీ ఉత్తీర్ణత పొందిన వెంటనే ఏదో ఒకరంగంలో విద్యార్థులు రాణించేందుకు అవసరమైన సాంకేతిక సహాయాన్ని అందిస్తామన్నారు. కళాశాల కరస్పాండెంట్ లయన్ డా.ముద్దాడ బాలభూపాలనాయుడు, ప్రిన్సిపాల్ మెండ మోహన్‌దాసునాయుడు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వ్యక్తిగత నైపుణ్యాల అభివృద్ధి సంస్థ ప్రతినిధి దివ్యశ్రీ

రూ.29 లక్షలతో అభివృద్ధి పనులు

రేవుఅంపలాం(పోలాకి): మండలంలోని గంగివలస, చెల్లాయివలస, రేవుఅంపలాం గ్రామాల్లో రూ.29లక్షలతో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్టు మండల ఇంజనీర్ బి.జయప్రకాష్ చెప్పారు. రేవు అంపలాం వద్ద కల్వర్ట్ వంతెన నిర్మాణ పనులను ఆయన మంగళవారం పరిశీలించేందుకు విచ్చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గంగివలస, చింతువానిపేట రహదారి నిర్మాణానికి రూ.17లక్షలు, రేవు అంపలాం కల్వర్ట్ నిర్మాణానికి రూ.12లక్షలు వ్యవసాయ మార్కెట్ కమిటీ నిధులు, ఎన్ఆర్‌జీఎస్ నిధులు వెచ్చిస్తున్నట్టు తెలిపారు. ఏఎంసీ ఛైర్మన్ బైరి భాస్కరరావుకు, అధికారులకు స్థానిక నాయకులు అభినందనలు తెలిపారు.

దీర్ఘాశి అండర్‌డ్రైనేజీ పనుల పరిశీలన

పొలాకి(దీర్ఘాశి): దీర్ఘాశిలో వారం రోజులుగా చేపడుతున్న అండర్ డ్రైనేజీ పనులను సంబంధిత పంచాయతీరాజ్ డీఈ రామం మంగళవారం స్వయంగా పరిశీలించారు. ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అండర్ డ్రైనేజీ నిర్మాణానికి రూ.15లక్షలు, ఎన్ఆర్‌జీఎస్, పంచాయతీ నిధులతో సీసీ రహదారి పనులు చేపడుతున్నట్టు డీఈ వివరించారు. ఆయన వెంట మండల ఇంజనీర్ జయప్రకాష్ ఉన్నారు.

చంద్రన్న బీమా పంపిణీ

జడూరు(పోలాకి): జడూరు పంచాయతీ చిన్నజడూరు గ్రామానికి చెందిన పి.తవిటమ్మ ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందింది. ఈమేరకు జడ్పీటీసీ సభ్యుడు గొండు రామన్న, సర్పంచ్ గొండు జ్యోతి ఆధ్వర్యంలో మృతురాలి భర్త పాపయ్యకు రూ.5వేల చంద్రన్న బీమా చెక్కును అందజేశారు. పోలాకి పంచాయతీ గంటపేటలో ఇటీవల పాముకాటుకు మృతిచెందిన పి.చెవులమ్మ కుటుంబ సభ్యులకు చంద్రన్న బీమా ద్వారా మంజూరైన రూ.5వేల చెక్కును సర్పంచ్ లుకలాపు కల్పనా రాంబాబు అందజేశారు.

రహదారికి ఇరువైపులా మొక్కలు నాటించండి

పోలాకి: వెలుగు సంస్థద్వారా ఎంపిక చేసిన గ్రామాల్లో రహదారికి ఇరువైపులా మొక్కలు నాటాలని వెలుగు ఏపీఎం శ్రీనివాసబాబా మహిళా సంఘాల సభ్యులకు సూచించారు. వెలుగు కార్యాలయంలో మహిళా సంఘాల సభ్యులతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. డోలఅంపలాం, ఈదులవలస, తలసముద్రం, జడూరు, చీడివలస, బెలమర, సుసరాం గ్రామాల్లో 5,200 మొక్కలను నాటి, వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత అప్పగించామన్నారు.

● ట్రాన్స్‌ఫార్మర్‌ను అల్లుకుంటున్న పాదులు
● విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం

అల్లుకున్న నిర్లక్ష్యం

జలుమూరు: విద్యుత్ శాఖాధికారుల నిర్లక్ష్యం వల్ల ట్రాన్సుఫార్మర్లపై పాదులు అల్లుకుంటున్నాయి. మండలంలోని రామయ్యవలస శివారునున్న త్రీఫేస్ ట్రాన్సుఫార్మర్‌కు దోసపాదు అల్లుకొని విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. చిన్నపాటి వర్షం పడినా.. గాలి వీచినా ట్రాన్సుఫార్మర్‌కు తీగలు అల్లుకు న్నందున విద్యుత్ సరఫరా నిలిచిపోతుంది. ఈ పాదులు తొలగించడానికి సంబంధిత విద్యుత్ శాఖాధికారులు చర్యలు చేపట్టక పోవడం వారి పనితనానికి నిదర్శనం. ఇప్పటికైనా స్పందించి ట్రాన్సుఫార్మర్‌కు అల్లుకున్న తీగెలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌ను పాదులు అల్లుకున్న దృశ్యం



శాస్త్రీయ విధానాలను పాటించండి

'పొలం పిలుస్తోంది'లో రైతులకు ఏవోల సూచన

లుకలాం (నరసన్నపేట): ఆధునిక వ్యవసాయ పద్ధతులను పాటించడం ద్వారా అధిక దిగుబడులను సాధించవచ్చునని ఎంఈవో వడ్డాది శ్రీనివాసరావు అన్నారు. లుకలాంలో మంగళవారం పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. రసాయనిక ఎరువులను అతిగా వినియోగించడం ద్వారా దోమ సోకే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సూర్యనారాయణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ కేఎల్ఎన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జలుమూరు: మండలంలో కొన్ని ప్రాంతాల్లో వరికి అగ్గితెగులు కనిపిస్తోందని వాటిని నివారణకు రైతులు చర్యలు తీసుకోవాలని వ్యవసాయాధికారి డి.విజయభాస్కరరావు తెలిపారు. మండలంలోని రావిపాడు, ఏనేటికొత్తూరు గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన పాల్గొని వరిపొలాలను పరిశీలించారు. ఈ ప్రాంతంలో వరికి అగ్గితెగులు సోకినట్లు గుర్తించారు. కార్యక్రమంలో ఎంపీఈవోలు అనంతరావు, సౌజన్య, పలువురు రైతులు పాల్గొన్నారు.



పోలాకి.. రహిమాన్‌పురంలో రైతులకు సూచనలిస్తున్న ఏవో వెంకటరావు

రహిమాన్‌పురం(పోలాకి): రైతులు యాంత్రీకరణ వైపు మొగ్గుచూపాలని వ్యవసాయ సాగులో ఆధునిక పద్ధతులు అలవరచుకోవాలని మండల ఏవో సీహెచ్ వెంకటరావు సూచించారు. రహిమాన్ పురంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఏవో మాట్లాడుతూ దమ్ములో ఎరువులు అధికంగా వినియోగించవద్దన్నారు. వెదలు వేసే రైతులు కాలిబాటలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలనే వినియోగించండి

పోలాకి: రంగు రంగుల వినాయకుల విగ్రహాలు మార్కెట్లో లభిస్తున్నాయని వాటి స్థానంలో మట్టిబొమ్మలు వినియోగిస్తే మంచిదని వినియోగదారుల సంఘం నాయకులు కె.సత్యమూర్తి, ఉమ కోరారు. వారు మంగళవారం మాట్లాడుతూ మార్కెట్లో ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన వినాయక విగ్రహాల అమ్మకాలను నిలుపుదల చేయాలని వారు కోరారు.

నగిరికటకం (జలుమూరు): పర్యావరణానికి ముప్పు కలిగించే ప్లాస్టరాఫ్‌పారిస్ వినాయక విగ్రహాలు వద్దని, మట్టితో తయారుచేసినవే ముద్దు అని నగిరికటకం గ్రామానికి చెందిన శిల్పి రాజాన రవికుమార్ తెలిపారు. మండలంలో మట్టి విగ్రహాలు తయారు చేయడంలో దిట్టయిన రవికుమార్ మాట్లాడుతూ ప్లాస్టరాఫ్ పారిస్‌తో తయారుచేసే గణపతి విగ్రహాలు పూజకు పనికిరావన్నారు. మట్టితో తయారుచేసినవాటిని మాత్రమే పూజకు వినియోగించాలని తెలియజేశారు. మట్టితో తయారుచేసిన విగ్రహానికి ఎటువంటి రంగులు లేకున్నా కళగా కనిపిస్తుందని ఆయన వివరించారు. కృత్రిమ రంగుల వల్ల ఎలర్జీ వంటి వ్యాధులు వస్తాయని, మట్టి విగ్రహాల వల్ల ఎటువంటి హానీ ఉండదని చెప్పారు.



మట్టి విగ్రహాల తయారీలో రవికుమార్ కుటుంబ సభ్యులు

ఏసీబీ పట్టుకున్న బియ్యం సంక్షేమాధికారికి అప్పగింత

సారవకోట: ఇటీవల సారవకోట సమీకృత వసతి గృహంలో దాడులు నిర్వహించి ఏసీబీ అధికారులు పట్టుకున్న 250 కిలోల బియ్యాన్ని వసతి గృహం సంక్షేమాధికారి చల్ల సత్యనారాయణకు పాలకొండ ఏఎస్‌డబ్ల్యూవో ప్రేమభూషణరావు మంగళవారం అప్పగించారు. అలాగే విద్యార్థులకు ఇవ్వవలసిన రూ.850 కూడా అప్పగించారు. స్థానిక సమీకృత వసతి గృహానికి ఏఎస్‌డబ్ల్యూవో మంగళవారం విచ్చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఈ ఏడాది జిల్లాలో 15వసతి గృహాలు విలీనం చేశారని తెలిపారు. చల్ల సత్యనారాయణ బీసీ కోటాలో ఈ వసతి గృహానికి వచ్చారని చెప్పారు.



మాట్లాడుతున్న ఏఎస్‌డబ్ల్యూవో ప్రేమభూషణరావు

సీపీఎస్ రద్దు చేయండి

సారవకోట: సీపీఎస్ విధానం రద్దు చేయాలని స్థానిక ఎంఆర్‌సీ వద్ద పలువురు ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. సెప్టెంబర్1న నిర్వహించే మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో లుకలాపు హిమగిరి, రావాడ యోగేశ్వరరావు, వై.జయరాం, జె.నాగేశ్వి, ఎం.చిన్నమ్మడుతో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సామరస్యంగా సమస్యలు పరిష్కరించుకోండి

ఉరజాం(పోలాకి): గ్రామీణ ప్రాంతాల్లో సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని తహసీల్దార్ జెన్ని రామారావు హితవు పలికారు. ఉరజాంలో సర్పంచ్ కణితి సత్తిబాబు అధ్యక్షతన మంగళవారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఇటీవల గ్రామంలో దళితులకు సామాజికంగా వివక్షకు గురిచేసిన కారణంగా సమావేశంలో సమస్యలపై సమీక్షించారు. కార్యక్రమంలో కుల వివక్ష పోరాట కమిటీ నాయకులు సురేష్‌బాబు, ఎంపీడీవో అలివేలు మంగమ్మ, పంచాయతీ అధికారి రవికుమార్, ఎస్‌ఐ అబ్రహం, ఏపీవో సీతారం తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సు వాయిదా

నరసన్నపేట: ఈనెల 25, 26వ తేదీల్లో నిర్వహించే రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమం వచ్చేనెల మొదటి గురు, శుక్రవారాల్లో నిర్వహించనున్నట్లు తహసీల్దార్ జల్లేపల్లి రామారావు చెప్పారు.

130మందికి నేత్ర పరీక్షలు

సారవకోట: మండలంలోని అలుదు ప్రాథమిక పాఠశాలలో స్వర్గీయ వరుదు పరిమళ మెమోరియల్ ట్రస్టు అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ, శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రి నిర్వహించిన ఈ శిబిరంలో విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రి వైద్యాధికారి జ్యోతి ప్రకాష్ రోగులకు పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో 130మంది రోగులు పాల్గొన్నారు. ఉత్తరాంధ్ర వైసీపీ మహిళా విభాగం కన్వీనర్ వరుదు కళ్యాణి, ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

టెలీ కాన్ఫరెన్స్‌కు విద్యుత్ అంతరాయం

సారవకోట: ఉపాధ్యాయులకు మంగళవారం నిర్వహించే టెలీ కాన్ఫరెన్స్‌కు విద్యుత్ అంతరాయం ఏర్పడింది. సారవకోట పరిధిలో ఉదయంనుంచి విద్యుత్ నిలిపివేయడంతో కాన్ఫరెన్స్ నిర్వహించలేకపోయారు.

గ్యాస్ సమాచారం

నరసన్నపేట: స్థానిక హెచ్‌పీ గ్యాస్ వినియోగదారులు ఈనెల 20న బుక్‌చేసిన వారికి, ఈనెల 19న బుక్ చేసిన ఇండియన్ గ్యాస్ వినియోగదారులకు మంగళవారం గ్యాస్ పంపిణీ చేయనున్నారు.

నరసన్నపేటలో సినిమాలు

శ్రీదేవి - నేనే రాజు.. నేనే మంత్రి
రాజేశ్వరి - లై
శ్రీవెంకటేశ్వర - జయ జానకి నాయక

గెస్ట్ అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులు

పాలకొండ రూరల్: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తాత్కాలిక గెస్ట్ మెంటర్‌గా పని చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ పప్పల కృష్ణారావు తెలిపారు. పీజీలో మేథ్స్ లేదా ఎంటెక్, ఎంసీఏ, ఎంఎస్సీ, బీటెక్ అభ్యర్థులు అర్హులన్నారు. ఎంపికైన అభ్యర్థులకు గంటకు రూ.100 చొప్పున గౌరవ వేతనం ఇస్తామన్నారు. అభ్యర్థులు బయోడేటాతో ఈనెల 26లోగా జేకేసీ కోఆర్డినేటర్ ఆర్.రవికుమార్‌కు అందజేయాలన్నారు. అభ్యర్థులను మౌఖిక పరీక్ష ఆధారంగా ఎంపిక చేయడం జరుగుతుందని, దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈనెల 28న ఉదయం 11 గంటలకు కళాశాలలో హాజరుకావాలన్నారు.

పెరుగుతున్న గిరిజన డ్రాపౌట్లు

మన్యంలో పలు పాఠశాలలను రేష నలైజేషన్ పేరుతో ఇతర పాఠశాల ల్లో విలీనం చేయడంతో పలు గ్రామాల విద్యార్థులు డ్రాపౌట్లుగా మిగులుతున్నారు.. సమీప గ్రామాల పాఠ శాలల్లో కలిపివేయడం, ఉపా ధ్యాయులను బదిలీ చేయడంతో పలు గ్రామాల్లోని ప్రజలు తమ పిల్లలను పంపేందుకు ఇబ్బందిపడుతున్నా రు.. మొత్తం 4 వేల మంది డ్రాపౌ ట్లుగా తయారైనా ఐటీడీఏ అధికారులు స్పందించడం లేదన్న విమర్శలొస్తున్నాయి.. ఒక్కతలయుపగూడ లోనే 20 మంది విద్యార్థులు రెండు కిలోమీ టర్ల దూరంలో ఉన్న పాఠశాలకు వెళ్లాల్సి వస్తోంది. దీనిపై 'ఆంధ్రజ్యోతి' కథనం...

● మన్యంలో పాఠశాలల ఎత్తివేతే కారణం ● పక్కగ్రామం వెళ్లేందుకు విద్యార్థుల సనేమిరా ● పాఠశాల పునరుద్ధరించాలంటున్న తలయిపగూడ గ్రామస్థులు

సీతంపేట రూరల్: మా గ్రామంలో సుమారు 20 మంది పిల్లలున్నారు.. అయితే పాఠశాలను ఎత్తివేసి మరో పాఠశాలకు వెళ్లమనడం ఏమిటని, తమ పిల్లలను ఎలా చదివించేదని తలయిపగూడ గిరిజనులు ప్రశ్నిస్తున్నారు. కుడ్డపల్లి పంచాయతీ తలయిప గూడలో 20 గిరిజన కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. ఈ గ్రామంలో ఐటీడీఏ ఆధ్వ ర్యంలో పాఠశాలను ఏర్పాటు చేశారు. 20 మంది వరకు విద్యార్థులు ఇక్కడ ఉన్న ప్పటికీ విద్యార్థులు లేరని నెపంతో పాఠశాలను ఎత్తివేసి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈతమానుగూడ పాఠశాలలో విలీనం చేశారు. ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయుడిని అక్కడికే బదిలీ చేశారు. దీంతో గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ తమ పిల్లలను రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న పాఠశాలకు ఎలా పంపేదని ప్రశ్నిస్తున్నారు. గ్రామంలోని పాఠశాలను పునరుద్ధరించాలని ఫిబ్రవరిలో గిరిజన దర్బార్‌లో గ్రామస్థులు ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు సంబంధిత అధికారులు పట్టించుకోలేదని విమర్శిస్తున్నారు. దీంతో పిల్లలు ఇంటి వద్దనే ఉంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమ పిల్లలు చదువుకొని ఉన్నత స్థానాలకు వెళతారని భావించారని, అయితే ఆశలు అడియాశలవుతున్నాయని గ్రామస్థులు సవర దరిసయ్య, సవర జమ్మయ్య, సవర సన్నాయి ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. గిరిజన విద్య బలోపేతానికి పీఎంఆర్సీలో సిబ్బందిని నియమించారు.. వీరు గ్రామాల్లో విద్యార్థులు డ్రాపౌట్స్ నివారణకు చర్యలు చేపట్టాల్సి ఉన్నా ఆ దిశగా చర్యలు శూన్యం. ఇప్పటికైనా అధి కారులు స్పందించి గ్రామంలో పాఠశాల పునరుద్ధరించాలని వారు వేడుకుంటున్నారు. దీనిపై డిప్యూటీ డీఈవో రామ్మోహన్‌రావు వద్ద 'ఆంధ్రజ్యోతి' ప్రస్తావించగా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని వివరించారు.



డ్రాపౌట్ విద్యార్థులు

నిరుపేద కుటుంబాలకు చంద్రన్న బీమా అండ



బీమా చెక్కులను అందజేస్తున్న కొండలరావు తదితరులు

పాలకొండ టౌన్: నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన చంద్రన్నబీమా అండగా ఉంటుందని నగరపంచాయతీ కమిషనర్ పి.బాలాజీప్రసాద్, అభివృద్ధి కమిటీ సమన్వయకర్త పల్లా కొండలరావు అన్నారు. పట్టణంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలకు మంగళవారం బీమా చెక్కులను అందించారు. 8, 11, 15 వార్డుల పరిధిలో ఇటీవల మృతి చెందిన మీసాల సింహాద్రి, నల్లబాటి సూర్యారావు, బాసూరు రామకృష్ణల భార్యలు లక్ష్మీతులసి, నీలవేణ, సరోజినిలు ఒక్కొక్కరికి రూ.25 వేలు చొప్పున చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు గంటా సంతోష్, కౌన్సిలర్ ఆనాపు జవరాజు, టీపీవో వరప్రసాద్, మెప్మా సత్యతవి, బీమామిత్ర సంధ్య తదితరులు పాల్గొన్నారు.

దేవాదాయ శాఖకు కల్యాణ మండపం అప్పగింత



మాట్లాడుతున్న ఆలయ కమిటీ చైర్మన్ 'దుప్పాడ'

పాలకొండ రూరల్: కోటదుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో పాలకొండకు చెందిన ఎన్‌ఆర్‌ఐ కడియం విశ్వేశ్వరశాస్త్రి ఆర్థిక సహాయంతో నిర్మించిన కల్యాణ మండపాన్ని దేవా లయానికి అప్పగించినట్టు ఆలయ కమిటీ చైర్మన్ దుప్పాడ పాపినాయుడు పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ.. విశ్వేశ్వరశాస్త్రి ఇప్పటికే ఆలయ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. ఆయన చేసిన సాయంతో నిర్మించిన కల్యాణ మండ పాన్ని దేవాదాయశాఖకు అప్పగిస్తున్నట్టు ఆయన సోదరుడు డాక్టర్ కె.చిరంజీవి తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. ఇంకా చిన్ని చిన్న నిర్మాణ పనులు చేపట్టాల్సి ఉందని, దాతలు ముందుకు వచ్చి సాయం అందించాలని కోరారు. దసరా ఉత్సవాల సమయానికి కల్యాణ మండపం ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. దాతల సాయంతో ఆలయ ప్రాంగణంలో రేకుల షెడ్‌ల నిర్మిస్తామన్నారు. సమావేశంలో ఆలయ ప్రధాన అర్చకుడు దార్లపూడి లక్ష్మీప్రసాద్‌శర్మ, కమిటీ సభ్యులు లెంక రమణ, పైల అక్కయ్యనాయుడు, దుప్పాడ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఫ్రెషర్స్ డే

పాలకొండ రూరల్: స్థానిక ఎలైట్ జూనియర్ కళాశాలలో మంగళవారం ఫ్రెషర్స్‌డే నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ నీలాపు సూర్యనారాయణ, డాక్టర్ ఐఏఎన్ పట్నాయక్ మాట్లాడుతూ.. విద్యార్థులకు ఇంటర్మీడియట్ కీలకమన్నారు. క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ కణపాక చౌదరినాయుడు, జి.అప్పల నాయుడు, పీవీ రమణ తదితరులు పాల్గొన్నారు.



డ్యాన్స్ చేస్తున్న విద్యార్థినులు

పాసుపుస్తకాల పంపిణీలో ప్రత్యేక శ్రద్ధ వహించండి

వీరఘట్టం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తహసీల్దార్ ఎంవీ రమణ తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో మీసేవ కేంద్రాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మీసేవా కేంద్రాలను తమకు మంజూరు చేసిన గ్రామాల్లోనే తప్పనిసరిగా నిర్వహించాలని, అధిక మొత్తాలను వసూలు చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ సుందరరావు, ఆర్ఐలు సన్యాసిరావు, రమేష్, సీఎస్‌డీటీ ఆర్.సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహసీల్దార్

సినిమాలు

పాలకొండ

శ్రీరామ- నేనే రాజు నేనే మంత్రి

శ్రీవెంకటగౌరి- జయ జానకి నాయక

వీరఘట్టం

బీఎంఆర్- జయ జానకి నాయక

కార్మిక పక్షపాతి 'ఎన్‌ఎంయూ'



మాట్లాడుతున్న రీజనల్ అధ్యక్షుడు శ్రీనివాసరాజు



మాట్లాడుతున్న ఈయూ నాయకుడు

పాలకొండ టౌన్: కార్మికుల పక్షపాతని నేషనల్ మజ్దూర్ యూనియన్ అని ఆ సంఘం రీజనల్ అధ్యక్ష, కార్యదర్శులు కె.శ్రీనివాసరాజు, పీవీవీ మోహన్ అన్నారు. మంగళవారం ఎన్‌ఎంయూ స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా సంస్థాపక దినోత్సవాన్ని స్థానికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్మికుల సంక్షేమానికి ఎన్‌ఎంయూ నిరంతరం పాటుపడుతుందన్నారు. కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత తమ సంఘానికే దక్కుతుందన్నారు. ఈసందర్భంగా ఎన్‌ఎంయూ వ్యవస్థాపకులు దివంగత పి.రామ్మోహనరావు యూనియన్ పోరాటానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో రీజనల్ అధ్యక్ష, కార్యదర్శులు బీఎస్ రాములు, ఎంఏరాజు, డివిజనల్ చైర్మన్ ఎంఎస్ రావు, కార్యదర్శి జీఎస్‌రావు, పాలకొండ డిపో అధ్యక్ష, కార్యదర్శులు కేఆర్ఎస్ పట్నాయక్, ఎం.వైకుంఠరావుపాల్గొన్నారు.

'కార్మికులను తాకట్టు పెట్టింది'

పాలకొండ రూరల్: ఆర్టీసీ కార్మికులను ఎన్‌ఎంయూ యాజమాన్యానికి తాకట్టు పెట్టిందని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రీజనల్ కార్యదర్శి బాసూరు కృష్ణమూర్తి ఆరోపించారు. మంగళవారం డిపో కార్యాలయంలో ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నష్టాల పేరుతో తెలుగు వెలుగు బస్సులను తగ్గిస్తూ ప్రజా రవాణా వ్యవస్థని ప్రజలకు దూరం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో ఎంవీఎస్ నారాయణ, ఎండీ అజీమ్, డీజీరావు, డీజే బాబు, ఎస్.ఆర్‌కుమార్, ఎస్ఎన్‌రాజు పాల్గొన్నారు.

సిబ్బంది సమ్మెతో మూతపడిన బ్యాంకులు

పాలకొండ టౌన్: పాలకొండలో అన్ని బ్యాంకులు మంగళవారం మూతపడడంతో ఖాతాదారులు ఇబ్బందులు పడ్డారు. బ్యాంకింగ్ సంస్కరణలు, ఎఫ్ఆర్‌డీఐ బిల్లుకు నిరసనగా బ్యాంకు యూనియన్‌లు ఇచ్చిన పిలుపు మేరకు అన్ని బ్యాంకుల సిబ్బంది సమ్మెలో పాల్గొ నడంతో బ్యాంకులు తెరుచుకోలేదు. ఎస్‌బీఐ రెండు శాఖలతోపాటు ఆంధ్రాబ్యాంకు, వికాస గ్రామీణ బ్యాంకు, డీసీసీబీ, యూనియన్ బ్యాంకు, విజయ, కెనరా బ్యాంకులు మూతపడడంతో లక్షలాది రూపాయల లావాదేవీలు నిలిచిపోయా యి. ఏటీఎంలలో సైతం నగదు లభ్యం కాకపోవడంతో ఖాతాదారులు అవస్థలకు గురయ్యారు.



పాలకొండలో మూసివేసి ఉన్న స్టేట్‌బ్యాంకు

వీరఘట్టం: ప్రభుత్వం చేపట్టిన నూతన సంస్కరణలకు వ్యతిరేకంగా మంగళవారం అన్ని బ్యాంకు శాఖల సిబ్బంది సమ్మెకు దిగారు. దీంతో బ్యాంకులు మూత పడ్డాయి. స్టేట్‌బ్యాంకు, ఆంధ్రాబ్యాంకు, గ్రామీణ బ్యాంకులు పనిచేయకపోవడంతో ఖాతాదారులు పలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

పట్టాల పంపిణీకి రంగం సిద్ధం

ఎల్.ఎన్.పేట: వంశధార ఫేజ్-2 ప్రాజెక్టు నిర్మాణంలో నిర్వాసితులైన పాడలి గ్రామ నిర్వాసతులకు మండల పరిధి శ్యామలాపురం గ్రామం వద్ద పునరావాస కాలనీలో ఇళ్ల పట్టాలు పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేసినట్లు తహసీల్దార్ కె.అప్పారావు తెలిపారు. పాడలి నిర్వాసితులైన 197 మందికి ఒక్కొక్కరికి 5 సెంట్ల ఇంటి స్థలం ఇచ్చేందుకు శాఖా పరంగా అన్ని చర్యలు చేపట్టినట్లు చెప్పారు. హిరమండలం తహసీల్దార్ నుంచి నిర్వాసితుల జాబితా వచ్చిన వెంటనే పట్టాలిస్తామన్నారు. పునరావాస కాలనీ స్థలానికి సమీపంలో శ్మశాన వాటిక ఉండడం, వంశధార ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ కాలువ వస్తున్నందున నిర్వాసితులకు పట్టాలు తగ్గిపోయే అవకాశముందని తెలిపారు.

'విద్యా రంగానికి ప్రాధాన్యం పెరిగింది'



విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

చాపర(మెళియాపుట్టి): టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యా రంగానికి అధిక ప్రాధాన్యం ఇచ్చి నిధులు కేటాయించినట్లు టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు అనపాన రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన చాపర జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేసి మాట్లాడారు. ప్రతి పేదవాడు కార్పొరేట్ కళాశాలలో చదివేలా ప్రోత్సాహకాలు ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లాకాంతం పుణ్యవతి, నాగేశ్వరరావు, చైర్మన్ దారపు దామోదరరావు, రవ్వల దుర్యోధన, గూడ రామారావు, హెచ్ఎం గణపతిరావు, ఉపాధ్యాయులు ఎం.మన్మధరావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

'సమాజాభివృద్ధికి టీచర్లు మూలస్తంభాలు'

ఎల్.ఎన్.పేట: సమాజాభివృద్ధికి ఉపాధ్యాయులే మూలస్తంభాలని మండల ప్రత్యేకాహ్వానితుడు ఒమ్మి ఆనందరావు అన్నారు. మంగళవారం ఆయన ఉపాధ్యాయుల శిక్షణ తరగతుల్లో మాట్లాడారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని సూచించారు. ప్రాథమిక స్థాయి నుంచే నైతిక విలువల గురించి నేర్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ కె.ఉపేంద్ర, సీఆర్పీలు ఎం.సింహాచలం, శ్రీధర్, పి.శ్రీనివాసరావు, అచ్యుతరావు పాల్గొన్నారు.

ఆధునిక వ్యవసాయమే మంచిది



పొలంబడి నిర్వహిస్తున్న వ్యవసాయాధికారులు

నందవ(మెళియాపుట్టి): రైతులకు ఆధునిక వ్యవసాయమే మంచిదని వ్యవసాయాధికారి వై.విద్య తెలిపారు. మంగళవారం ఆమె పరశురాంపురం పంచాయతీ పరిధి నందవ గ్రామంలో పొలంబడి కార్యక్రమంలో మాట్లాడారు. వ్యవసాయ యాంత్రీకరణతో రైతులకు పెట్టుబడి తగ్గడంతో పాటు దిగుబడి పెరుగుతుందని చెప్పారు. వ్యవసాయ శాఖ ద్వారా సబ్సిడీపై యంత్రాలు పంపిణీ చేస్తున్నామని, ఈ అవకాశాన్ని వినియోగించుకునేందుకు రైతులు ముందుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ సంఘ కార్యవర్గం ఎంపిక

పాతపట్నం: విశ్వబ్రాహ్మణ సంఘ కొత్త కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అధ్యక్షుడు పొందూరు కృష్ణారావు తెలిపారు. స్థానిక నీలకంఠేశ్వర ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో ఎన్నిక నిర్వహించారు. ఉపాధ్యక్షులుగా దమరసింగి కామరాజు, గానుగుల గణపతి, ప్రధాన కార్యదర్శిగా గెడ్డాపు ఈశ్వరరావు, ఉప కార్యదర్శులుగా తాతి హరిశ్చంద్రుడు, పొట్నూరు ఉపేంద్రాచారి, కోశాధికారిగా పొట్నూరు చలపతిరావు, కార్యవర్గ సభ్యులుగా కూతి సింహాచలం, అత్తిలి ఆదినారాయణ, రాయమల జీవన్న, గానుగుల కృష్ణారావు, రాయల అన్నాజీరావు, దంతిని సోమేశ్వరరావు, పి.రామారావు ఎన్నికయ్యారు.

మూతపడ్డ బ్యాంకులు

కొత్తూరు: ప్రభుత్వం చేపట్టిన నూతన సంస్కరణలకు వ్యతిరేకంగా మంగళవారం మండలంలో అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులు మూతపడ్డాయి. దీంతో ఖాతాదారులు పలు అవస్థలకు గురయ్యారు. స్టేట్‌బ్యాంకు, ఆంధ్రాబ్యాంకు, గ్రామీణ బ్యాంకు పనిచేయకపోవడంతో ఖాతాదారులు నిరాశతో వెనుదిరిగారు.

'ఆర్థిక స్వావలంబనతోనే భద్రత'



ప్రసంగిస్తున్న ఎంపీపీ శారద

పాతపట్నం: ఆర్థిక స్వావలంబనతోనే మహిళలకు భద్రత ఉంటుందని పాతపట్నం ఎంపీపీ కొల్లా శారద అన్నారు. ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం యూఎన్ ఉమెన్ నియోజకవర్గ స్థాయిలో స్వీప్ స్వచ్ఛంద సేవా సంస్థ సారథ్యంలో నిర్వహించిన శిక్షణ తరగతుల్లో ఆమె ముఖ్య అతిథిగా మాట్లాడారు. మహిళలు మారుతున్న కాలానికి అనుగుణంగా మారి అన్ని విషయాల్లోనూ చైతన్యవంతులు కావాలన్నారు. విద్యా రంగం, ఉద్యోగాలతోపాటు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకొని రాజకీయాల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. నాయకత్వ లక్షణాలు పెంపొందించుకొనే దిశగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి.చిన్నమ్ముడు, జడ్పీటీసీ సభ్యురాలు సీమ మీనాక్షీదేవి, పాతపట్నం, మెళియా పుట్టి, హిరమండలం, కొత్తూరు, ఎల్.ఎన్.పేట మండలాలకు చెందిన ఆహ్వానితులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సరైన విద్య, ఆహారం అందించాలి

కొత్తూరు: విద్యార్థులకు సరైన విద్య, ఆహారాన్ని సక్రమంగా అందించి మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని సర్వశిక్ష అభియాన్ అధికారి త్రినాధరావు అన్నారు. మంగళవారం ఆయన వసప కేజీబీవీని సందర్శించి సమస్యలను అడిగితెలుసుకున్నారు. మైదానం, ప్రహరీ లేకపోవడంతో విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యను త్వరలో పరిష్కరిస్తామని చెప్పారు. ఆయన వెంట ఎంఈవో త్రినాధరావు, నర్సింహ తదితరులు ఉన్నారు.



కేజీబీవీలో సమస్యలను అడిగి తెలుసుకుంటున్న సర్వశిక్ష అభియాన్ అధికారులు →

ఉద్యానవన శాఖకు చేరిన పనిముట్లు



పనిముట్లు అన్‌లోడ్ చేయిస్తున్న సిబ్బంది

పాతపట్నం: ఉద్యానవన శాఖ ద్వారా జీడి తోటలు పెంచే గిరిజనులకు ఇచ్చేందుకు పనిముట్లు ఎంపీడీవో కార్యాలయానికి చేరాయి. ఈసందర్భంగా ఉద్యానవన శాఖాధికారి ఝాన్సీరాణి మాట్లాడుతూ ఒక ఎకరాకు ఒక యూనిట్‌గా పరిగణలోకి తీసుకొని మండలంలో 346 మంది గిరిజన జీడిమామిడి సాగుదారులను గుర్తించినట్లు చెప్పారు. ఒక్కో సాగుదారునికి రూ.4 వేల విలువచేసే పనిముట్ల కిట్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కిట్లలో కత్తులు-2, రంపాలు-4, పొడుగు రంపం ఉంటాయని పేర్కొన్నారు. ఎండిపోయిన జీడి మామిడి చిగుళ్లను కటింగ్ తదతర ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిపారు.

చంద్రన్న బీమా పంపిణీ

ఆర్ఎల్పురం(పాతపట్నం): చంద్రన్న బీమా సామాన్యులకు వరమని టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు పైల లక్ష్మయ్య అన్నారు. మండల పరిధి రౌతులక్ష్మీపురం గ్రామానికి చెందిన వి.దండాశి ఇటీవల మృతిచెందగా ఆయన భార్య సుందరమ్మకు రూ.5 వేల నగదు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జోల వెంకటరావు, మండల తెలుగు యువత అధ్యక్ష, కార్యదర్శులు పడాల తిరుపతిరావు, ఇప్పిలి రాజా, బీమామిత్ర బి.మోహిని తదితరులు పాల్గొన్నారు.



బీమా అందజేస్తున్న దృశ్యం

రికార్డులు సరిచేసే పనిలో అధికారులు



రికార్డులను సరిచేస్తున్న సిబ్బంది

కొత్తూరు: ఉపాధి హామీ పథకం పనుల పర్యవేక్షణకు కేంద్రం నుంచి బృందం వస్తుండటంతో అధికారులు రికార్డులను సరిచేసే పనిలో నిమగ్నమయ్యారు. కేంద్ర బృందం ఉపాధి హామీ రికార్డులను పరిశీలించేందుకు వస్తుండటంతో పంచాయతీలకు చెందిన ఫీల్డ్ అసిస్టెంట్లు వారి రికార్డులను నమోదు చేసే కార్యక్రమంలో మునిగిపోయారు.

పశువుల వ్యాన్ పట్టివేత



వ్యాన్‌లో పశువులు

మాతల(కొత్తూరు): బలద సంత నుంచి కోటబొమ్మాళి మండలం నారాయణవలస వెళ్తున్న పశువుల వ్యాన్‌ను మంగళవారం పోలీసులు మాతల వద్ద పట్టుకొన్నారు. వ్యాన్ డ్రైవర్‌ను అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. స్వాధీనం చేసుకున్న పశువులను మెళియాపుట్టి మండలం పట్టులోగాం తరలించినట్లు ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు.

లోక్ అదాలత్ వాయిదా

హిరమండలం: వంశధార నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 23న తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించ తలపెట్టిన లోక్ అదాలత్‌ను వాయిదా వేసినట్లు తహసీల్దార్ ఎం.కాళీప్రసాదరావు చెప్పారు. ఈ అదాలత్ ఎప్పుడు నిర్వహించేదీ త్వరలోనే తెలియజేస్తామన్నారు.

'డిసెంబరు 31కి ప్రతి ఇంటా మరుగుదొడ్డి'

మెళియాపుట్టి: ఈ ఏడాది డిసెంబరు 31 నాటికి ప్రతి కుటుంబానికి మరుగుదొడ్డి ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఎంపీడీవో ఎన్.రమేష్‌నాయుడు తెలిపారు. మండలంలో 7,200 కుటుంబాలకు మరుగుదొడ్లు ఉన్నాయని, 5,437 కుటుంబాలకు లేవని చెప్పారు. మండల స్థాయి అధికారులకు పంచాయతీలను అప్పజెప్పి ప్రతి అధికారి సేవలను వినియోగించుకోనున్నట్లు పేర్కొన్నారు. ఇందులో అశ్రద్ధ వహించిన అధికారులపై చర్యలు తప్పవన్నారు. సర్పంచ్‌లు సహకరిస్తేనే లక్ష్యాన్ని పూర్తిచేయగలమని తెలిపారు.

పాముకాటుతో ముగ్గురికి అస్వస్థత



ఆసుపత్రిలో లోకేశ్వరరావు

కొత్తూరు: వేర్వేరు ప్రాంతాల్లో పాము కాటుకు ముగ్గురు అస్వస్థులయ్యారు. ఆర్.కె.పురం గ్రామానికి చెందిన సింహాచలం మంగళవారం పొలంలో పనిచేస్తున్న సమయంలో పాముకాటు వేసింది. దీన్ని గమనించిన తోటి కూలీలు హుటాహుటిన ఆసుపత్రికి తీసుకువెళ్లడంతో వైద్యులు చికిత్స అందజేశారు. అలాగే కడుముకాలనీకి చెందిన సంజీవరావు, భామిని మండలం సతివాడ గ్రామానికి చెందిన లోకేశ్వరరావు కూడా పాము కాటువేయడంతో అస్వస్థత కుగుయ్యారు. వీరికి వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్ చికిత్స అందజేశారు. వీరంతా ప్రాణాపాయం నుంచి బైటపడ్డారు.

'నేతలను అడ్డుకోవడం విచారకరం'

కొత్తూరు: నిర్వాసిత గ్రామాల్లో సమస్యలు తెలుసుకునేందుకు వెళ్లిన వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులను పోలీసులు అడ్డుకోవడం విచారకరమని వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు బి.సుబ్బారావు, క్రాంతికుమార్ అన్నారు.

పాతపట్నంలో సినిమాలు

ఉమామహల్: జయ జానకి నాయక

హిరమండలంలో..

వరలక్ష్మి : లై

కొత్తూరులో..

గౌరీశంకర : జయ జానకి నాయక

ఉమాశంకర: లై

ఆంధ్రజ్యోతి
4
రాజాం
బుధవారం 23 ఆగస్టు 2017
రాజాం । సంతకవిటి । రేగిడి । వంగర

రోడ్డు పనులకు శ్రీకారం

రాజాంరూరల్: పట్టణ పరిధిలోని పోలీసుస్టేషన్ రోడ్డులో రహదారి నిర్మాణానికి నగరపంచాయతీ అధికారులు చర్యలు చేపట్టారు. రూ.10 లక్షలతో చీపురపల్లి వెళ్లే ప్రధాన రహదారి నుంచి వాసవి కల్యాణ మండపం వరకు రోడ్డు నిర్మించేందుకునిధులు మంజూరు చేయడంతో కాంట్రాక్టర్ మంగళవారం జేసీబీతో ఆ మార్గం చదును చేసేందుకు శ్రీకారం చుట్టారు.


జేసీబీతో చదును చేస్తున్న దృశ్యం

ఇన్‌చార్జి పాలనతో ఇక్కట్లు


- సాయంత్రమే విధులు
- సమస్యలపై వచ్చే వారికి నిరాశే..
- ఇదీ నగర పంచాయతీ కార్యాలయం తీరు..

రాజాంరూరల్: పట్టణంలోని ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై విన్నవించుకునేందుకు కార్యాలయానికి వచ్చినా వినే నాథుడే కరువవుతున్నారు.. దీంతో వారంతా నిరాశతో వెనుదిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.. దీనికి ప్రధానంగా నగర పంచాయతీకి కమిషనర్ నియామకం లేకపోవడం, ఆమదాలవలస కమిషనర్ రాము ఇక్కడ ఇన్‌చారిగా వ్యవహరిస్తుండడం, జి.సురేష్ కుమార్ ఇక్కడ రెగ్యులర్ ఏఈ కాగా ఈయన పాలకొండలో ఇన్‌చార్జి ఏఇగా వ్యవహరిస్తున్నారు.. దీంతో వీరిద్దరూ ఇక్కడ పూర్తిస్థాయిలో సేవలు అందించలేకున్నారు.. పట్టణంలో పారిశుధ్య పనులు, వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు తదితర సేవలు పర్యవేక్షించేవారు కరువవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. బాధ్యతలు వహించాల్సిన వీరిద్దరూ సాయం సమయాల్లో మాత్రమే ఇక్కడ విధులకు వస్తుండడంతో కిందిస్థాయి సిబ్బంది ఎవరికి వారే.. అన్న రీతిలో వ్యవహరిస్తున్నారు.. సిబ్బంది ఎప్పుడు వస్తారో, ఎక్కడ ఉంటారో తెలియని పరిస్థితి నెలకొంది.. దీంతో వివిధ సమస్యలపై వచ్చే ప్రజలకు ఎప్పుడూ సీట్లు ఖాళీగా కనిపిస్తుండడంతో విమర్శలొస్తున్నాయి.. వివిధ అభి వృద్ధి పనుల్లో కూడా తీవ్ర జాప్యం జరుగుతోందన్న వాదనలు వినిపిస్తున్నాయి.. నగరపంచాయతీ ఏర్పాటై సుమారు 12 ఏళ్లు కావస్తున్నా ఇంతవరకు ఎన్నికలు నిర్వహించకపోవడం, పాలకొండ ఆర్డీవోకి ప్రత్యేకాధికారి బాధ్యతలు అప్పగించడం, ఇన్‌చార్జి పాలన కొనసాగిస్తుండడంతో ప్రజల సమస్యలు తీరడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి నగర పంచాయతీకి పూర్తిస్థాయిలో అధికారులు, సిబ్బంది నియామకానికి చర్యలు తీసుకోవాలని పలువురు పట్టణ వాసులు కోరుతున్నారు.


నగర పంచాయతీ కార్యాలయం


ఫైలుపై సంతకం చేస్తున్న ఇన్‌చార్జి కమిషనర్

సమస్యలు చెప్పుకొనేందుకు వచ్చినా..



కాలువలు లేకపోవడంతో వర్షపునీరు ఇంటి లో కి వస్తోందని, ఇతర సమస్యలు చెబుదామని కార్యాలయానికి వచ్చినా అధికారులు ఉండడం లేదు.. దీంతో నిరాశతో వెనుదిరిగే పరిస్థితి ఏర్పడుతోంది.. రెగ్యులర్ అధికారులను నియమించి ప్రజల సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి.

-బంకి తమ్మినాయుడు, రాజాం

కొండను తవ్వేస్తున్నారు

- అక్రమంగా ఎర్రమట్టి తరలింపు


పొక్లెయిన్‌తో కొండ కంకరను తవ్వుతున్న దృశ్యం

రేగిడి: ఉంగరాడమెట్ట వద్ద ఉన్న ప్రభుత్వ కొండ నుంచి ఎర్రమట్టిని ఎటువంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా, అక్రమంగా తరలిస్తున్నారు. సర్వే నెంబరు 1, 5లో సుమారు 500 ఎకరాలు ప్రభుత్వ కొండపోరంబోకు ఉంది. సర్వే నెంబరు 5 లో కొంతమంది అక్రమంగా ఇళ్ల నిర్మాణాలు చేపట్టినప్పటికీ మరొకొందరు స్థలాలు ఆక్రమించేందుకు కొండను తవ్వుతున్నారు. విలువైన ప్రభుత్వ కొండపోరంబోకు ఇలా ఆక్రమణలకు పాల్పడడం ఎంతవరకు సమంజసమని పలువురు విమర్శిస్తున్నారు. కొండను పొక్లెయిన్‌లతో తవ్వి అక్రమంగా ఎర్రమట్టిని తరలిస్తున్నా రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి కొండకంకర అక్రమ తరలింపునకు అడ్డుకట్ట వేసివిధంగా చర్యలు తీసుకోవాలని గుళ్లపాడు పంచాయతీ ప్రజలు కోరుతున్నారు.

80 శాతం సబ్సిడీపై పరికరాలు


రైతులతో మాట్లాడుతున్న పీడీ

వీరఘట్టం: మొక్క జొన్న, కూరగాయల రైతుల కు 80 శాతం సబ్సిడీపై పరికరాలను అందజేయ నున్నట్టు మైక్రో ఇరిగేషన్ పీడీ జమదగ్ని అన్నారు. మంగళవారం స్థానిక కూర గాయల రైతులతో సమావేశం నిర్వహించారు. స్ప్రిం క్ల ర్లకు గతంలో 50 శాతం సబ్సిడీ ఇవ్వగా ప్రస్తుతం 80 శాతం సబ్సిడీ ఇస్తున్నారన్నారు. రైతులకు రెయిన్‌గన్‌లను 50 శాతం సబ్సిడీపై అందజేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అంతకు ముందు కూరగాయల పొలాలను పరిశీలించారు. సమావేశంలో వ్యవసాయశాఖ ఏడీ బి.రాజగోపాల్, ఉద్యాన శాఖ ఉపసంచాలకులు జ్యోత్స్న, జిల్లా కోఆర్డినేటర్ అసిరినాయుడు పాల్గొ న్నారు.

ట్రాఫిక్ కష్టాలు తప్పట్లే..!

రాజాంరూరల్: రాజాం పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదు. నిత్యం ట్రాఫిక్ సమస్యతో సతమతమవుతున్నారు. మంగళవారం భారీ వర్షం కురుస్తున్నా బొబ్బిలి రోడ్డు నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ట్రాఫిక్ నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వన్‌వే ఉండే సమయంలో భారీ వాహనాలు, బస్సులు, వన్‌వే మీదుగా పంపించేవారు. ప్రస్తుతం బొబ్బిలిరోడ్డు జంక్షన్‌లో ట్రాఫిక్ పోలీసులు లేకపోవడంతో బస్సులు, భారీ వాహనాలన్ని లోపలికి ప్రవేశిస్తుండడంతో ఎదురుగా వస్తున్న భారీ వాహనాలు తప్పించేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో సుమారు ట్రాఫిక్ నిలిచిపోయింది.


నిలిచిపోయిన వాహనాలు

55 అడుగుల గణపతి విగ్రహ ఏర్పాటుకు చర్యలు

- తొలిసారిగా పట్టణంలో..
- 21 రోజుల పాటు ఉత్సవాలు


భారీ సెట్టింగు

రాజాంరూరల్: రాజాం పట్టణంలో తొలిసారిగా భారీ విగ్రహం (55 అడుగులు)కు ఏర్పాటుకు స్థానిక రాణావీధి సమీపంలో ఏర్పాట్లు చేస్తున్నారు. పట్టణ కి రాణా మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 21 రోజుల పాటు గణపతి మహోత్సవాలు నిర్వహించనున్నారు. కోల్‌కతా నుంచి ప్రత్యేకంగా కళాకారులను తీసుకువచ్చి విగ్రహాలను తయారుచేయిస్తున్నారు. ఈనెల 25న వినాయక చవితిరోజున ప్రత్యేక పూజలు ప్రారంభిస్తారు. వచ్చేనెల 14 వరకు వేడుకలు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా రాణావీధిలో శ్రీనివాస టాకీస్‌రోడ్డు తదితర ప్రాంతాల్లో రంగురంగుల విద్యుద్దీపాలంకరణ ఏర్పాట్లలో సిబ్బంది నిమగ్న మయ్యారు. అలాగే కొండంపేట, డోలపేట, పొనుగుటివలస, పాలకొండ రోడ్డు, ట్యాక్సీ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నవ రాత్రులు నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నారు.


తయారు చేస్తున్న తాత్కాలిక మందిరం

నాణ్యతలేని విత్తనాలు విక్రయిస్తే చర్యలు


ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న ఏడీ

వీరఘట్టం: నాణ్యత లోపించిన విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయశాఖ ఏడీ బి.రాజగోపాల్ హెచ్చరించారు. మంగళవారం స్థానిక ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ధరలు, తూనికల విషయాల్లో ఎటువంటి ఫిర్యాదులు వచ్చినా చర్యలు తీసుకుంటామని, బయోమెట్రిక్ విధానం ద్వారా అమ్మకాలు చేపట్టాలని సూచించారు.

సాగు నీటి కాలువ పనులు

నడుకూరు (వీరఘట్టం): నడుకూరులో మంగళవారం సర్పంచ్ యర్రాపాత్రుని జయశ్రీ ఆధ్వర్యంలో సాగునీటి కాలువ పూడికలు తొలగించారు. దీనివల్ల సుమారు వంద ఎకరాల మేర రైతులకు పుష్కలంగా సాగునీరు లభించే అవకాశం ఉందని గ్రామస్థులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు వై.అర్చన, వార్డు సభ్యులు పాల్గొన్నారు.


పూడికలు తొలగిస్తున్న కూలీలు

రోడ్లపై వర్షపు నీరు..!

రాజాంరూరల్: వర్షాల కారణంగా పట్టణంలోని ప్రధాన రహదారులు దారుణంగా తయారవుతున్నాయి. రోడ్డుపై గోతుల్లో నీరుచేరి రోజుల తరబడి నిలిచిపోతుండడంతో వాహన చోదకులు, ప్రయాణికులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన రహదారికి రెండు వైపులా అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు లేకపోవడంతో వర్షపునీరు రోడ్లపై ప్రవహించడం వల్ల ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.


రోడ్డుపై నిల్వ ఉన్న వర్షపునీరు

బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి

శ్రీకాకుళం సిటీ: పాఠశాలల్లో బయోమెట్రిక్ హాజరు కచ్చితంగా అమలుచేయాలని డీఈవో డాక్టర్ ఆబోతుల ప్రభాకర రా వు ఆదేశించారు. మంగళవారం తన కార్యాలయంలో మండల విద్యాశాఖాధికారులు, ఉపాధ్యాయ సంఘ నేతలతో వేర్వేరుగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బయోమెట్రిక్ యంత్రాలు పనిచేయకపోతే సంబంధిత ఉపవిద్యాధికారి కార్యాలయానికి పంపాలన్నారు.

పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని సమర్థవతంగా అందజేయాలన్నారు. పిల్లలను ఉత్తమంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్నిచర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయ సంఘాలు కూడా సర్కార్ విద్యబలోపేతానికి కృషిచేయాలని కోరారు.

'రైతు సేవలో రెవెన్యూశాఖ' వాయిదా

● తహసీల్దార్లకు జేసీ ఆదేశాలు

సంతకవిటి: రైతులు ఎదుర్కొంటున్న భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రతి గురు, శుక్రవారాల్లో నిర్వహిస్తున్న రైతు సేవలో రెవెన్యూ శాఖ' కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్టు జాయింట్ కలెక్టర్ చక్రధర్‌బాబు నుంచి తహసీల్దార్ కార్యాలయాలకు ఆదేశాలు అందాయి. ఈనెల 23, 24, 30, 31 తేదీల్లో నిర్వహించాల్సిన కార్యక్రమం తాత్కాలికంగా నిలుపుదల చేస్తున్నామని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఖరీఫ్ వ్యవసాయ పనుల్లో రైతులు పూర్తిగా నిమగ్నమై ఉన్నందున ఈ కార్యక్రమాన్ని వాయిదా వేశారు. మరలా ఎప్పుడు నిర్వహించేది తదుపరి ప్రకటిస్తారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

కొత్తగా 12 గ్రూపుల ఏర్పాటుకు చర్యలు



పి.కామేశ్వరరావు, టీపీఆర్వో, రాజాం

రాజాంరూరల్: పట్టణంలో కొత్తగా 12 స్వయంశక్తి సంఘాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్టు టీపీ ఆర్వో పి.కామేశ్వరరావు 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ పేర్కొన్నారు.

ప్రశ్న: ఇప్పటివరకు ఎన్ని గ్రూపులు కొత్తగా ఏర్పాటు చేశారు?

జవాబు: నగరపంచాయతీ పరిధిలోని 12 స్వయంశక్తి సంఘాలను ఏర్పాటు లక్ష్యం కాగా ఇప్పటి వరకు నాలుగు గ్రూపులు ఏర్పాటు చేశారు.

ప్ర: ఈ ఏడాది ఎన్ని గ్రూపులకు రుణాలిచ్చేందుకు నిర్ణయించారు?

జ: నగర పంచాయతీ పరిధిలో ఈ ఏడాది 711 గ్రూపులకు గాను 518 గ్రూపులకు రూ.12.46 కోట్లు లింకేజీ రుణాలిచ్చేందుకు లక్ష్యంగా నిర్ణయించాం.

ప్ర: డ్వాక్రా మహిళలకు రుణమాఫీ పథకం కింద ఎన్ని సంఘాలకు లబ్ధి చేకూర్చారు? ఎంపికయ్యాయి?

జ: డ్వాక్రా మహిళలకు 639 సంఘాలకు గాను రూ.4.04 కోట్లు రుణమాఫీ కింద మంజూరైంది. సభ్యుల వ్యక్తిగత ఖాతాలకు జమ చేసేందుకు చర్యలు తీసుకున్నాం.

ప్ర: ఎన్ని గ్రూపులకు, ఎంతమంది సభ్యులకు రుణమాఫీ వర్తించలేదు?

జ: నగరపంచాయతీ పరిధిలోని 9 గ్రూపులకు 108 మంది సభ్యులకు పసుపు, కుంకుమ పథకం కింద మంజూరు చేసిన రుణమాఫీ సాంకేతిక కారణాల వల్ల వర్తించలేదు. ఇటువంటి వారు గ్రీవెన్స్ సెల్‌లో ఫిర్యాదు చేశారు.

ప్ర: నగరపంచాయతీ పరిధిలో గ్యాస్ కనెక్షన్లకు ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారు?

జ: నగరపంచాయతీ పరిధిలోని 20 వార్డుల్లో దీపం పథకం నిమిత్తం 1,100 మంది దరఖాస్తు చేసుకోగా ఆన్‌లైన్‌లో నమోదు చేశాం. అర్హులైన వారిని గుర్తించి దరఖాస్తులు పరిశీలించి మంజూరుకు చర్యలు తీసుకుంటాం.

ప్రకృతి సేద్యంతో రైతులకు లాభం

గుళ్లపాడు(రేగిడి): ప్రకృతి సేద్యంతో రైతులకు లాభసాటిగా ఉంటుందని, దీనిపై అవగాహన పెంచుకోవాలని వ్యవసాయ శాఖ ఉపసంచాలకుడు సీహెచ్ వెంకటరావు అన్నారు. మంగళవారం గుళ్లపాడులో పెట్టుబడి లేని ప్రకృతి సేద్యంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆవు మూత్రం, పేడతో ఎరువులు తయారుచేస్తే 32 ఎకరాలకు సేంద్రియ వ్యవసాయం చేయవచ్చన్నారు. ఈ పద్ధతులను రైతులు అనుసరిస్తే మంచి లాభాలు పొందే అవకాశం ఉందన్నారు. ఎటువంటి రసాయన ఎరువులు వాడకుండా జీవామృతంతో వ్యవసాయం చేయాలన్నారు. ఐదుకేజీల ఆవు పేడ, ఐదు లీటర్ల ఆవు మూత్రం, రెండు కేజీల నల్ల బెల్లం, రెండు కేజీల పప్పుదినుసులతో తయారుచేసిన పిండి, రెండు కేజీల మట్టి, 200 లీటర్ల నీటిలో పిచికారీ చేసి ఒక్కరోజు నానబెట్టాలని సూచించారు. మరుసటి రోజు అవి జీవామృతం ఎరువుగా తయారవుతుందని, దీని ని భూమిలో వేయడం వల్ల భూసారం పెరుగు తుందని వివరించారు. ప్రతి పది రోజులకు పది లీటర్ల జీవామృతం, వంద లీటర్ల నీటిలో పిచికారీ చేస్తే పంట లు ఆరోగ్యంగా ఉంటాయన్నారు. అనంతరం రైతుక్షేత్రంలో భాగంగా గ్రామానికి చెందిన రైతు పొలంలో 'పొలంపిలుస్తోంది' నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ బత్తిన సత్యం, వ్యవసాయాధికారి ఎం.మధుసూదనరావు, ఆత్మ మేనేజర్ ప్రమీల, ప్రకృతి సేద్యం నిర్వాహకురాలు ఉషారాణి, ఏఈవో దమయంతి, కంబాల జగదీష్, ఎంపీఈవోలు హరిప్రసాద్, చాందిని, వినీత, సింహాచలం, పలువురు రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏడీఏ వెంకటరావు

మెరుగైన సేవలు అందించండి



స్కిల్ డెవలప్‌మెంట్ శాఖను ప్రారంభిస్తున్న ప్రతిభాభారతి

రాజాంరూరల్: రైతులకు, యువతకు వివిధ రకాల శిక్షణలు ఇచ్చి ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కావలి ప్రతిభాభారతి అన్నారు. మంగళవారం పట్టణంలో ముద్రా అగ్రికల్చర్ స్కిల్ డెవలప్‌మెంట్ మల్టీ కోఆపరేటివ్ సొసైటీ బ్రాంచ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సొసైటీ సేవలు గ్రామాల్లోనూ విస్తృత పరచాలని సూచించారు. ప్రస్తుతం వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడంతో రైతులకు వ్యవసాయ రుణాలు సకాలంలో అందజేయాలన్నారు. కార్యక్రమంలో బ్యాంకు నేషనల్ ఛైర్మన్ టి.రామదాసప్పుడు, జిల్లా డైరెక్టర్ పి. రమణ, రాష్ట్ర డైరెక్టర్ కె.ధనలక్ష్మి, మేనేజర్ ఎం.బాలకృష్ణ, టీడీపీ నాయకులు వంగా వెంకటరావు, దుప్పలపూడి శ్రీనివాసరావు, శాసపు రాజేష్, గార గున్నంనాయుడు, సంతకవిటి వైస్ ఎంపీపీ గండ్రేటి కేసరి తదితరులు పాల్గొన్నారు.

30న పోలిపల్లి ఆలయ హుండీ లెక్కింపు

రాజాంరూరల్: పట్టణంలోని పోలిపల్లి పైడితల్లి ఆలయం హుండీ లెక్కింపు ఈనెల 30వ తేదీన ఉదయం 8 గంటలకు నిర్వహిస్తున్నట్టు ఆలయ మేనేజర్ కె.సర్వేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. వంశపారంపర్య ధర్మకర్త, దేవాదాయ శాఖ తనిఖీ అధికారి, గ్రామపెద్దల సమక్షంలో లెక్కించనున్నామన్నారు.

మిలీనియం మార్చ్‌కు తరలిరండి





రాజాం, వంగరల్లో పోస్టర్ విడుదల చేస్తున్న ఉపాధ్యాయ సంఘ నాయకులు

వంగర: సీపీఎస్ విధానం రద్దు కోరుతూ ఉపాధ్యాయ సంఘాలు రోజుల తరబడి ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని పలువురు సీపీఎస్ సంఘ నాయకులు విమర్శించారు. స్థానిక ఎమ్మార్సీ కార్యాలయ ఆవరణలో మంగళవారం మిలీనియం మార్చ్ వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీపీఎస్ విధానం రద్దుపై ప్రభుత్వం మొండికేయడం దారుణమన్నారు. ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ద్విచక్ర వాహనాలతో ర్యాలీగా వెళ్లి మిలీనియం మార్చ్‌పై ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సూర్యారావు, శ్రీకర్, ధనుంజయ, గోపాలకృష్ణ, దొర, రామకృష్ణ, మౌళి, వాసు, రాము, దుర్గారావు, మల్లేశ్వరరావులు పాల్గొన్నారు.

రాజాంరూరల్: కంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం (సీపీఎస్) నూతన విధానం రద్దుచేయాలని కోరుతూ సెప్టెంబర్ ఒకటిన నిర్వహించనున్న మిలీనియం మార్చ్ పోస్టర్‌ను మంగళవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో హెచ్ఎం బి.తులసీరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులకు గుదిబండగా మారిన ఈ నూతన పెన్షన్ విధానం వల్ల ఉద్యోగ భద్రతకు కరువైందన్నారు. భవిష్యత్‌కు భరోసా లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో సీపీఎస్ నాయకులు కుమరాపు చంద్రినాయుడు, పి.నేతాజీ, బీవీ రమణమూర్తి, పి.పూర్ణచక్రధర్, పి.వెంకటేష్, బీవీ రమణమూర్తి, జె.కిరణ్ కుమార్, బి.శ్రీనివాసరావు, బి.సోమేశ్వరరావు, ఎం.పరిశినాయుడు, సూరపునాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రామదేవత ఉత్సవాలు

మొదుగులపేట(సంతకవిటి): మొదుగులపేట, సంతకవిటి గ్రామాల్లో గ్రామ దేవతల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఖరీఫ్ ఉబాల అనంతరం దమ్ముల వారాలుగా పేర్కొంటూ గ్రామ దేవతకు ముర్రాటలు పోసి చల్లదనం చేయడం ఆనవాయితీగా వస్తోందని, అందులో భాగంగానే సంబరాలు నిర్వహిస్తున్నట్టు స్థానికులు పేర్కొన్నారు. మొదుగులపేటలో ఆరేళ్ల కొకసారి నిర్వహించే గ్రామదేవత ఉత్సవాలు జరుగుతుండడంతో బంధువులు, స్నేహితులతో గ్రామం జనసంద్రమైంది. గ్రామదేవతల ఆలయాల వద్దకు వెళ్లి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

జింకు దొరక్క రైతుల ఇక్కట్లు

సంతకవిటి: ఖరీఫ్ వరి సాగుకు ఉపయోగపడుతుందన్న ఆలోచనతో ప్రభుత్వం రైతులకు ఉచితంగా జింకు సరఫరా చేస్తుండడంతో పలు గ్రామాల నుంచి రైతులు తరలివచ్చారు. నెలరోజులుగా జింకు పంపిణీ చేస్తున్నప్పటికీ రైతులకు ఆధార్‌కార్డులపై ఒకటి, రెండు ప్యాకెట్లు ఇస్తుండడంతో రైతులు ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. జింకు అవసరం లేని వారి వద్ద నుంచి ఆధార్‌కార్డులు తీసుకువచ్చి జింకు ప్యాకెట్ల కోసం నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.. కొందరు రైతులు దౌర్జన్యంగా నిబంధనలకు విరుద్ధంగా జింకు ప్యాకెట్లు తీసుకువెళ్లడంతో ఏపీవో సాగర్ విసుగు చెంది కేంద్రాన్ని మూసి వేసి వెళ్లిపోయారు. దీంతో తలతంపరకు చెందిన పది మంది రైతులు తహసీల్దార్ సురేష్ వద్దకు వెళ్లి జింకు సరఫరా చేయడం లేదని ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని తహసీల్దార్ జేడీ దృష్టికి తీసుకువెళ్లారు.

పక్కాగా 'ఉపాధి' రికార్డుల నిర్వహణ

వంగర: ఉపాధి ఫీల్డ్ సిబ్బంది రికార్డులను పక్కాగా నిర్వహించాలని ఏపీడీ పి.రాధ అన్నారు. మంగళవారం స్థానిక ఉపాధి కార్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. త్వరలో ఉపాధి పనులు, రికార్డులను పరిశీలించేందుకు కేంద్రకమిటీ రానున్న నేపథ్యంలో రికార్డులను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలన్నారు. సమావేశంలో ఏపీవో సంగంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

సంతకవిటి: ఉపాధి హామీ పథకం కార్యాలయంలో రికార్డుల నిర్వహణను జిల్లా ప్రత్యేక ఏపీడీ పి.రాధ మంగళవారం తనిఖీ చేశారు. నిర్వహించారు. గ్రామ స్థాయిలో ఫీల్డ్ అసిస్టెంట్లు, మండల స్థాయిలో టెక్నికల్ అసిస్టెంట్లు నిర్వహిస్తున్న రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. వచ్చే నెలలో కేంద్రం నుంచి ప్రత్యేక బృందం రానున్న దృష్ట్యా ముందస్తుగా రికార్డులను పరిశీలించేందుకు వచ్చినట్టు ఆమె చెప్పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రికార్డుల నిర్వహణ, వేతనాలు చెల్లించడం, పని కల్పించడంపై సూచనలు సలహాలు అందించారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలన్నారు.



వంగర: ఉపాధి సిబ్బందికి సూచిస్తున్న ఏపీడీ రాధ

మండలంలో వేతనదారులకు వ్యక్తిగత మరుగుదొడు, ఇతర పనులకు రూ.30 లక్షలు పెండింగ్‌లో ఉండగా, ఇప్పటి వరకు రూ.11 లక్షల మేర వారి ఖాతాల్లో జమచేయడం జరిగిందన్నారు. మిగిలిన రూ.19 లక్షలు త్వరలో అందజేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో ఏపీవో హరనాథ్, ఈసీ పురుషోత్తం, టెక్నికల్ అసిస్టెంట్లు పద్మ(అలివేలు), పోలినాయుడు తదితరులు పాల్గొన్నారు.

బయోమెట్రిక్ యంత్రాలను బాగుచేయండి

రాజాంరూరల్: జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల హాజరు నమోదుకు ఏర్పాటు చేసిన బయోమెట్రిక్ యంత్రాలు పాడయ్యాయని, వీటిని త్వరితగతిన బాగు చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి పిల్లా తిరుపతిరావు తదితరులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో సంఘ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాంకేతిక కారణాలతో యంత్రాలు పనిచేయకపోవడం వల్ల ఉపాధ్యాయులు ఇబ్బందులుపడుతున్నారని ఆయన పేర్కొన్నారు. మండల విద్యావనరుల కేంద్రంల్లో ఆయా సాంకేతిక నిపుణులు అందుబాటులో ఉండేటట్టు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

లక్ష్మీ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఉన్న వినియోగదారులు ఈనెల 22 వరకు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వారికి బుధవారం గ్యాస్ సరఫరా చేస్తామని నిర్వాహకుడు సాయి ప్రశాంత్‌కుమార్ తెలిపారు. ఏవైనా గ్యాస్ సమస్యలుంటే 08941- 251016, 251160, 94905 96519 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

సినిమాలు

రాజాం

అప్సర (ఎ.సి)- ఫిదా

సీతారామా (ఎ.సి)- జయ జానకి నాయక

సీతారామా (మిని)- నేనేరాజు..నేనేమంత్రి

బొందిలీపురంలో కాళీమాత ఉత్సవాలు

పాత శ్రీకాకుళం: బొందిలీపురం కాళీమాత గ్రామ దేవత ఉత్సవాలు మంగళవారం నిర్వహించారు. వాన కృష్ణ చంద్ స్వగృహం నుంచి ఊరేగింపుగా పసుపు, కుంకుమతో ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు. కె.రమణమూర్తి, బాలి కృష్ణ, మండా జగదీశ్వరరావు, మాధవరావు పాల్గొన్నారు.


కలశాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు


మాట్లాడుతున్న డీఈవో

బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి

శ్రీకాకుళం సిటీ: పాఠశాలల్లో బయోమెట్రిక్ హాజరు కచ్చితంగా అమలుచేయాలని డీఈవో డాక్టర్ ఆబోతుల ప్రభాకరరావు ఆదేశించారు. మంగళవారం తన కార్యాలయంలో మండల విద్యాశాఖాధికారులు, ఉపాధ్యాయ సంఘ నేతలతో వేర్వేరుగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బయోమెట్రిక్ యంత్రాలు పనిచేయకపోతే సంబంధిత ఉపవిద్యాధికారి కార్యాలయానికి పంపాలన్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని సమర్థవతంగా అందజేయాలన్నారు. పిల్లలను ఉత్తమంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్నిచర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయ సంఘాలు కూడా సర్కార్ విద్యబలోపేతానికి కృషిచేయాలని కోరారు.

డిగ్రీ అధ్యాపకుల నిరసన

శ్రీకాకుళం సిటీ: ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ యూనివర్శిటీ అండ్ కాలేజీ టీచర్స్ ఆర్గనైజేషన్ (ఏఐఎఫ్‌యూసీటీఓ) ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల (ఆర్ట్స్), మహిళా డిగ్రీకళాశాల ఆధ్వర్యంలో డిగ్రీ అధ్యాపకులు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. దాదాపుగా అన్ని శాఖలకు చెందిన కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు ఏడో వేతన సంఘం సిఫార్సులను అమలు చేయగా...యూనివర్శిటీ, కళాశాల అధ్యాపకులకు అమలుకు నోచుకోకపోవడం దారుణమన్నారు.డిగ్రీ అధ్యాపకుల సంఘ నాయకులు ఎస్.శశిభూషణ్, ఎ.రామారావు, భగవాన్, శరణ్య, పద్మజ పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న అధ్యాపకులు


ప్రధాన కేంద్రం సమీపంలోనిది ఈ పంపుహౌస్. ఇక్కడ నుంచే మిగతా కేంద్రాలకు నీటి సరఫరా జరుగుతుంది. అటువంటి హౌస్ గత కొద్దిరోజులుగా శిథిలావస్థకు చేరుకుంది. మరమ్మతులకు నోచుకోవడం లేదు.




ఇన్‌ఫిల్టరేషన్ బావులు, ప్రధాన కేంద్రం నుంచి నగరంలోని అన్ని కేంద్రాలకు ఉన్న పుపులైన్లు ఇవి. ఎప్పటికప్పుడు ఈ పైపులకు రంధ్రాలు ఏర్పడడంతో నీరు వృథాగా పోతోంది. పైపులను కలుపుతూ ఏర్పాటుచేసిన సాకెట్లు, నట్‌బోల్టులు ఊడుతుండడంతో ఇబ్బంది ఎదురవుతున్నాయి




ఇక్కడ కనిపిస్తున్నది ప్రధాన నీటి కేంద్రం. 17 ఏళ్ల కిందట నిర్మించిన కేంద్రం శిథిలావస్థకు చేరింది. నిర్వహణలోపంతో కొట్టిమిట్టాడుతోంది. నిర్విరామంగా నీరందిస్తున్నా పాలకులు పట్టించుకోవడం లేదు.

మేల్కొనకపోతే..

నగరంలో అస్తవ్యస్తంగా తాగునీటి వ్యవస్థ

భావితరాలకు ముప్పే..!

(శ్రీకాకుళం సిటీ)

రాష్ట్రంలో ప్రజలకు రెండు పూటల తాగునీరందించి రాష్ట్రస్థాయిలో గుర్తింపుపొందింది శ్రీకాకుళం నగరపాలక సంస్థ. నాగావళి నదీ చెంతనే ఉండడంతో సమృద్ధిగా తాగునీరందించగలుగుతుంది. ఇందుకుగాను పదిహేడేళ్ల కిందట నిర్మించిన పథకం మెరుగైన సేవలందిస్తూ వస్తోంది. కానీ నిర్వహణ లోపం కారణంగా ఇటీవల సేవలు మందగిస్తున్నాయి.నగర ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించే ప్రధాన నీటి సరఫరా కేంద్రం దాదాపు శిథిలావస్థకు చేరుకుంది. ఇక్కడ సమస్యలు తిష్ట వేయడంతో నీటి సరఫరాకు అడుగడుగునా అవరోధాలు ఏర్పడుతున్నాయి. చెంతనే నాగావళి నది ఉన్నా... మంచి నీటి సరఫరాకు ఇప్పట్లో పెద్దగా సమస్యలు లేకపోయినా... సాంకేతిక సమస్యలు ఎప్పటికప్పుడు ఎదురవుతున్నాయి. నగరంలోని ప్రభుత్వ పురుషుల కళాశాల(ఆర్ట్స్) సమీ పంలో 2000వ సంవత్సరంలో మే 4న ప్రధాన నీటి సరఫరా కేంద్రం, ఇన్‌ఫిల్టరేషన్ గ్యా లరీని ప్రారంభించారు.శ్రీకాకుళం నగరంలోని అన్ని రిజర్వాయర్లకు ఈ కేంద్రానికి అను సంధానం చేశారు. అయితే ప్రారంభమై 17 ఏళ్లు కావడం, నిర్వహణ లోపం, ఇతరత్రా సమస్యలు కారణంగా నీటి సరఫరా కేంద్రం వద్ద సమస్యలు రాజ్యమేలుతున్నాయి. ప్రధాన పైప్‌లైన్లకు రంధ్రాలు ఏర్పడడంతో లీకుల కారణంగా నీరు వృథా పోతోంది. అలాగే అంతర్గత పైప్‌లైన్లు పాడైన కారణంగా వాటికి శాశ్వత ప్రాతిపదికన కాకుండా తాత్కాలిక పరికరాలు అమర్చడంతో తరచూ సమస్యలు పునరావృతమౌతున్నాయి. సమీపంలో ఉన్న పంప్‌హౌస్ కూడా మరమ్మతులకు గురైంది. ఎప్పుడు అవసరమైతే అప్పుడు వినియో గించడానికి కొనుగోలు చేసిన ప్లాస్టిక్ పైప్‌లైన్లు ఆరుబయట రక్షణ లేకుండా ఉన్నాయి. ఇక ఈ నీటి సరఫరా కేంద్రానికి నీరు అందించే క్రమంలో నాగావళి నదిలో నిర్మించిన ఇన్‌ఫిల్టరేషన్ వెల్స్ (ఊటబావులు) వద్ద అధ్వాన పరిస్థితులు నెలకొన్నాయి. నది మధ్యలో ఏర్పాటు చేసిన ఈ వెల్స్ సమీపంలో వ్యర్థాలు పారబోయడం, పశువులు స్నానం చేయడం వల్ల తాగునీరు కలుషితమయ్యే అవకాశాలు పుష్కలం. పురపాలక సంఘంగా ఉన్నప్పుడు 17 ఏళ్ల క్రితం ఏర్పాటుచేసిన ఈ ప్రధాన నీటి సరఫరా కేంద్రం ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పెరిగిన జనాభా,సాంకేతికత, నీటి అవసరాలు దృష్ట్యా ఆధునీకరించాల్సి ఉంది.తాత్కాలిక ప్రాతిపదికన కాకుండా శాశ్వత ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాల్సి ఉంది.



శివారు ప్రాంతాల్లో దుస్థితి


నాగావళిలో ఇన్‌ఫిల్టరేషన్ బావి ఇది. ఇక్కడ వ్యర్థాలు పేరుకుపోవడం, పశువుల విహారంతో జలాలు కలుషితమవుతున్నాయి. నాచు పేరుకుపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

ఆంధ్రజ్యోతి ఫోకస్


నిర్వహణలో భాగంగా పైపులైన్లు పాడైతే వేసేందుకు తెప్పించినపైపులివి. ప్రధాన కేంద్రం పరిసరాల్లో నెలల తరబడి అలానే వదిలేశారు. రక్షణ లేకుండా వృథాగా వదిలేయడంతో చోరీకి గురయ్యే అవకాశముంది.

నగర సమగ్రాభివృద్ధికి కార్యాచరణ

ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి, కమిషనర్ పీఏ శోభ

శ్రీకాకుళం సిటీ: నగర సమగ్రాభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్టు ఎమ్మెల్యే లక్ష్మీదేవి, కమిషనర్ పీఏ శోభ స్పష్టం చేశారు. శాంతినగర్ కాలనీలో రెండెకరాల విశాల స్థలంలో అమృత్ పథకం నిధులు రూ. 2కోట్లతో పార్కు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. పార్కు పనులకు భూమిపూజ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్కు పనులను సకాలంలో పూర్తి చేసి అందుబాటులోనికి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. నగర అభివృద్ధిలో భాగంగా ఇప్పటికే హడ్కోకాలనీ, గూనపాలెం, ఏపీహెచ్‌బీ కాలనీల్లో రూ. కోట్ల నిధులతో పార్కులు అభివృద్ధి చేసామన్నారు. పార్కులతోపాటు నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తున్నామన్నారు. రహదారులు, కాలువల నిర్మాణం చేపట్టి నగరంలో వీధి లైట్లు నిరంతరం వెలిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. శంకుస్థాపనలో నగరపాలక సంస్థ ఇంజనీర్ జి.వెంకటేశ్వరరావు, రాష్ట్రగ్రీన్ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ ఏవీఎస్‌ఆర్‌కే అప్పన్న తదితరులు పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మీదేవి...పార్కు మ్యాప్ పరిశీలిస్తున్న దృశ్యం

రేపు ప్రైవేటు విద్యాసంస్థల బంద్

శ్రీకాకుళం సిటీ: ప్రైవేటు యాజమాన్యాలపై విద్యార్థి సంఘాలు జరుపుతున్న దౌర్జన్యాలకు నిరసనగా ఈ నెల 24న ప్రైవేటు పాఠశాలల బంద్‌ను నిర్వహిస్తున్నట్టు ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం సంఘం (అపుస్మా) రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.లక్ష్మణరావు, జిల్లా అధ్యక్షకార్యదర్శి ఎన్.వెంకటరావు, పి.శ్రీకాంత్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అనుకోని ప్రమాదాలకు యాజమాన్యాలను బాధ్యులను చేస్తూ దౌర్జన్యాలకు, దాడులకు పాల్పడడం సరికాదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్నో సమస్యలు పేరుకుపోయినా.. ఎలాంటి దుర్ఘటనలు జరుగుతున్నా కనీసం పట్టించుకోని విద్యార్థి సంఘాలు ప్రైవేటు పాఠశాలల్లో జరిగే చిన్న అంశాలను సైతం పెద్దవి చేస్తున్నాయని ఆరోపించారు.ఆర్.అప్పారావు, సీహెచ్ రాము, ఎన్‌వీ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అపుస్మా ప్రతినిధులు

పదోన్నతులు కల్పించాలని కలెక్టర్‌కు వినతి

శ్రీకాకుళం సిటీ: ఉపాధ్యాయులకు తక్షణం పదోన్నతులు చేపట్టేలా జిల్లావిద్యాశాఖాధికారిని ఆదేశించాలని ఏపీటీఎఫ్ జిల్లా శాఖ ప్రతినిధులు మంగళవారం కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందించారు. స్కూల్ అసిస్టెంట్ సోషల్, ఎల్ఎఫ్ఎల్, బయాలజీ, గణితం, ఇంగ్లీష్, ఫిజిక్స్ సబ్జెక్టులలో ఉన్న ఖాళీలను తక్షణం పదోన్నతులద్వారా భర్తీచేయాలని కోరారు. 2016 ఆగస్టులో జరిగిన తరువాత ఏడాది గడిచినా నేటికీ పదోన్నతుల ప్రక్రియ జరగకపోవడం శోచనీయమన్నారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో జిల్లా ప్రధానకార్యదర్శి కె.భానుమూర్తి, కార్యదర్శులు వి.నవీన్‌కుమార్, చావలి శ్రీనివాస్, ఎన్.చంద్రశేఖర్, పి.లక్ష్మణరావు తదితరులు ఉన్నారు.

లక్ష్యంలో స్పష్టత అవసరం

ఐఏఎస్ టాపర్ రోణంకి గోపాలకృష్ణ

డేఅండ్‌నైట్ జంక్షన్ : ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి కష్టపడి పనిచేస్తే ఎంతటి ఉన్నత లక్ష్యాలనైనా అవలీలగా చేరుకోవచ్చునని ఐఏఎస్ టాపర్ రోణంకి గోపాలకృష్ణ అన్నారు. మంగళవారం శర్వాణి విద్యాలయంలో గోపాలకృష్ణ ఆత్మీయ సన్మానం నిర్వహించారు. గోపాలకృష్ణ మాట్లాడుతూ మనం ఎంచుకున్న రంగంలో ఉన్నతస్థితికి రావాలంటే లక్ష్యంలో స్పష్టత ఉండాలన్నారు. సందేహాలను నివృత్తి చేసుకోవడానికి ఎప్పుడు ముందంజలో ఉండాలన్నారు. అసాధారణ పరిస్థితులను నుంచి లక్ష్యాలను చేరుకున్న ఒక సాధారణమైన మనిషినని గుర్తుచేశారు. ఆత్మీయ సత్కారం చేసిన శర్వాణి విద్యాసంస్థల అధినేత అంధవరపు సూరిబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. సూరిబాబు మాట్లాడుతూ జిల్లా ఖ్యాతిని ఇనుమడింపజేశారని గోపాలకృష్ణను అభినందించారు. గోపాలకృష్ణ యువతకు స్ఫూర్తి ప్రదాత అని కొనియాడారు. విద్యావేత్త బలివాడ మల్లేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, విలువలు పాటించాలన్నారు. ఇదే విజయ రహస్యమన్నారు. మాతృభాషను ఎవరు చిన్నచూపు చూడరాదని, మాతృభాషలో ప్రావీణ్యం ఉన్నవారు ఏభాషనైనా అవలీలగా నేర్చుకుంటారన్నారు. ఐతమ్ కాలేజీ అధినేత డాక్టర్ కొంచాడ సోమేశ్వరరావు మాట్లాడుతూ మన జిల్లాలో తెలుగుభాషకు వన్నె తెచ్చేవారు ఎందరో ఉన్నారని.... తెలుగు భాషా మాధ్యమంగా గోపాలకృష్ణ ఐఏఎస్ సాధించడం అభినందనీయమన్నారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అంధవరపు అంజనేయులు, అకడమిక్ అడ్వయిజర్ రేఖ, బరాటం గోవిందరావు, వైకుంఠరావు, పొట్నూరు వెంకటరావు, గోపాలకృష్ణ సోదరుడు కోదండరావు, ప్రముఖ గాయకుడు, జేసీఐ అధ్యక్షుడు భారతీరమేష్ పాల్గొన్నారు.



గోపాలకృష్ణను సన్మానిస్తున్న దృశ్యం

● న్యూసెంట్రల్ స్కూల్‌లో...

న్యూసెంట్రల్‌స్కూల్‌లో రోణంకి గోపాలకృష్ణను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధైర్యం, పట్టుదల ఉంటే పేదరికం అడ్డుకాదన్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తెరిగి చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ఛైర్మన్ జగన్మోహనరావు, బలివాడ మల్లేశ్వరరావు, డైరెక్టర్ పి.రమాకుమారి, పి.శ్రీకాంత్, శ్రీదేవి పాల్గొన్నారు.


రక్తదాన శిబిరాన్ని సందర్శించిన కలెక్టర్ ధనంజయరెడ్డి

రక్తదాతలు...చిరంజీవులు

● కలెక్టర్ ధనంజయరెడ్డి ● ఘనంగా చిరు జన్మదిన వేడుకలు

శ్రీకాకుళం సిటీ: రక్తదాతలు చిరంజీవులుగా గుర్తింపుపొందుతారని కలెక్టర్ కె.ధనంజయరెడ్డి పేర్కొన్నారు. మెగాస్టార్ చిరంజీవి 62వ జన్మదిన వేడుకలు మంగళవారం జిల్లా చిరంజీవి అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర చిరంజీవి యువత ఉపాధ్యక్షుడు, జిల్లా చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షుడు తైక్వాండో శ్రీను అధ్యక్షతన జరిగిన కార్యక్రమాల్లో మెగా అభిమానులు పెద్దఎత్తున పాల్గొని పలు సేవాకార్యక్రమాలు చేపట్టారు. ముందుగా చిరంజీవి పేరిట అరసవల్లి సూర్యనారాయణస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రెడ్‌క్రాస్ కార్యాలయం వద్ద నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని కలెక్టర్‌తో పాటు డీఎంహెచ్‌వో డాక్టర్ ఎస్.తిరుపతిరావు, డీసీసీబీ అధ్యక్షుడు డోల జగన్, రెడ్‌క్రాస్ ఛైర్మన్ పి.జగన్మోహనరావు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చౌదరి సతీష్ ప్రారంభించారు.దాదాపు వందమంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా డోల జగన్ తదితరులు చిరంజీవి సినీ ప్రస్థానాన్ని, సేవాకార్యక్రమాలను గుర్తుచేసుకున్నారు. రక్తం కొరత ఉన్న సమయంలో ఈ తరహా శిబిరాల నిర్వహణ అవసరమని రెడ్‌క్రాస్ ఛైర్మన్ అన్నారు. చిరంజీవి అభిమాన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జీవీ నరసింహం, వైశ్యరాజు మోహన్, మెగాహీరోల అభిమానసంఘాల ప్రతినిధులు, థియేటర్ల యజమానులు, మేనేజర్లు పెద్దఎత్తున పాల్గొన్నారు.

అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

● నగర ఉద్యోగుల హెచ్‌ఆర్‌ఏ పెంపు హర్షణీయం

● ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి

శ్రీకాకుళం సిటీ: అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని శ్రీకాకుళం ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి, టీడీపీ నగరపార్టీ అధ్యక్షుడు దుమ్మాదారావు వెంకటేష్ పేర్కొన్నారు. అరసవల్లిలో ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విడిపోయిన రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజాప్రతినిధులతో పాటు ప్రభుత్వ ఉద్యోగులు నిరంతర శ్రమిస్తున్నారని, వారుకూడా సంతోషం గా ఉండాలని ఉద్దేశంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా 43శాతం ఫిట్‌మెంట్ ఇచ్చి జీతాలు పెంచారని గుర్తుచేశారు. అలాగే శ్రీకాకుళం కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులకు అన్ని జిల్లాకేంద్రాల మాదిరిగా హెచ్‌ఆర్‌ఏను 20 శాతానికి పెంచారన్నారు. రాష్ట్ర, జిల్లా ఎన్జీవో నాయకుల కోరిక మేరకు నిబంధనలు సహకరించకపోయినా శ్రీకాకుళంపై ఉన్న ప్రత్యేక అభిమానంతో హెచ్‌ఆర్‌ఏను పెంచే ఉత్తర్వుపై ముఖ్యమంత్రి సంతకంచేసి ఉద్యోగుల కుటుంబాల్లో ఆనందం నింపారన్నారు.

హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయండి

మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ

శ్రీకాకుళం సిటీ: ప్రభుత్వ భూములను ఆక్రమించి, రొయ్యల చెరువులను తవ్వితే చర్యలు చేపడతామని..క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని గతంలో రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చిన దృష్ట్యా వాటిని అమలుచేయాలని మాజీమంత్రి గుండ అప్పలసూర్యనారాయణ కోరారు. మంగళవారం అరసవల్లిలోని తన నివాసంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఇదే విషయమై గత కలెక్టర్ లక్ష్మీనృసింహం ఇచ్చిన ఆదేశాలు పాటించాలన్నారు. గార మండలం శ్రీకూర్మంలో ఉప్పుగెడ్డపై ఆధారపడి జీవిస్తున్న కండ్రకులస్తులకు జీవనోపాధిగా ఉన్న ఉప్పుగెడ్డను రొయ్యల చెరువుగా తవ్వుతున్న అంశాన్ని ఆయన గుర్తుచేశారు. కండ్రకులస్తుల సమస్యను అప్పటి కలెక్టర్ లక్ష్మీనృసింహానికి వివరించామన్నారు. సమావేశంలో నగర టీడీపీ అధ్యక్షుడు మాదారపు వెంకటేష్, పార్టీ నాయకులు ఎస్వీ రమణమాదిగ, పట్నాల పార్వతీశం, గంగు నాగేశ్వరరావు, రోణంకి మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వినాయకుడికి క్షీరాభిషేకం

పాతశ్రీకాకుళం: నగరంలోని పాలకొండ రోడ్డులో ఉన్న విజయగణపతి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతికి గరికపూజ, క్షీరాభిషేకం, అగ్నిహోత్ర పూజలు చేశారు. అర్చకులు పెంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన పూజాది కార్యక్రమాలకు నగరం నలుమూలల నుంచి భక్తులు హాజరయ్యారు. రైతుబజారులో ఉన్న వినాయకుడి ఆలయం, దత్తాత్రేయ ఆలయంలో వక్రతుండ మహాగణపతి పూజలు నిర్వహించారు.



ప్రభుత్వ గుర్తింపుపై హర్షం

డేఅండ్‌నైట్ జంక్షన్ : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆర్ఎంపీ, పీఎంపీ గ్రామీణ వైద్యులను గుర్తించి చట్టబద్ధమైన హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయించడంపై కమ్యూనిటీ పారా మెడికల్ అసోసియేషన్ శ్రీకాకుళం శాఖ అధ్యక్షుడు పి.సీతారాం గుప్తా హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 40 ఏళ్లగా ప్రభుత్వ గుర్తింపు కోసం తమ సంఘం పోరాడుతున్నట్లు...దాని ఫలితంగానే ప్రభుత్వం తాజా నిర్ణయం తీసుకుందని చెప్పారు. సానుకూలంగా వ్యవహరించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, వైద్యఆరోగ్యశాఖామంత్రి కామినేని శ్రీనివాస్‌కు సంఘం తరుపున కృతజ్ఞతలు తెలిపారు. విలేకరుల సమావేశంలో ఉపాధ్యక్షుడు బి.లక్ష్మీనారాయణ, ప్రచార కార్యదర్శి రమేష్, సహాయ కార్యదర్శి పీడీ ప్రసాద్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ప్రతినిధులు



నగరపాలక సంస్థ అధికారుల ఫోన్ నంబర్లు

పీవీ శోభ ఐఏఎస్ - కమిషనర్	9849905787
నూకేశ్వరరావు - సహాయ కమిషనర్	9849908099
డి.భాస్కరరావు- ప్రజారోగ్య అధికారి	9849906972
జి.వెంకటేశ్వరరావు - ఇంజనీర్	9000902338
దేవకుమార్ - సహాయ సిటీ ప్లానర్	9949996081
కిశోర్‌కుమార్- ప్రణాళిక అధికారి	8897626999
జగన్మోహనరావు-మెప్మా అధికారి	9701385743
అప్పలస్వామి - పట్టణ సర్వేయర్	9849906967
డి.గణేష్- శానిటరీ ఇన్‌స్పెక్టర్	8919228847
ప్రకాష్- శానిటరీ ఇన్‌స్పెక్టర్	9849908966

కొబ్బరిబొండాల విక్రయదారులు రుసుం చెల్లించాలి

శ్రీకాకుళం సిటీ: దుకాణాలు, తోపుడుబండ్లపై కొబ్బరిబొండాలు విక్రయించేవారు విధిగా కార్పొరేషన్‌కు రుసుం చెల్లించాలని నగరపాలక సంస్థ ప్రజారోగ్య అధికారి ధవళ భాస్కరరావు సూచించారు. కార్పొరేషన్ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం వ్యాపారులతో సమావేశం ఏర్పాటుచేశారు. దుకాణాల్లో విక్రయించేవారు నెలకు రూ. 500, తోపుడుబండ్లపై విక్రయించేవారు రూ. 300 చెల్లించాలన్నారు. ఆయా దుకాణాల వద్దకు నగరపాలక సంస్థ వాహనాలు వచ్చి ఖాళీ కొబ్బరిబొండాలను సేకరిస్తాయని...వ్యాపారులు సహకరించాలని కోరారు. సహకరించనివారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు.



ఆంధ్రజ్యోతి 13 శ్రీకాకుళం
బుధవారం 23 ఆగస్టు 2017
● శ్రీకాకుళం రూరల్ ● గార

మిగులు సీట్ల భర్తీకి రాత పరీక్ష

గార: టెక్కలి (బాలికలు), గార (బాలుర) ఎంజేపీ గురుకుల పాఠశాలల్లో మిగులు సీట్ల భర్తీకి కోసం మంగళవారం ప్రవేశపరీక్ష నిర్వహించారు. ఉత్తీర్ణత సాధించిన వారికి ఎంపిక చేయనున్నట్టు ప్రధానాచార్యులు యు.గణపతి తెలిపారు.



పరీక్ష రాస్తున్న విద్యార్థులు

ఉన్నత ప్రమాణాలతో బోధన జరగాలి

అంబేద్కర్ వర్సిటీ రిజిస్ట్రార్ తులసీరావు

శ్రీకాకుళం సిటీ: ఉన్నత విద్యాప్రమాణాలతో బోధన జరిగితే ఉత్తమ ఫలితాలు వస్తాయని బీఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ గుంట తులసీరావు అన్నారు. శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల (ఆర్ట్స్)లో మంగళవారం బయోటెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన తులసీరావు మాట్లాడుతూ అధ్యాపకుల నైపుణ్యానికి ఈ తరహా కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.బాబూరావు మాట్లాడుతూ కొత్తగా డిగ్రీలో ప్రారంభించిన సీబీసీఎస్ విధానంలో జువాలజీ విభాగంలో ప్రవేశపెట్టిన యానిమల్ బయోటెక్నాలజీపై అవగాహన కల్పించడం ఎంతో అవసరమన్నారు. కార్యక్రమం నిర్వహించిన జీవ సాంకేతిక శాస్త్ర అధ్యాపకులను అభినందించారు. విశాఖ మహిళా కళాశాల అధ్యాపకురాలు డాక్టర్ ఆర్.హరిత, అంబేద్కర్ వర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. ఉదయభాస్కర్, ఆంధ్రాయూనివర్సిటీ పిగ్మెంటేషన్ టెక్నాలజీ అధిపతి ఎస్.సుబ్బుతాత వివిధ అంశాలపై సుదీర్ఘంగా ప్రసంగించారు. కార్యక్రమ నిర్వాహకులు, బయోటెక్నాలజీ విభాగ అధ్యాపకుడు ఎం.ప్రదీప్, కె.రేఖ పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న తులసీరావు

గృహ లబ్ధిదారుల గుర్తింపునకు గ్రామసభ

శ్రీకూర్మం(గార): శ్రీకూర్మం పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం గృహనిర్మాణ లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామసభ నిర్వహించారు. గతంలో నిర్వహించిన ప్రజాసాధికారిత సర్వే జాబితాను గ్రామసభలో చదివి వినిపించారు. సుమారు 1100 మంది పేర్లతో కూడిన జాబితాను గృహనిర్మాణశాఖ అధికారులు సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ జాబితా ఆధారంగా అర్హులైన వారి జాబితాను రూపొందించి ఆన్‌లైన్ చేయనున్నట్టు ఏఈ ఎ.శంకరరావు తెలిపారు. సర్పంచ్ బరాటం రామశేషు, అరసవెల్లి డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ వీఎస్ గిరి, శ్రీకూర్మం పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ మైగాపు ప్రభాకరరావు, జిల్లా టీడీపీ ఎస్సీ విభాగం ప్రధాన కార్యదర్శి గోర సురేష్, ఎంపీటీసీ సభ్యులు కొరాడ వెంకటరావు, వర్క్ ఇన్‌స్పెక్టర్ చిన్నారావు, పంచాయతీ కార్యనిర్వాహణాధికారి కేవీ జగన్నాథరావు తదితరులు పాల్గొన్నారు.



గ్రామసభ నిర్వహిస్తున్న దృశ్యం

యాంత్రీకరణతో సాగు సులభం

సిమ్మపేట (గార): రామచంద్రపురం పంచాయతీ అంబటివానిపేటలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ట్‌ఆఫ్ లివింగ్ సౌజన్యంతో గ్రామంలో 150 ఎకరాలు విస్తీర్ణంలో సేంద్రియ ఎరువుల వాడకంతో చేపడుతున్న పంటలసాగును పరిశీలించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి పైల నవీన్ మాట్లాడుతూ యాంత్రీకరణతో సాగు చేపట్టడం వల్ల పెట్టుబడి తగ్గుతుందన్నారు. కూలీల సంఖ్య తగ్గి దిగుబడి కూడా పెరుగుతుందన్నారు. తద్వారా రైతుకు లాభసాటిగా ఉంటుందని పేర్కొన్నారు. రసాయన ఎరువులు, క్రిమి సంహారకమందుల వాడకం తగ్గించాలని చెప్పారు. సేంద్రియ ఎరువుల వాడకం ద్వారా పంటలసాగు పట్ల రైతులు అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు. వరిపొలాల్లో కాలిబాటలు తీయడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి అంబటి చిన్నబాబు, ఆత్మ ఏపీడీ, రైతులు, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



పంట పొలాలను పరిశీలిస్తున్న అధికారులు

వీఆర్వోలపై చర్యలు సరికాదు

శ్రీకాకుళం రూరల్: రెవెన్యూ వ్యవస్థలో జరిగే తప్పిదాలను కిందిస్థాయిలో ఉన్న వీఆర్వోలను బలిచేయడం తగదని శ్రీకాకుళం డివిజన్ వీఆర్వోల సంఘం అధ్యక్షులు వీఆర్‌ఎల్ శాస్త్రి, మండల అధ్యక్షులు ఎం.చంద్రభూషణ్‌లు అన్నారు. రణస్థలం మండలం వీఆర్వోలు వై.జగన్నాథరావు, ఐ.వెంకటరావులను ఇటీవల సస్పెండ్ చేయడాన్ని వీరు ఖండించారు. ఉన్నతస్థాయిలో జరిగిన తప్పిదానికి వీఆర్వోలు ఎలా బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. విలేఖర్ల సమావేశంలో ఐ.అప్పారావు, బి.వరలక్ష్మి, కిషోర్, రమేష్‌ప్రసాద్ తదితరులున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వీఆర్వోలు

26న కందిపప్పు వేలం

శ్రీకాకుళం రూరల్: ఇటీవల విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సీజ్‌చేసిన కందిపప్పును ఈ నెల 26న వేలం వేయనున్నట్టు తహసీల్దారు సుధాసాగర్ ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ వెంకటేశ్వర ట్రేడర్స్ పెద్దమార్కెట్ వద్ద ఆ రోజు ఉదయం పది గంటలకు వేలం వేస్తున్నట్టు చెప్పారు. ఆసక్తి గలిగిన వారు ఈ బహిరంగ వేలంలో పాల్గొనాలని ఆయన కోరారు. రూ. 3.06 లక్షలు విలువ చేసే 25 క్వింటాల కందిపప్పును వేలం వేయనున్నట్టు చెప్పారు.

కారు ఢీకొని ఆవులు మృతి

శ్రీకాకుళం రూరల్: బైరి జంక్షన్ ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలో మంగళవారం సాయంత్రం కారు ఢీకొన్న ఘటనలో రెండు ఆవులు మృతి చెందాయి. శ్రీకాకుళం నుంచి నరసన్నపేట వెళ్తున్న కారు ఢీ కొనడంతో రెండు ఆవులు మత్యువాత పడ్డాయి.



నేడు, రేపు న్యాయవాదుల విధుల బంద్

శ్రీకాకుళం లీగల్: న్యాయవాదులకు, న్యాయమూర్తులకు తీవ్రమైన ఒత్తిడి కలిగిస్తూ 2012 ముందు కేసులను అత్యంత వేగంగా పూర్తి చేయాలన్న దేశ సర్వోన్నత న్యాయస్థాన ఉత్తర్వులను వ్యతిరేకిస్తూ జిల్లా న్యాయవాదులు బుధ,గురువారాల్లో విధులను బహిష్కరించనున్నారు. ఈమేరకు జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన అత్యవసర సర్వసభ్యసమావేశంలో తీర్మానం చేశారు. అధ్యక్షులు అన్నెపు సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రధాన కార్యదర్శి కడగల రాంబాబునాయుడు, ఉపాధ్యక్షులు తిరుమలరావు, కోశాధికారి తాలి లక్ష్మణరావు, లైబ్రరీ కార్యదర్శి త్రిపురాన వరప్రసాద్‌రావు, సాంస్కృతిక కార్యదర్శి జగదీష్‌సింగ్‌లతో పాటు సీనియర్ న్యాయవాదులు తర్లాడ రాధాకృష్ణ, ఎ.మురళీమోహనరావు, పీవీ రమణారావు, మాజీ అధ్యక్షులు ఎన్ని సూర్యారావు, గంగు కృష్ణారావు, కంచరాన నాగభూషణం, వాన కృష్ణచంద్, ఎన్.విజయకుమార్, వై.మురళీమోహనరావు, కొంక్యాన సుభాష్, మామిడి క్రాంతి, జి.కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఏఎంసీని సుందరంగా తీర్చిదిద్దండి

లావేరు: ఎచ్చెర్ల ఏఎంసీని ఆదర్శంగా తీర్చిదిద్దాలని జాయింట్ డైరెక్టర్ కె.శ్రీనివాసరావు ఆదేశించారు. మంగళవారం అదపాక జంక్షన్ వద్ద నూతనంగా ప్రారంభించిన ఏఎంసీ కార్యాలయాన్ని సందర్శించారు. ఆయన మాట్లాడుతూ హైవే పక్కన సువిశాలంగా ఉన్న ఏఎంసీ ప్రాంగణాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. ఏఎంసీ కార్యాలయంలో ఆవరణలో అంతర్గత రహదారులు ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించాలని చైర్మన్ ఐ.తోటయ్యదొరను కోరారు. కార్యక్రమంలో ఉప ప్రాంతీయ అధికారి టీవీ సుధాకరరావు, ఏఎంసీ కార్యదర్శి రవికిరణ్, సిబ్బంది శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

దత్తత గ్రామాల్లో ఉచిత వైద్య సేవలు

రణస్థలం: దత్తత తీసుకున్న రణస్థలం, లావేరు మండలాల పరిధిలో ఉన్న ప్రజలకు ఉచితంగా వైద్యసేవలు అందించనున్నట్టు ప్రముఖ వైద్య నిపుణులు శ్రీరామమూర్తి తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ విజయనగరం జిల్లా కేంద్రంలోనున్న సాయి సూపర్‌స్పెషాల్టీ ఆసుపత్రిలో ప్రజలకు వైద్య చికిత్స చేస్తామన్నారు. శస్త్రచికిత్స సమయంలో ఉచితంగా వసతి, భోజన సదుపాయం ఉంటుందని స్పష్టం చేశారు. న్యూరో, ఆర్థో, గైనిక్‌తో పాటు మరి కొన్ని దీర్ఘకాలిక వ్యాధులకు ఉచితంగా చికిత్స చేయనున్నట్టు చెప్పారు. కోష్ట గ్రామానికి చెందిన దువ్వాన మధు రోడ్డు ప్రమాదంలో గాయపడగా...ఆయనకు రూ 30వేలు వరకూ ఉచితంగా వైద్యసేవలు అందించినట్టు పేర్కొన్నారు. ఆర్‌ఎంపీ వైద్యులు జాడ సీతారాము, ఎస్.వల్లీ, రాజగోపాలం, దాసరి బలరామ్ పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణకు సమగ్ర పథకం

కళింగపట్నం (గార): కళింగపట్నం పంచాయతీ కార్యాలయం వద్ద సమగ్ర బాలల సంరక్షణ పథకం అమలు తీరుపై కమిటీ సభ్యులు మంగళవారం చర్చించారు. ఐసీడీఎస్ అనుబంధంగా పనిచేస్తున్న ఈ పథకం ప్రతినిధి ఐ.జనార్దనరావు మాట్లాడుతూ బాలల హక్కులను కాపాడటం, బాల్యవివాహాలు, బాల కార్మికుల వ్యవస్థ నియంత్రణతో పాటు డ్రాపౌట్లు లేకుండా ఈ కమిటీ పర్యవేక్షిస్తుందన్నారు. కళింగపట్నం, కె.మత్స్యలేశంతో పాటు 32 గ్రామాల్లో బాలల రక్షణ కమిటీలు పనిచేస్తున్నాయన్నారు. సమావేశంలో సర్పంచ్ పొట్నూరు కృష్ణమూర్తి, పొట్నూరు వైకుంఠరావు, వై.రాజు, జేసీ దేవదాస్, బైరి ఎరకారావు తదితరులు పాల్గొన్నారు.

కాలిబాటతో పంటకు ప్రయోజనం

కల్లేపల్లి(శ్రీకాకుళం రూరల్): వరిలో కాలిబాటలు తీయడంతో చాలా ప్రయోజనాలున్నాయని మండల వ్యవసాయాధికారి డి.పద్మావతి అన్నారు. మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని కల్లేపల్లిలో నిర్వహించారు. ఈ సందర్భంగా బండారు సుబ్రహ్మణ్యం పొలంలో కాలిబాటలు ఏర్పాటు చేసి... వాటిని ప్రదర్శించి రైతులకు అవగాహన కల్పించారు. కాలిబాటలు ఏర్పాటు చేయడం వల్ల గాలి, వెలుతురు సక్రమంగా తగులుతాయన్నారు. పంటలు తెగుళ్లబారిన పడకుండా ఉంటాయన్నారు. కలుపు తీయడానికి ఎరువులు, పురుగుమందులు వేయడానికి అనుకూలంగా ఉంటుందన్నారు.

ర్యాగింగ్ విష సంస్కృతిని విడనాడండి

శ్రీకాకుళం లీగల్: విద్యార్థులు ర్యాగింగ్ విషసంస్కృతిని విడనాడాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె. శ్యామలాదేవి పిలుపునిచ్చారు.. రాగోలులోనున్న జెమ్స్ మెడికల్ కళాశాలలో మంగళవారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ర్యాగింగ్ బారిన పడిన వారు మానసికక్షోభను అనుభవిస్తూ ఆత్మహత్యకు పాల్పడుతున్న సంఘటనలు జరుగుతున్నాయన్నారు. ర్యాగింగ్‌ను నిరోధించాల్సిన అవసరముందన్నారు. చట్టప్రకారం ర్యాగింగ్‌కు పాల్పడేవారికి విధించబోయే శిక్షలను ప్రతి కళాశాలలో ప్రదర్శించాలన్నారు. అనంతరం పలు చట్టాలను ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ భార్గవరావునాయుడు, ప్రిన్సిపాల్ డాక్టర్ జ్యోతిపద్మజ, వైస్‌ప్రిన్సిపాల్ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

తుపాకీ మిస్‌ఫైర్ చేసినందుకు...

ట్రైనీ కానిస్టేబుల్‌కు ఐదేళ్ల జైలుశిక్ష

శ్రీకాకుళం లీగల్: నిర్లక్ష్యంగా తుపాకీ పేల్చి ట్రైనీ కానిస్టేబుల్ మరణానికి కారణమైన మరో ట్రైనీ కానిస్టేబుల్‌కు ఐదేళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ శ్రీకాకుళం మూడో అదనపు జిల్లా న్యాయస్థానం, కుటుంబ న్యాయస్థానాల న్యాయమూర్తి పి.సుధామణి మంగళవారం తీర్పునిచ్చారు. 2014 ఎన్నికల్లో భాగంగా ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన 69 మంది ట్రైనీ కానిస్టేబుళ్ల విధులు నిర్వహించేందుకు నగరానికి వచ్చారు. వీరికి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బస ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో 2014 మే 8న గోవింద్‌సింగ్ మరకం అనే ట్రైనీ కానిస్టేబుల్ తుపాకీని అజాగ్రత్తగా ఉంచడంతో పేలడంతో దినేష్‌ధ్రువ్ అనే మరోట్రైనీ కానిస్టేబుల్‌కు తూటాలు తగిలి మరణించాడు. దీనిపై కేసు నమోదు చేసి అప్పటి ట్రైనింగ్ ఎస్పీ సిద్ధార్థనాథ్ కౌషల్, సీఐ ఎస్.తాతారావు దర్యాప్తు చేపట్టారు. ప్రాసిక్యూషన్ తరఫున పాలిశెట్టి మల్లిబాబు వాదనలు వినిపించారు. ఈ మేరకు న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

గార మండల అధికారుల ఫోన్ నంబర్లు

ఎ.సింహాచలం	తహసీల్దారు	8499886055
పక్కి కాంతారావు	ఎంపీడీవో	8790007906
బి.గణేష్	సబ్ ఇన్‌స్పెక్టర్	9440795821
పైల నవీన్	వ్యవసాయాధికారి	8886612700
రామ్మోహనరావు	ఈవోపీఆర్డీ	8978914770
జి.శ్రీధర్	వెలుగు ఏపీఎం	8008803885
సీహెచ్ నారాయణరావు	ఏపీవో	8790007882
ఎం.భాస్కరరావు	ఎంఈవో	9502599890
ఫణీంద్రకుమార్	ట్రాన్స్‌కో ఏఈ	9440812431
శంకరరావు	హౌసింగ్ ఏఈ	7093930244
పి.గోవిందరావు	మండల ఇంజనీర్	9441478870
సీహెచ్ గోవిందరావు	ఆర్‌అండ్‌బీ ఏఈ	9440416921
కె.నారాయణమూర్తి	పశు వైద్యాధికారి	9985109363
డాక్టర్ పి.జగదీష్	ఆయుష్ వైద్యులు	9493764553

'మోదీ, బాబు పాలనలో సామాన్యుల జీవనం దుర్భరం'

నందిగాం: మూడేళ్ల మోదీ, చంద్రబాబు పాలనలో సామాన్య ప్రజల జీవనం దుర్భరంగా మారిందని సీపీఎం నాయకులు నంబూరి షణ్ముఖరావు, పోలాకి ప్రసాదరావు అన్నారు. మంగళవారం వారు ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై ప్రచారం నిర్వహించారు. టీడీపీ, బీజేపీ ప్రభుత్వాలతో ప్రజలకు ఒరిగిందేమీ లేదని, సమస్యల సాధనకు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మద్దతు ధర హామీని నీటిమూటచేసి రైతాంగాన్ని నిలువునా ముంచారని, మహిళా రిజర్వేషన్ బిల్లును మురుగున పెడుతున్నారని ఆరోపించారు. ఈ పర్యటనలో పి.సాంబమూర్తి, ఎస్.మల్లయ్య, ఎం.దాలయ్య, పి.కసవయ్య, మల్లేసు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ టెక్కలి అభ్యర్థి తిలక్

● ఆశావహులపై నీళ్లు చల్లిన ధర్మాన, తమ్మినేని ● సమావేశానికి దువ్వాడ గైర్హాజర్

టెక్కలి: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టెక్కలి నియోజకవర్గానికి వైసీపీ అభ్యర్థి పేడాడ తిలక్ అని, ఇందులో ఎటువంటి సంశయం లేదని, ఎవరైనా టిక్కెట్ ఆశించినా భంగపడవద్దని, మరో అభ్యర్థి పేరు ఫుల్‌స్టాప్ పెట్టాల్సిందేనని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ధర్మాన ప్రసాదరావు, హైపవర్ కమిటీ సభ్యుడు తమ్మినేని సీతారాం స్పష్టం చేశారు. మంగళవారం టెక్కలిలో నిర్వహించిన బూత్ కమిటీల సమావేశంలో ధర్మాన మాట్లాడుతూ ఈ నియోజకవర్గం నుంచి కొంతమంది అభ్యర్థిత్వం ఆశిస్తున్నవారు పార్టీ అధినేత జగన్ వద్దకు వెళ్తే వారికి తిలక్ అభ్యర్థి అని స్వయంగా చెప్పారని, అభ్యర్థిని తరచూ మారిస్తే ఓటమికి దారితీస్తుందని వివరించినట్లు తెలిపారు. ఎవరికైనా తిలక్ అభ్యర్థిత్వం పట్ల అనుమానం ఉంటే జగన్‌తోనే స్వయంగా చెప్పిస్తానని అన్నారు. తమ్మినేని మాట్లాడుతూ తిలక్ విజయవంతమైన నాయకుడిగా ఎదిగారని, అందర్నీ సమన్వయం చేసుకోగలిగారని, వైసీపీ అధిష్టానం వద్ద తిలకే అభ్యర్థని క్లారిటీ ఉందని తేల్చిచెప్పారు. తిలక్ అభ్యర్థిత్వాన్ని సీనియర్ నేతలు ప్రకటించడంతో ఆశావహులపై నీళ్లు జల్లినట్లయింది. ఇదిలా ఉండగా తిలక్ అభ్యర్థిత్వంపై తమ్మినేని, ధర్మాన ఏకపక్షంగా ప్రకటించడం పద్ధతిగా లేదని కొందరు వైసీపీ నాయకులు ఆవేదన


వ్యూహ రచనలో ధర్మాన, తమ్మినేని

వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల వేళ ఎవరు అభ్యర్థి అయినా కలిసి పనిచేయాలే తప్ప ఇప్పటి నుంచే అభ్యర్థిత్వం వెల్లడిస్తే గ్రూపులను ప్రోత్సహించినట్లవుతుందని మరికొందరు వ్యాఖ్యానించారు. ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి దువ్వాడ శ్రీనివాస్‌తో పాటు ఆయన ముఖ్య అనుచరులు గైర్హాజరయ్యారు. మొత్తంగా ఈ సమావేశం ద్వారా తిలక్ తన బలాన్ని పదిలం చేసుకోగా, మిగిలిన ఆశావహులకు ఝలక్ ఇచ్చినట్లయ్యింది.

ఆవులు పట్టివేత

టెక్కలిటౌన్: పట్టణంలో ఆవులను అదుపు చేయడానికి పంచాయతీ యంత్రాంగం చర్యలు చేపట్టింది. మంగళవారం 'ఆంధ్రజ్యోతి'లో 'ఆవులతో ట్రాఫిక్ ఇబ్బందులు' శీర్షికన ప్రచురించిన కథనంతో పంచాయతీ యంత్రాంగంలో కదలిక వచ్చింది. ఆవులను పంచాయతీ కార్యదర్శి వాణీ బెహరా నేతృత్వంలో పంచాయతీ సిబ్బంది ఆవులను పట్టుకొని పంచాయతీ కార్యాలయానికి తరలించారు. వాటి యజమానులు వచ్చి జరిమానా కట్టి ఇంటివద్ద పెంచుకుంటామంటేనే విడిచిపెడతామని, లేదంటే గోశాలకు తరలిస్తామని తెలిపారు. ఆమె వెంట కాళీ బెహరా, బర్ల తవిటయ్య తదితరులున్నారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్


టెక్కలిలో సంచరిస్తున్న ఆవులను పట్టుకొని పంచాయతీ కార్యాలయానికి తరలిస్తున్న సిబ్బంది

మట్టి వినాయక విగ్రహాలే ఉత్తమం

సీతాపురం(టెక్కలి): మట్టి విగ్రహాలు వాడి పర్యావరణాన్ని కాపాడాలని సీతాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని సత్తారు వేణీకుమారి అన్నారు. మంగళవారం పాఠశాలలో విద్యార్థులతో మట్టి వినాయక విగ్రహాలను తయారుచేయించారు. రంగులు వాడిన విగ్రహాలు వలన పర్యావరణానికి ముప్పు ఏర్పడుతుందని తెలిపారు. ప్లాస్టర్‌ఆఫ్ పారిస్, రంగులు వినియోగించే విగ్రహాల వలన మత్స్య సంపదకు నష్టం వాటిల్లుతుందని, చర్మవ్యాధులు సోకే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.వెంకట్రావు, రమ, అప్పారావు, శారద, చంద్రిక, లక్ష్మీకాంతం, నరేష్ తదితరులు పాల్గొన్నారు.


మట్టి వినాయక విగ్రహాలు తయారుచేస్తున్న విద్యార్థులు

మురుగు నీటితో అవస్థలు

టెక్కలి: స్థానిక భవానీనగర్ సీవోఎం చర్చి వెనుక ప్రాంతంలో కొందరు కాలువను కప్పేసి నిర్మాణాలు చేయడంతో వర్షం నీరు ఇళ్లల్లోకి చొచ్చుకుపోయే పరిస్థితి ఏర్పడింది. దీంతో ఆయా ఇళ్ల యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సీవోఎం చర్చి వెనుక భాగం నుంచి రైల్వే ట్రాక్ పక్క నుంచి ఉండే కాలువపై కొందరు ఇళ్ల నిర్మాణాలు చేయడంతో సమస్య మొదలైంది. వర్షం నీరు, కాలువలోని మురుగు నీరు పోవాలంటే డ్రైనేజ్‌పై ఉన్న వాటిని తొలగించాల్సిన పరిస్థితి ఉందని స్థానికులు అంటున్నారు. ఈ మురుగు నీటి వలన పాములు, పందుల బెడద తీవ్రతరమవుతోందని అంటున్నారు.


చర్చి వెనుక భాగంలో నిల్వవున్న వర్షం నీరు

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం


హెచ్ఎం పైడపునాయుడును సన్మానిస్తున్న దృశ్యం

సంతబొమ్మాళి: స్థానిక ఉన్నత పాఠశాలలో పనిచేసి ఇటీవల బదిలీ అయిన పలువురు ఉపాధ్యాయును గ్రామస్థులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ పాఠశాలను ఉన్నతంగా తీర్చిదిద్దిన ప్రధానోపాధ్యాయుడు పైడపునాయుడును బగ్గీపై ఊరేగించారు. పైడపునాయుడు హయాంలో పాటశాల ఎంతో అభివృద్ధి చెందిందని మాజీ సర్పంచ్ కూసెట్టి కాంతారావు అన్నారు. అలాగే ఇటీవల బదిలీ అయిన 15 మంది ఉపాధ్యాయులు, వైద్య సిబ్బందిని, వ్యవసాయాధికారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పప్పు భాగ్యలక్ష్మి, మాజీ సర్పంచ్ మెండ అప్పారావు, అమ్మ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ కింతలి ధర్మారావు, తదితరులు పాల్గొన్నారు.

యువతతోనే సమాజాభివృద్ధి


యువజన సంఘ టీ షర్టులను ప్రదర్శిస్తున్న నేతలు

కోటబొమ్మాళి: యువతతోనే సమాజాభివృద్ధి సాధ్యపడుతుందని, వారు చైతన్యవంతులై అన్ని రంగాల్లో ముందుండాలని వైస్ ఎంపీపీ కల్లి నాగయ్యరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కల్లి లక్ష్మణరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక రెడ్డికవీధిలో రైజింగ్ రెడ్డి స్టార్స్ యువజన సంఘాన్ని ప్రారంభించి మాట్లాడారు. యువత అన్ని రంగాల్లో ముందుండి ప్రజల సమస్యలను తెలుసుకొని ప్రభుత్వం, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్తూ అధికారులతో మమేకమై సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కల్లి రామరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంకుడు గుంతల బిల్లుల చెల్లింపు


బిల్లులు చెల్లిస్తున్న సర్పంచ్ రామారావు

కొరసవాడ(పాతపట్నం): ఇంకుడు గుంతలు తవ్విన వారికి మంగళవారం కొరసవాడ పంచాయతీ కార్యాలయంలో బిల్లులు చెల్లించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి హరికృష్ణ మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని 76 మందికి రూ.1,37,491 చెల్లిస్తున్నట్లు చెప్పారు. సర్పంచ్ మడ్డు రామారావు పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ పరిధిలో ఇంకుడు గుంతలు తవ్విన అందరికీ బిల్లులు చెల్లించినట్లు తెలిపారు.

'రైతు సేవలో' షెడ్యూల్ మార్పు

ఎల్.ఎన్.పేట: ఈ నెల 23, 24వ తేదీల్లో నిర్వహించాల్సిన రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమంలో మార్పులు చేసినట్లు తహసీల్దార్ కె.అప్పారావు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సెప్టెంబరు మొదటి వారానికి వాయిదా వేసినట్లు పేర్కొన్నారు.

'చేపల బజారుకు రూ.40 లక్షలు మంజూరు'


మత్స్యకారులతో మాట్లాడుతున్న నేతలు

టెక్కలి: స్థానిక చిన్నబజారులోని చేపల మార్కెట్ నిర్మాణానికి మంత్రి అచ్చెన్నాయుడు రూ.40 లక్షలు మంజూరుచేయించడంతో నిర్మాణానికి అవసరమైన స్థల పరిశీలనను మంగళవారం అధికార పార్టీ నాయకులు చేపట్టారు. ప్రస్తుతం చేపల బజారు నిర్వహిస్తున్న మత్స్యకారులకు కొత్త భవనం నిర్మించేవరకు ప్రత్యామ్నాయ స్థలాన్ని చూపించారు. ఆ ప్రాంతంలో కొన్నాళ్లు చేపల మార్కెట్ నిర్వహించాలని, ఈలోగా బజారు నిర్మాణం జరుగుతుందని, ఇందుకు మత్స్యకారులు సహకరించాలని టీడీపీ నాయకులు బగాది శేషగిరి, సర్పంచ్ కృష్ణవేణి బెహరా, హనుమంతు రామకృష్ణ, మట్ట పురుషోత్తం కోరారు. దీనికి మార్కెట్‌లో చేపలు అమ్మే మత్స్యకారులు అంగీకరించడంతో త్వరితగతిన పనులు జరిపించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో మామిడి రాము, రవికుమార్ గాంధీ, కాళీ బెహరా, దల్లి ప్రసాద్‌రెడ్డి, రెయ్యి ప్రీతీష్, బర్ల తవిటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆటో ఢీకొని ఒకరికి గాయాలు

టెక్కలిటౌన్: ఆటో ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. నందిగాం మండలం కోటిపల్లికి చెందిన కూర కృష్ణమూర్తి టెక్కలి వచ్చి తిరుగు ప్రయాణంలో మండల కార్యాలయం ఎదురుగా పండ్లు కొంటుండగా ఈ ప్రమాదం జరిగింది. గాయపడిన అతడిని 108 వాహనం సహాయంతో స్థానిక ఏరియా ఆసుపత్రికి, అనంతరం శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

అంధకారంలో సుభద్రాపురం

సుభద్రాపురం(నందిగాం): సుభద్రాపురంలో రెండురోజులుగా అంధకారం నెలకొనడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. సోమ, మంగళవారాల్లో విద్యుత్ సరఫరా లేకపోవడంతో ఇళ్లల్లో చీకటి అలుముకొంది. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు అవస్థలు పడాల్సి వచ్చిందని సర్పంచ్ కుజ్జ తాతయ్య, తదితరులు చెప్పారు. అధికారులకు విన్నవిస్తున్నా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా విద్యుత్ సరఫరాను పునరుద్ధరించి ఇబ్బందులను తొలగించాలని విజ్ఞప్తి చేశారు.

చురుగ్గా వినాయక మండపాల ఏర్పాట్లు

సంతబొమ్మాళి: వినాయక చవితికి మండలంలో వాడవాడలా మండపాల ఏర్పాటు జోరందుకుంది. ఈ ఉత్సవాలను కొన్ని గ్రామాల్లో మూడు రోజులు, మరి కొన్ని గ్రామాల్లో ఐదు, తొమ్మిది రోజులు నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో ప్రతి గ్రామంలోనూ పోటాపోటీగా వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఎరువుతో కలిపి జింక్ వాడొద్దు

మొండ్రాయివలస(నందిగాం): జింక్‌ను ఎరువులతో కలిపి పంటకు వేయవద్దని మండల వ్యవసాయాధికారి కె.సురేష్ సూచించారు. మంగళవారం ఆయన మొండ్రాయివలస, ఆకులరఘునాథపురం గ్రామాల్లో పొలంపిలుస్తోంది నిర్వహించి మాట్లాడారు. జింక్‌ను ఎరువులతో కలిపి కాకుండా 20 కిలోల ఇసుకలో కలిపి జల్లాలన్నారు. పంటలో కూరగాబు ఉన్నట్లయితే 24డి అనే మందు 400 గ్రాములు ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో పి.సురేష్, ఎంపీఈవోలు ప్రగడ వాసవి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

అనాథ బాలికలకు పుస్తకాల పంపిణీ



పుస్తకాలు పంపిణీ చేస్తున్న చిరంజీవి అభిమానులు

టెక్కలి: సినీనటుడు చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన అభిమానులు మంగళవారం సేవా కార్యక్రమాలు నిర్వహించారు. చిరంజీవి అభిమానుల సంఘం టెక్కలి శాఖ నాయకులు నర్సిపురం శేఖర్, అట్టాడ శ్రీధర్, ఎం.పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో ఆదిఆంధ్రా వీధిలోని మరియమ్మ ఆశ్రమంలోని అనాథ బాలికలకు మిఠాయిలు, పుస్తకాలు పంపిణీచేశారు. అనంతరం కేక్‌ను కట్‌చేశారు. ఈ కార్యక్రమంలో రాంప్రసాద్, డిల్లి, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

'ఎల్ఐసీలో స్వయం ఉపాధికి అవకాశాలు'



సమావేశంలో మాట్లాడుతున్న ఎల్ఐసీ చీఫ్ మేనేజర్ కృష్ణ

టెక్కలి: జీవిత బీమా వృత్తి సంబంధమైన అవకాశాలను కల్పిస్తుందని ఎల్ఐసీ చీఫ్ మేనేజర్ పి.కృష్ణ అన్నారు. మంగళవారం ఆయన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతిశాస్త్ర విభాగం, అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన జీవిత బీమా అవగాహన సదస్సులో మాట్లాడారు. పీటీఎస్ మూర్తి మాట్లాడుతూ జీవిత బీమా సంస్థలో విద్యార్థులకు ఉండే స్వయం ఉపాధి అవకాశాలు వివరించారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్.తిరుపతిరావు, ఐక్యూ కన్వీనర్ డాక్టర్ ఎస్.ధర్మారావు, అధ్యాపకులు రామారావు, రాజారావు, త్రినాథ్, రాజేంద్రప్రసాద్, పల్లవి, మల్లేశ్వరరావు, శ్రీనివాస్, హేమరాజు తదితరులు పాల్గొన్నారు.

'అన్నివర్గాల వారు అభివృద్ధి చెందాలి'

హరిశ్చంద్రపురం(కోటబొమ్మాళి): విద్యా రంగంలో అన్ని వర్గాల వారు అభివృద్ధి సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రముఖ వ్యాపారవేత్త దోకి మోహనరావు అన్నారు. ఆయన 80వ జన్మదినోత్సవం సందర్భంగా 186 మంది విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో పనిచేసి కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు వచ్చేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నక్క రామకృష్ణ, సహోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



హరిశ్చంద్రపురం పాఠశాలలో నోట్‌పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేస్తున్న మోహనరావు

అగ్రిమెంట్లు కాకుండా పనులు ఎలా చేస్తారు

● మండల సమావేశంలో సభ్యుల ప్రశ్న

కోటబొమ్మాళి: రోడ్డు విస్తరణ పనులకు 20 రోజుల కిందట అగ్రిమెంట్ అయితే రెండేళ్లుగా ఎలా నిర్వహిస్తున్నారని మండల కో-ఆప్షన్ సభ్యుడు నెమలపురి హరిహరరాజు, వైస్ ఎంపీపీ కల్లి నాగయ్యరెడ్డి, పలువురు సర్పంచ్‌లు ఆర్‌అండ్‌బీ జేఈ ఎస్.శ్రీనివాసరావును ప్రశ్నించారు. మంగళవారం ఎంపీపీ తర్రా రామకృష్ణ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. కొత్తపేట నుంచి సంతబొమ్మాళి పాలేశ్వరస్వామి ఆలయం వరకు రూ.12 కోట్లతో చేపట్టిన పనుల్లో జాప్యం ఎందుకు జరుగుతోందని సభ్యులు ప్రశ్నించారు. 20 రోజుల కిందటే ఈ పనులకు అగ్రిమెంట్ జరిగిందని జేఈ సమాధానమివ్వడంతో సభ్యులు విస్తుపోయారు. పాకివలస వంశధార వంతెనపై మరమ్మతులు చేపట్టాలని, కొత్తపల్లి, కురుడు, సరియాపల్లిలో డ్రైన్లు నిర్మించాలని కొత్తపల్లి ఎంపీటీసీ సభ్యుడు వెలమల కామేశ్వరరావు కోరారు. రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా చేపడుతున్న బెర్మ్‌లు ఎత్తుకావడంతో బీటీ రోడ్డుపై నీరు నిల్వఉండి మళ్లీ గోతులమయమవుతోందని, బెర్మ్‌లు ఎత్తు తగ్గించాలని చీపుర్లపాడు సర్పంచ్ గొండు లక్ష్మణరావు కోరారు. పౌరసరఫరాల శాఖ డీటీ రాజు మాట్లాడుతూ మండలంలో 3వేల మందికి గ్యాస్ కనెక్షన్లు ఇవ్వాల్సి ఉందని చెప్పారు. కనెక్షన్లు పొందలేని వారికి రెండు లీటర్ల కిరోసిన్, అంత్యోదయ కార్డుపై కేజీ చక్కెర ఇవ్వనున్నట్లు తెలిపారు. రేషన్ కార్డుల కోసం 360 దరఖాస్తులు వచ్చాయని, కావాల్సిన వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ ఎ.కనకేశ్వరరావు మాట్లాడుతూ బోర్‌వెల్స్, నీటి పథకాల నిర్వహణ బాధ్యత పంచాయతీలదేనని, ఆర్థిక సంఘం నిధులను ఖర్చు చేసుకోవాలని స్పష్టం చేశారు. ఏఎన్ఎంలు, సర్పంచ్‌లకు జాయింట్‌ఖాతాలు ప్రారంభించాలని జీవో వచ్చినా ఎందుకు తాత్సారం చేస్తున్నారని సర్పంచ్‌లు ప్రశ్నించగా ఎంఆర్ వ్యాక్సిన్ కోసం గ్రామాల్లో తమ సిబ్బంది పర్యటిస్తున్నారని, ఈ కార్యక్రమం పూర్తికాగానే ఆ ప్రక్రియ చేపడతామని వైద్యాధికారులు తెలిపారు.

దోమపోటు, పంట నష్టాలు పూర్తిస్థాయిలో ఎందుకు చెల్లించలేదని పలువురు సభ్యులు వ్యవసాయాధికారిని నిలదీశారు. ఈ సమస్య రెవె న్యూ, సబ్‌ట్రెజరీలతో ముడిపడి ఉందని ఏవో చెప్పడంతో సమస్య పరిష్కరించకపోతే సబ్ ట్రెజరీ కార్యాలయానికి తాళం వేస్తామని సర్పంచ్‌లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కల్లి నాగయ్యరెడ్డి, ఏఎంసీ ఛైర్‌పర్సన్ వెలమల విజయలక్ష్మి, ఎంపీడీవో ఎం.రేణుక, కార్యాలయ సూపరింటెండెంట్ మంగరాణి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌అండ్‌బీ జేఈ శ్రీనివాసరావు

పనులు వేగవంతం చేయకపోతే చర్యలు

● గృహ నిర్మాణ శాఖ ఎస్ఈ ప్రసాద్

టెక్కలిటౌన్: రెవెన్యూ డివిజన్ కేంద్రం టెక్కలి కంకరబందలో నిర్మిస్తున్న 192 హుద్‌హుద్ ఇళ్ల కాలనీ పనులు వేగవంతం చేయకపోతే చర్యలు తప్పవని గృహ నిర్మాణ శాఖ ఎస్ఈ ఎం.జీవీఎస్.ప్రసాద్ కాంట్రాక్టర్‌ను హెచ్చరించారు. ఈనెల 20న 'ఆంధ్రజ్యోతి' లో 'బాలరిష్టలు దాటని హుద్‌హుద్ ఇళ్ల నిర్మాణం' శీర్షికన ప్రచురించిన కథనంపై స్పందించిన ఆయన మంగళవారం కాలనీ నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించారు. కంకరబంద లోతట్టులో ఉండడం వలన నీరు చేరిపోవడంతో పనులకు ఆటంకం కలిగిందని కాంట్రాక్టర్ చెప్పడంతో, కాలనీ చుట్టూ గట్టు వేసి మోటార్లతో నీరు తోడించి పనులు వేగవంతం చేయాలని ఎస్ఈ సూచించారు. ఈ ఇళ్ల కాలనీ నిర్మాణానికి రూ.3 కోట్ల 98 లక్షలు మంజూరయ్యాయని, పనులు ఆలస్యం కావడంతో అంచనా విలువలు పెంచి రూ.4 కోట్ల 25 లక్షలతో ప్రతిపాదనలు పంపించినట్లు చెప్పారు. ఆయన వెంట గృహ నిర్మాణ శాఖ ఈఈ పి.శ్రీనివాస్, డీఈఈ కేవీడీ నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



టెక్కలిలో హుద్‌హుద్ ఇళ్ల కాలనీ నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న గృహ నిర్మాణ శాఖ ఎస్ఈ ప్రసాద్

చిన్నబోయిన సంత

నందిగాం: మండల కేంద్రం నందిగాంలో ప్రతి సోమవారం నిర్వహించే వారపుసంత చిన్నబోతోంది. ఈ ప్రాంతంలో ఎంతో ప్రాధాన్యం సంతరించుకున్న సంత చి వరకు చెట్టు మాటున తూతూమంత్రంగా కొనసాగుతోంది. గతంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారు సంత ద్వారా జీవనోపాధి పొందేవారు. అయితే 2000 సంవత్సరంలో ప్రారంభమైన రహదారి విస్తరణ పనిలో భాగంగా భూములు రహదారిలో పడిపోవడంతో సంత నిర్వహణకు ఇబ్బందులు ఎదురయ్యాయి. ఈ ప్రాంతానికి ఈ సంత ఎంతో అనుకూలంగా ఉండేది. ఇటు పలాస, అటు దండుగోపాలపురం, హీరాపురంలో అప్పట్లో సంతలు ఉండేవి. అయితే నందిగాం సంతకు ప్రముఖ స్థానమున్నప్పటికీ నేడు అది కనుమరుగై ఐదు, పదిమంది వరకే ఇక్కడకు వచ్చి సంతలో అమ్మకాలు చేపడుతున్నారు. ముఖ్యంగా వర్షం పడిందంటే జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న అండర్‌పాసేజే సంతకు నిలయంగా మారుతోంది. ఈ విధంగా నందిగాం సంత అంతరించిపోయి చిన్నబోయింది.



నందిగాంలో సంత

'ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలి'

కోటబొమ్మాళి: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అంతా కృషి చేయాలని ఐటీడీ కో-ఆర్డినేటర్, ఎఫ్ఎస్‌పీ సంజీవరావు అన్నారు. మంగళవారం ఆయన విద్యార్థి గణన సర్వేపై నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. డీఈఓపీలు, పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్లు సాలాసిద్ధి కార్యక్రమం ద్వారా పూర్తిస్థాయిలో మండలంలో ఎన్ని పాఠశాలలు రిజిస్ట్రేషన్ చేశారు, టెలీకాన్ఫరెన్స్‌ల్లో ఎంతమంది పాల్గొంటున్నారు, పాఠశాలల, రికార్డుల నిర్వహణ పరిస్థితి ఏమిటి అనే అంశాలను పరిశీలించారు. ప్రతి పాఠశాల శతశాతం ఉత్తీర్ణత సాధించేలా అంతా కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో డీఎల్ఎంపీ బగాది గిరి, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ శకుంతల, ఎంఈవో టి.నారాయణరావు పాల్గొన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న ఐటీడీ అధికారులు

'నిర్మాణాలకు అనుమతి తప్పనిసరి'

టెక్కలి: టెక్కలి-తెంబూరు రోడ్డు జంక్షన్‌లో అనుమతి లేకుండా జీ+3 భవన నిర్మాణాన్ని పంచాయతీకార్యదర్శి వాణి బెహరా మంగళవారం అడ్డుకున్నారు. అనుమతి లేకుండా నిర్మాణాలు జరిపితే చర్యలు తప్పవని యజమాని టంకాల నర్సింహగుప్తను హెచ్చరించారు. పంచాయతీ యంత్రాంగం జీ+2 నిర్మాణానికి మాత్రమే అనుమతి ఇచ్చిందని, జీ+3 నిర్మించాలంటే టౌన్‌ప్లానింగ్ అనుమతి తప్పనిసరని చెప్పారు. పడీచేపుడు లేకుండా మూడో అంతస్తులో భవన నిర్మాణ పనులు జరుగుతున్నట్లు తన నోటీసుకు వచ్చిందని, ఈ పనులు ఆపకపోతే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. నిర్మాణ పనులు ఆపాలని, పైన ఉన్న సామగ్రి కిందకు తొలగించాలని సూచించారు. అనుమతులు తెచ్చుకుంటే తాము అడ్డుకోమని చెప్పారు.

టెక్కలిలో సినిమాలు

సుదర్శన్	: నేనే రాజు నేనే మంత్రి
భవాని	: జయ జానకి నాయక

కోటబొమ్మాళిలో..

శివకృష్ణ	: జయ జానకి నాయక
అనుపమ	: నేనే రాజు నేనే మంత్రి